శ్రీ

సత్య విజయము.

SATHYA VIJAYUM.

or

TRUTH'S TRIUMPH

The tale of Harischandra in pure Telugu verse

BY

I. PARTHASARATHY CHETTY.

of the Madras Subordinate Medical Service, Penukonda.

FIRST EDITION.

PRINTED BY MESSRS. D. V. KRISTNAN & Co.
at the Ramá Vilasa Press,
BELLARY.

1897.

[*All rights Reserved.*]

Price Re. 1. Postage 2 Annas.

శ్రీరస్తు.

సత్యవిజయము.

అను

నామాంతరముగల శుద్ధాంధ్రనిర్వచన హరిశ్చంద్రోపాఖ్యానము

ఇది

కోలాలపాలుండును, ఆంగ్లేయభైషజ్యకర్మచాతురీధురీణుండును,

ప్రస్తుతము అనంతపుర మండలములోని పెనుగొండ

పురనివాసియునగు.

అయ్యనకోట పార్థసారథి శ్రేష్ఠి

విరచితము.

మొదటికూర్పు

బళ్ళారి డి. వి. క్రిష్ణన్ అండుకంపెనివారి
రమావిలాస ముద్రాక్షరశాలయందు
ముద్రింపంబడియె.

1897.

దీనివెల రూ ౧—౦—౦ అంచెకూలి ౦—౨—౦

[All rights reserved.]

OPINIONS OF THE PRESS
AND
PUNDITS.

శ్రీ సత్యవిజయకృతివిమర్శనము.

—* శ్రీ యాంధ్రభాషా సంజీవని. *—

చెన్నపురి —హేవిళంబినామ సం॥ జ్యేష్ఠమాసము.

సత్యవిజయము — ఇదియొకయచ్చ తెలుఁగుపద్యకావ్యము. ఇద్ది, అనంతపుర మండలములోని పెనుగొండలోనుండెడు, మ॥రా॥రా॥ శ్రీ. అయ్యనకోట. పార్థసారథిసెట్టిగారిచే రచింపఁబడినది. ఇయ్యది మిక్కిలిచక్కఁగానున్నది. ఇయ్యది సర్వకళాశాలాధ్యక్షులు వీక్షించిరేని, బి. ఏ పట్టపరీక్షకుం దెలుఁగునఁబఠనీయగ్రంథముగా నిర్ణయింతురనియెంచుచుము.

గీ॥ కమ్మనచ్చ తెలుంగునం గడు నొప్పెడు సత్యవిజయనామ సముచితంబు ఘనత రొప్పం దనత్యర్థపద్యమయమగుచుఁ బార్థసారథి ప్రాల్యవరచితంబు; నగుటనియ్య దిగననచ్చెడు నవనీతఖండంబనంగను 'బ్రిమ్మనుబ్బు' భావంబులకబ్బుఁబరి కింపఁజఘలబ్బు నెఱపజ్ఞ సాగ్రనినిజమనియెడి; నేయియుదవెడు సొక్కపురూపా యనిచ్చి। కొమరుదుచపుకగఁబలు పెన్గొండమందు, సట్టియయ్యనకోటపుర్గ హా మ్యపరఁగు। పార్థసారథిసెట్టిదౌ భవ్యకృతిని.

—.o:—

శ్రీ అముద్రితగ్రంథ చింతామణి.

సంపుటము. 10. నెల్లూరు. జూన్ 1897. సంచిక ౯.

కృతివిమర్శనము.

1. పెనుగొండలోఁ బ్రస్తుతమునందాంగ్లేయ వైద్యశాలాధికారిగనుండు మలవెంచుమన్న మహారాజరాజశ్రీ. అయ్యనకోటపార్థసారథి శెట్టిగారిచే రచి

యింపఁబడిన "సత్యహరిశ్చంద్ర నాటకాంతరముగల శుద్ధాంధ్రనిర్వచన హరిశ్చంద్రోపాఖ్యానము" విమర్శనమునకై గ్రంథకర్తగారిచేఁ బంపఁబడి మాకార్యస్థానమలంకరించె. దానిని దయముట్టి పరికించితిమి. ఇక్కవి వెల్లాలకులుఁడు మా నెల్లూరు పట్టణవాసుఁడు రాజకీయోద్యోగమునకై పెనుగొండలోఁ గాఁపురమున్నవాఁడు. కమ్మరవారిలో నొకకమ్మర గొల్లదక్కఁ దక్కినవారెరుగు గ్రంథముల వ్రాసినట్లు గనఁబడదు. శ్రీమత్తిక్కనగారు నెల్లూరునందు భారతము రచియించుకాలమునఁ గుమ్మరగురునాథుండను నొకరుఁడు లేఖరిగానున్నట్లు లోకప్రసిద్ధమైనవదంతియున్నది. అది యటుండనిండు శ్రీపార్థసారథి శెట్టిగారి గ్రంథమును మిగుల రమణీయముగ వ్రాసియున్నారు. వీరు శంకరకవి విరచిత హరిశ్చంద్రోపాఖ్యానమును మాతృకగాఁగొని దీనిని శుద్ధాంధ్రనిర్వచనముగా రచియించియున్నారు. వీరు కొన్నిస్థలములయందు దానినతిక్రమించి మంచిమార్గములం బోయియున్నారు. అర్థానుస్వారనియమము న్విడక, రేఫశకటరేఫసాంకర్యము లేక, స్వార్థకసంధి రాకుండునట్లు నియమముగా రచించియున్నారు. శైలితోఁ బాటు తెలుఁగుసామెతలనేకములగపడుచున్నవి. శ్లేషగలపద్యములచటచటఁ గనఁబడుచున్నవి. ఈగ్రంథమునందలి చమత్కారముం జూపుటకు మాయభీష్టము చొప్పున విమర్శించినఁ బ్రతిపద్యమును మరలనిందుఁ బ్రకటింపఁబడవలసియున్నదిగాన నాపద్ధతిని విరమించుచున్నారము.

2. ఈగ్రంథమునందలి తృతీయాశ్వాసమున 205వ మాలినీవృత్తమున "సిరిపడఁతిబోజుంగా చేవరాకాసిగొంగా" యనియున్నది. బోజుంగనవిటుఁడని విస్పష్టముగదా. సిరిపడఁతిబోజుంగా యను సంబుద్ధిపరముగాదని తోఁచుచున్నది. బోజుఁగుశబ్దము భర్తయందుఁ బ్రయోగింపఁబడియుండలేదు. సిరిపడఁతికి విష్ణువు భర్తగాని విటుఁడుగాదుగదా. అచ్చతెలుఁగురామాయణమున బోజుఁగుశబ్దము విటునిపరముగఁ బ్రయోగింపఁబడియున్నది. ఎట్లన,

క॥ సిరులచెలిమగనియడుగునఁ। గరమగుడుగఁ బోడిమిము జ్జగంబులయందున్।
గరగరికనెఱపుజక్కర। విరిఁబోఁడిబోజుంగపాఁతవేల్పులగొంగా॥

అని ప్రయోగింపఁబడియున్నదిగాన నీపదమునుగుఱించి గ్రంథకర్తగారియభిప్రాయమును వినుటకుఁ గుతూహలపడుచున్నారము.

మఱియుఁ బంచమాశ్వాసమున 308వ పద్యము.

క॥ ఎందాఁకఁ బ్రొద్దుజాలు నెందాఁకఁ జంద్రతమినకు నెందాఁక జగ
బెందాఁకఁ జుక్కలుండున, యందాఁకఁ గృష్ణమొందు నలరుఁ గాతఁ॥

అనియున్నది. డాఁక శబ్దము దనుక యొక్క రూపాంతరము గదా. ఇది ప్రత ప్రకృతికమా లేక వికృతికమా. వైపద్యమున రెంటి ప్రయోగములు పడుచున్నవి. "అందాఁకఁ జక్కబ్బము" అనునపుడు కిశోగాను దక్కినస్థలముల ప్రుల ప్రకృతికములుగాఁ బ్రయోగించుటకుఁ గలకారణమును వినఁగోరుచున్నారము. ఈగ్రంథమున 1189 పద్యములున్నవి. గ్రంథము వెల యంచకూలితోఁ జేరి రు 1—2—0 లు భాషాభిమానులందఱుఁ దప్పక దెప్పించుకొని చదివి గ్రంథకర్తను గౌరవింతురని కోరుచున్నారము

—————— ౦ ——————

ప్రభావతి.

కడప 1897 సం॥ మే నెల 24 తేది

సత్యవిజయము:—ఇయ్యది అయ్యనకోట పార్థసారథిశాస్త్రియను కుమారాలంకారునిచే శుద్ధాంధ్రమునదనిర్వచనముగ రచియింపంబడినది- ఇక్కవి వెన్నెలారుశంకరకవికృతహరిశ్చంద్రోపాఖ్యానమును మేలుబంతిగఁ గొని నిజచపుత్త్రీపుత్త్రవతింజేర్చియిద్దానినైదాశ్వాసములుగరచియించినాఁడు- శ్రీమద్రామాయణమును నాంధ్రమునరచియించిన మొల్లఅనునిక్కలపుగరితకు యిప్పటివఱకుఁగలిగియున్న నద్వితీయత్వమునకు నిక్కవివరుందుహానిదెచ్చె- ఆయమకవిత్వమున ఛందోవ్యాకరణశాస్త్రవిరుద్ధ ప్రయోగములు పలుచోట్లఁ జూపట్టుటంబట్టి యక్కొంతవాపికొనునాయమయె యీయనగాఁబుట్టిరవింశజుఁడగుట నీహరిశ్చంద్రచరిత్రంబునలక్షణముగాను- సరసముగానురచియించెనా జూపట్టెడు- ఈకవివ్యవహారదశలోఁదనకుఁగల ఆంగ్లేయభైషజ్య కర్మసంబంధములగు తొందరలెన్నియున్నను నీకృతివ్రాయుటకవకాశముగలిగించుకొనుట మిగులశ్లాఘ్యమైయున్నది-ఈయనకుఁగలయాంధ్రభాషాపాండిత్యమసదృశము- కవితానైపుణ్యమును శబ్దసౌలభ్యమును పాకసౌష్ఠవమును నెన్నఁదగియున్నవి- శ్రీకుమారాభ్యుదయకృతికర్తయు వీరును శ్రీవైష్ణవమతానుసారులయియున్నను నామతమునందు వారికున్నంతపక్షపాతమువీరికిలేనట్లు వారిగ్రంథములో రతిశివసంవాదమున్న, దీనిలోహరిశ్చంద్రుఁడు విశ్వేశ్వరు నిదర్శించుపట్టును జూచినవారికి విస్పష్టమగు- మఱియులోకోక్తులను నా

జముగ నిమిడించుకొను నేర్పు వీకియందు లెస్సగా గనుపడుచున్నది- దీని చతుర్థా
శ్వాసములోని శుద్ధనిరోష్ఠ్యసీసము- కంఠగర్భితమణిగణనికరము వీనింజూడ వీరికి
చిత్రబంధకవితానైపుణియునుగలిగినట్లు తెలియుచున్నది- అప్పకవిమతమునననుసరిం
చి యితని గ్రంథమును నిరసించువారికిగాకపోయినను నిష్పక్షపాతబుద్ధింజూచువా
రికి మాత్రమీప్రబంధ మపురాతన గ్రంథములలో వన్నె మీఱుచున్నట్లు గన్పట్టక
పోదు

ఆంధ్రప్రకాశిక.

చెన్నపురి — 1897 సం॥ ఏప్రెలు 14వ తేది

దీనిని రచియించినకవి అయ్యనకోట పార్థసారథిశెట్టి. యీతండుకులాల
కుండు ఇప్పుడు పెనుగొండలో పురాణవైద్యమును చేయుచుండువాఁడు- యిదివ
ఱకెంపజూకవులు పూర్వకులు నాధునికులుంగూడ నీసర్వోత్కృష్టంబగు సత్యహ
రిశ్చంద్రుని కథను పురాణమువలెను ప్రబంధశైలిని నాటకముగను రచియించియు
న్నారు. అందు శంకరకవి విరచితంబగు హరిశ్చంద్రోపాఖ్యానము మొదటిది-
దీనియందలి శైలి పురాణ శైలిగానుండును. ఈసత్యవిజయము నందలి శైలి
యన్ననో ప్రబంధ పక్కిం బోనఁగియున్నది- ఇందలి కథాభాగము "ఆబాలగోపాల
ముగ" మనకుఁ దెలిసినదియయినను దీనికీకవి తేటయగునచ్చ తెలుగునదనకవితాచా
తురీధురీణతవలన హృదయరంజకముగ రచియించియుండుటంబట్టి ఈగ్రంథమెం
తయుఁ జదువఁదగియున్నది. ఇతనికవిత్వము సులలితము- అచ్చ తెలుఁగుగనుండవల
యుననియు నిర్వచనముగానుండవలయుననియుఁ గట్టుబాట్లేర్పఱచుకొనినను గ్రం
థము యొక్కనడక బహుశ్లాఘ్యతరముగానున్నది- కొందఱు పురాతనకవులవలెగా
క యీయాధునికకవి పురాద్యష్టాదశవర్ణనలయందు నమితముగ దేలిసోలయక సమ
యోచితంబులగు శబ్దార్థాదియలంకారంబులఁగొన్నిటిని మాత్రమే మితముగఁ బ్రయో
గించి నూతనములగు నుపమానాదులఁ గల్పించి యెంతయు రమణీయముగఁ జేసియున్నా
ఁడు- మొట్టమొదటిదియగు నింద్రప్రభారంగమును వసిష్ఠవిశ్వామిత్రులకోపాటోపం
బులను జక్కఁగ వ్రాసియున్నాఁడు- ఇక్కథాభాగముకందుకూరి వీరేశలింగము పంతు
లుగారిచే వ్రాయఁబడిన హరిశ్చంద్రనాటకము నందలి మొదటియంకమునం బోలి

యున్నది. వేఁటవర్ణన పెద్దనగారి వర్ణనవలెనున్నది- రెండవయాశ్వాసము అలంకారభూయిష్ఠమయి రసికజనమనోభిరామంబుగనున్నది- అయిన నీగ్రంథమునందెల్లయుత్తమోత్తమంబగు భాగము నాలుగైదవ యాశ్వాసంబులేయని నొక్కి వక్కాణింపఁదగియున్నవి- ఇందు శోకరసంబు అమితంబు- భీభత్సభయానకరసంబులు చెలువొందియుండుటం బట్టియు లోకోక్తులనేకములు సమయోచితంబుగఁ బ్రయోగింపఁబడుటబట్టియు చంద్రమతిహరిశ్చంద్రులయొక్క దుఃఖము కఠినచిత్తుల మనసులం గూడఁ గరఁగించునంతటి స్వాభావికముగనున్నది. కాలకౌశికుని కఠినస్వభావము మిగుల నసహ్యముగనుండునటుల కవి బాగుగ వ్రాసియున్నాఁడు- ఈకవియొక్క కవితామాధుర్యప్రాశస్త్యంబులఁ బ్రకటింపనీయొక్క గ్రంథమే చాలును. చదువఁ జదువ నితని వాక్కు నిరర్గళమై క్లిష్టరహితమై సొంపుగనియున్నది, ఇతండీయచ్చతెలుఁగునందు యమకములను వృత్తములను దండకమును సహజముగనుండునటుల కథనము చేసినరీతి యెంతయుఁ బొగడఁదగియున్నది- అంత్యప్రాసములును ముక్తపదగ్రస్థములునుగాక శ్లేషాద్యర్థాలంకారములచే నీకవితయను బాలికారత్నమునలంకరించియున్నాఁడు- ఈయన కవిత్వమునందెల్లెడలను రమణీయంబులగు పద్యంబులనేకంబులచ్చటచ్చటఁ గాననయ్యెడి.

———:o:———

శశిలేఖ.

చెన్నపురి. 1897సం॥ మే నెల 4వ తేది.

సత్యవిజయము అను నామాంతరముగల శుద్ధాంధ్రనిర్వచన హరిశ్చంద్రోపాఖ్యానమును కుశాలకులుండును, ఆంగ్లేయభైషజ్యకర్మ చాతురీ ధురీణుండును ప్రస్తుతము అనంతపురమండలములోని పెనుగొండపురనివాసియునగు మ॥రా॥శ్రీ అయ్యనకోట పార్థసారథిశ్రేష్ఠిగారిచే వ్రాయంబడి మాకార్యస్థానమున కనుపంబడినది- హరిశ్చంద్రకథమన దేశములో నెల్లవారికిం దెలిసినదైనందున దీనిగుఱించి వ్రాయవలసిన యవసరమంతగాలేదు- పాకము సరసముగానున్నది- సెట్టిగారికౌశలమును జూపుకొన్ని పద్యములనిట ముద్రించితిమి. * * *

గీ॥ పాలబుగ్గలు చేరెల్ల క్రాలుగనులు। ములకఱఁకటులపరంజితళుకుటొడలు।
సిగ్గెలుంగని పిఱుఁదులుఁ జిన్నినగవు। లలరనడచెదుఁ బడితప్పటడుగులిడుచు॥

గీ॥ ఆలవసిష్ఠునిపఁద్దెటంఁగొనిపిపేరు। వడసెనటంచుఁదలఁచిన, "విద్వియాస।
మొదలుచెఱచె" నన్నట్లు నామొదటిపలుకు। ప్రతినకేచేటు నేఁడు పాల్పడఁగనయ్యె॥

క॥ మగవారికంటెమగువలు। తెగువన్ వెననాఱురెట్లు దేరుచురనిచె।
ప్పఁగఁబెద్దలకడవింటిని। దగనీయెడనద్ది నేఁడుతా రాఁగాంచెన్॥

సెట్టిగారు ఆస్పిటల్ అస్సిస్టెంటుపనులంజూచుచు, ఆంధ్రభాషమీఁదయింతయభిమానముంగలిగిగ్రంథరచనకువ్యవధికలిగించుకొనిన దెంతయుశ్లాఘనీయము. గొప్పయుద్యోగములందుండువారికినీభాషయందిట్టి యభిమానముండినచో నిదివ స్నెకెక్కుఁడనగుటకు సందేహములేదు.

———:o:———

ఆంధ్రభాషయందుశబ్దసామగ్రియత్యల్పమగుట- గ్రంథములరచించుటమిగులకష్టముగనుండును; అయినను నీగ్రంథము బహుశ్లాఘాపాత్రముగ నిర్వహింపఁబడియున్నది,

2. శైలి:—ప్రశస్తములు- కవిసమయసిద్ధములు- మృదుమధురములు-సందర్భోచితభావరసోత్పాదకములు- విస్పష్టార్థసూచకములు- నగు, శబ్దములు, సమాసములు, వాక్యములుంగలిగి హృద్యములగు పద్యములచే నిర్దుష్టభాషాభూయిష్ఠంబును, కదళీపాకవిపాకమహితంబును, శయ్యార్థచిత్ర- శబ్దచిత్ర, స్వభావోక్త్యాదికాభిరామంబును నైమిగులసొంపునంపాదించుచున్నయది. ఈయంశములకన్నిటికి నీగ్రంథమునుండి యనేకోదాహరణములం జూపవచ్చును- గ్రంథమునుశ్రద్ధతోఁజదువనవకాశములేనివారలు,సులభముగఁజూడనవకాశముగలుగునట్లు- కొన్నిటినిమాత్రమిటఁజూపుచున్నాను- పరిశీలింపుఁడు.

విషయము.	ఆశ్వాసము		పద్యసంఖ్య.
1. శైలి:—	1	...	54- 55- 149-160- 169-170.
	2	...	14-26-74-101-103-105-110-130-131-148-165-177-183-186-193-198
	3	...	4- 18- 126- 160- 173- 193.

	4	... 4-5-14-19-69-76-83-103-104-149-193-208.
	5	... 29-32-33-36-37-45-57-76-114-145-243-253.
2 శయ్య.	1	... 119.
	2	101-103-106-125-129-130-131-172-177
3. శబ్దచిత్రము	1	... 129-170.
	2	... 29-54-55-101-103-149-165-239.
	3	... 158-188.
	4	... 19-76-257.
	5	... 86-94-106-153.
4 అర్థచిత్రము	1	... 1-50-51-61.
	5	... 113.
5 స్వభావోక్తి	2	... 17-130-183.
	4	... 115-169-180.
	5	... 18.

3 కవిత్వధారనిరర్గళప్రచారంబై విలసిల్లుచున్నయది- పద్యములు ప్రయత్నపూర్వకంబుగఁ గూర్పఁబడినవిగాఁదోఁపవు- శబ్దములు- తాముగాఁదమతమ నెలవులనెలకొని, పద్యములుగానేర్పడి, కవికిస్ఫురించినవోయనుభ్రమకలుగుచున్నది.

4. అల్లికబిగియనన్యసామాన్యంబై విరాజిల్లుచున్నది- మొదటిమూడాశ్వాసములయందలి పద్యములు ప్రౌఢమృదుతరబంధములుగాను, తక్కినరెండాశ్వాసములయందలి పద్యములు ప్రౌఢతర- మృదుబంధములుగాను దోఁచుచున్నవి.

5. గణవైరళ్యంబును- యతిప్రాససౌలభ్యంబును గ్రంథంబు నందంతటనేకరీతిగానిండి, యత్యంతహృదయంగమములై యున్నవి.

6. శబ్దసామగ్రియన్ననో- యాంధ్రశబ్దగ్రామమే- యీకవికివాసగ్రాహ్యమనిరూఢిగాఁజెప్పవచ్చును.

7. ఇతరశుద్ధాంధ్రగ్రంథకర్తలవలెఁగాక,యీకవితనగ్రంథమున నిరంకుశ కవిత్వపాండిత్యసూచకములగుననేకవృత్తములను రచించియున్నాఁడు యిదిమిగులశ్లాఘనీయము.

8. ఈగ్రంథమిదివఱకుఁగల శుద్ధాంధ్రగ్రంథములకెక్కువయని- కాని- తక్కువయనికాని వివరించుటకుందగిన తారతమ్యపరిజ్ఞానము నాకులేకున్నను, వానితోనిదిసర్వవిధములఁదులఁదూఁగఁజాలియున్నదని మాత్రము నేనునొక్కివక్కాణింపఁగలను.

9. ఈకవి- నణ- ప్రాసమైత్రినంగీకరించియున్నాఁడు (2 యాశ్వాసమున 209 పద్యము)- ఇదిప్రమాదవశమునఁగలిగియుండవచ్చును, మతాంతరమనిభావించినదోషముండదు,

10. కొన్నిపద్యములయందుఁ బాదాదినిఅర్ధానుస్వారములును పఁబడియున్నవి. (1ఆశ్వాసము 121-125-138, 2ఆశ్వాసము 18-19.) ఇవియచ్చుతప్పులుగానుండవచ్చును. కొందఱిది సరియనిభావించి యుండునట్లుండెలియ వచ్చుచున్నది. పూర్ణార్ధబిందువులు, అన్వర్థమగు-అనుస్వారనామముకలవి- వాఁడు-వీఁడు మొదలగుశబ్దములయందవియేయక్షరముననుసరించిపలుకఁబడునదియు సువ్యక్తముకాకున్నను, అతఁడు, ఇతఁడు- మొదలగువానియందిదిపూర్ణబిందువై, తకారమునననుసరించియుచ్చరింపఁబడి, యాతకారమునుగురువర్ణముగాఁజేయుచున్నది. ఇందువలననీయనుస్వారములు వెనుకటియక్షరములననుసరించి యేయుండుననిచెప్పనగు- ఈకారణముచేనట్టియర్ధానుస్వారములు పాదాంతములయందు నిలువఁదగియుండునుగాని పాదాదియందునిలువవు.

రొద్దము॥ హనుమంతరావు,
ప్లీడరు, పెనుగొండ.

---:o:---

సీ॥ జల్లిపదంబిడకల్లుపథంబునఁదెల్లమిఁజనునచ్చఁదెలుఁగులందుఁ। దొలికవివర్ణనల్దాలఁగకవానికిన్వన్నెవెట్టునవీనవర్ణనలను । బాకశయ్యారసభావముల్దఱుఁగని శబ్దచిత్రార్థపాష్కల్యములను । దోషంబులేశముద్దారయనివ్యాకృతినలయలంకృతిలక్షణానకృతుల..। కృతులకేకాకకృతులిటుకృతములగునె । యగునుగద పార్థసారథియగుటఁదనకు। సత్యపూర్వవిజయపరిష్కర్తయగుచు। మఱినవార్జునకీర్తిచేమలయునగుట॥

పంచాంగం. దేవరాజపెరుమాళ్,
తెలుఁగు పండితుఁడు,
S. P. G. College Vepery, Madras.

శ్రీలక్ష్మీనృసింహాయనమః.

క॥ అయ్యనకోటాన్వయభవుఁ। డయ్యనవద్యగుణమణిగణాస్తికిఁ సిరిసి।
న్నయ్యనగుపార్థసారథి। యయ్యనడపెసత్యవిజయమచ్చతెనుఁగునన్॥

క॥ సత్యహరిశ్చంద్రకథన్। సత్యాధిపసత్యధీశసత్యవులక్ష్యవన్।
సత్యవిజయమనుపేరన్। సత్యాచ్ఛాంధ్రోక్తిఁబార్థసారథిసెప్పెన్॥

క॥ ధరశుద్ధాంధ్రగ్రంథము। లరుదగుటంజేసికవులకక్కబ్బమ్ముల్।
విరచించుశక్తిలక్ష్మీ। నరసింహుఁడొసంగుగాతనవసత్క్కరుణన్॥

గంజాముమండలము
పర్లాకిమిడి,
ఇట్లు,
మచ్చ- వేంకటకవి.

19—4—1897. శ్రీశుద్ధాంధ్రనిరోష్ఠ్యనిర్వచనకుశచరిత్రాద్యనేక గ్రంథకర్త.

———:0:———

సీ॥ ముచ్చటగానున్నదచ్చతెనుంగిది, కతయన్నఁబుణ్యంపుఁగలిమికాదె। పదము
లన్ననౌరసాస్పదములు, భావంబు భావరంజనమయివఱలుచుండు। శబ్దాద్య
లంకారసారస్యమునమించు నర్థగౌరవతచేనధికతఁగను। పద్యపద్యమునం
దుఁబరఁగులోకోక్తులు వృత్త్యనుప్రాసంబువిస్తరిల్లు॥

గీ॥ నౌరకవిపార్థసారథిభూరికీర్తిఁ। గంటివిదినీపురాకృతకర్మఫలము।
మించెనీకృతితెనుఁగునమిన్నయనఁగ। హెచ్చుపల్కిననదిమొగమిచ్చకమగు॥

క॥ ధాత్రినినీదగుసత్కృతి। చిత్రచమత్కృతులవెలసిచెల్వొందుక్రియన్।
మిత్రమ, నీదగుకీర్తియుఁ। బత్రిరఘునికృపనుబ్రబలిప్రస్తుతికెక్కున్॥

బళ్ళారి,
కోలాచలం శ్రీనివాసరావు,
2దు గ్రేడు ప్లీడరు.

———:0:———

సుధీరత్నమా॥

భవత్ప్రేషితంబగుసత్యవిజయంబను నామాంతరంబుచేఁ గ్రాలెడుశుద్ధాంధ్రనిర్వచన హరిశ్చంద్రోపాఖ్యానంబను కావ్యరత్నంబునేనంది సంతసించితి. అదిమృదుమధురపదసందర్భములుగలిగి చక్కనిస్వభావోక్త్యాద్యలంకారములచేతను, మహాకావ్యోచితవర్ణనలచేతను శ్లాఘ్యతరమగు కవిత్వశైలిచేతను జెన్నొంది తెలగనార్య కూచిమంచితిమ్మకవి వరులకవిత్వమునునకరింపుచున్నయది. ఇట్టిశు

గ్రాంథిగ్రంథములం గలాశాఖాధిపతులు ప్రథమశాస్త్రపరీక్షకుం బఠనీయములుగ చేర్చ అచుటొప్పగునని నాయభిప్రాయము.

బళ్ళారి, } ఇట్లు తమ నెచ్చెలి,
శ్యామజి. ఆనందరావు.

———:o:———

సన్మార్గబోధిని.

Bellary, 28th August 1897.

REVIEW.

ఓం.

ఈ యిహలోకమునందు మానవుల కనుభవింపదగిన యానందములలో కావ్యామృతరస పానానందము ముఖ్యమని యార్యులుచెప్పియున్నారు. అటులుండ, ఈ సత్యవిజయంబను గ్రంథపఠనముచేత యట్టిఆనందమును పొందుదుమో యను సందియంబువలదు. ఏలయనదీనినిరచించిన మ-రా-శ్రీ, (I. Parthasarathy Chetty) అ. పార్థసారథిశెట్టి అనువారు, సర్వజనానందకముగా జేసినవారేగాని తనపాండిత్యమును లోకమునకు వెల్లడిజేయపూనుకొన్నవారు కారు. ఈ భావము ఈ కృతినిపఠించిన తెలియఁదగును." ఇందుకు నిదర్శన మీగ్రంథమును పామరజనులకుఁదెలియునటుల వ్రాసియుండడమే. ఈగ్రంథమునందలి పదలాలిత్యము, పాకవైలక్షణ్యము, శబ్దసౌష్ఠవంబు తత్తద్ఘట్టోచితాన్యాద్రసానవద్యచ్ఛేక పదాద్యభినివేశ చాతుర్య సాహిత్యము, తత్తద్వర్ణన సందర్భ నముచిత సాభిప్రాయ పద్యములును గొనియాడదగియున్నవి. ఇందుకు నిదర్శనములైన నీక్రింద కొన్నిపద్యములు వ్రాయబూనెదము.

సీ॥ కడిమి-రావులుదండ నడరనుంటిమి కానఁగడిమిరావులుదండ నడరఁగలిగె,
నెత్తమ్ములఁదలిర్ప నేర్చియుంటిమికాన నెత్తమ్ములఁదలిర్ప నేర్పుగలిగె। వే
గులుగనుసన్న వెలయునుంటిమికాన వేఁగులుగనుసన్న వెలయఁగలిగె।
శ్రేఁకలుదరిఁగ్రాల వీఁకనుంటిమి కానలేకలుదరిఁగ్రాలవీకగలిగెఁ।
గంటెపైదలిమన్నెరికంబుపదవిఁ। దొలఁగివచ్చియు నయ్యదిగలిగె మగుడ।
నమచునేరుపుఁబలుకుల ననుఁగుఁజెలియ। నడజడిదొలంగ నడజడినుడిపి
మఱియు॥

సీ॥ కరలార నీటిజక్కరలార మీరైనఁ జూపరే నాముద్దుపాపనింక। దగులార చెంచుశౌదరులార మీరైననరయరే ననుగన్నయనుఁగునింక। మఱులారర్ధే యిద్రిమ్మరులార మీరయినఁగానరే నాపేలికందునింక। గడులార మెకిపుసం గడులార మీరయినఁగంటిరే నాకూర్మికొన్పునింక॥ కొమ్మలార నిరాపారికొమ్మలార। మావులార నెఱాగాడ్పుమావులార। దారులార జగాజడదారులార। ఏడనున్నాఁడొ యెఱిగింపరేకొమారు॥

సీ॥ చిగురాకుతలిమంబుఁ జిన్నబుచ్చెడు నీదునునుగేలు గవకె యిప్పెనపుగంట్లు। నెత్తమ్మితూండ్లమన్నింపనినీదుకై దండలకాయిట్టిదడపుగట్లు। పూదుమారంబింతపొలయనోర్వనినీదు నంజలకాయిట్టియరిదితాళ్ళు। అలరింతమోవఁజేరలయు నీజిగిమేనికాయిట్టి కడిఁదిపగ్గంపుటురులు॥ అనయమునవళ్ళపైనిండ్లనంతిపురిని। గలిమిమెలఁగెడు నీకెయీవెలుఁదపాటు। కటకటాయల్ల తొలిజన్నిగట్టువాఁతఁ। దరమెతప్పింపఁ బుడమినెవ్వరికినేని॥

చ॥ అనియనిఁదీయువాని ననునారయరేయని వేఁడువానిఁజి। వ్వనుబులునంటువానిఁగయివాలిడకే మఱువానిఁబోవఁగాఁ। బనుపదునేను నేఁడరయంపైదలి, నందున నాలి, నేతెఱం। గునఁగొలనాక యిక్కడిఁదికొంతమునఁ దెగటాత్తునక్కటా॥

ఉ॥ ఏటికివేల్పుపేనికడకేగితి, నేగితిఁ బో, యతండునం। దేటికినిక్కువంబుపలుకైత్తెనొ, యొత్తెనుబో, వసిష్ఠుఁడం। దేటికి వీనినెక్కువగసెంచెనొ, యెంచెనుబో, యెఱుంగకే। నేటికినామికఁ బ్రతిననెన్నితిఁ గల్లరివీనిఁజేయఁగఁ॥

తాత్కాలికపు స్థితినిఁబట్టిచూచిన భూమండలమంతయు రాజభాషయైన హూణభాషాచ్ఛాదనమై యున్నదనుట తెల్లంబైనవిషయము. హిందువులు మన స్వదేశభాషలయిన ఆంధ్రద్రవిడము మొదలయిన భాషాపదనములను మూలకుఁద్రోచి, విశేషముగా తమయొక్కయు, తమసంతానములయొక్కయు కుశలత్వమును హూణభాషాభివృద్ధియందే తనమాతనువిడిచిపెట్టి లంజ తల్లినిగౌరవించురీతి, ఉపయోగపరచుచున్నారు. ఇటువంటికాలములో ఈ సత్యవిజయంబను గ్రంథంబుబయలుపడినది ఆశ్చర్యమయినఅంశమై కొనియాడదగియున్నది. పూర్వపుకవీశ్వరులచేత రచియింపబడిన అన్ని కావ్యములలో శుద్ధాంధ్రమున రచియింపబడినవాటిసంఖ్య మిక్కిలికొంచము వాటిలో నిర్వచనరూపముగా నుండునవి లేనేలేవనితోచుచున్నది. ఇప్పుడుండు శుద్ధాంధ్రకావ్యములన్నియు

ఆధునిక కవులచేతరచింపఁబడినవి. అటుండ ఈ గ్రంథముశుద్ధాంధ్రనిర్వచన రూపమైవ్రాసియుండుటచేఁబట్టి ఈ గ్రంథకర్త వాణీకటాక్షమును బొందినవారై నెగడువారుగానున్నారు. వీరివంటివారు యికకొందరు శ్రమపడి మనస్వదేశభాషలనుఅభివృద్ధిచేయుదురని నమ్మియున్నాము. పాపీచిరాయుః, సుకృతీ గతాయుః అనుటకువిరోధముగా, విశ్వాత్మకుడయిన యాపరమాత్మ, ఈసత్యవిజయపుగ్రంథకర్తలయిన మ-రా-శ్రీ, పార్థసారథిశెట్టిగారికి ఆరోగ్యములనిచ్చి యిటువంటిగ్రంథములనింకయునేకము వ్రాసి లోకమునకుపకారమొనర్చి, యెల్లర స్వదేశాభిలాషికులుగఁజేయుటకు ప్రోద్బలపరచవలెనని ఆ పరమాత్మనుగూర్చి వందనములొనర్చుచున్నాము

C. R. N,
Bellary.

:o:

— * శ్రీమతే రామానుజాయ నమః * —

ఉత్పలమాలిక

శ్రేష్ఠకవిత్వనవ్యమణిసింధువతంసము పార్థసారథి।
శ్రేష్ఠికృతంబుఁదత్కవివరేణ్యసమర్పితకావ్యసన్మణి।
ప్రేష్ఠముఁగేవలాంధ్రమునరీణవచోవిభవాతిరేకబృం।
దిష్ఠమునందినందితమతిన్సరవిన్బఠియించినాఁడనే।
నిష్ఠనుదత్ప్రబంధమకనిష్ఠమనన్యకృతినాదినుండిభ్రా।
జిష్ఠము సాధువృత్తతతిచేస్తవనీయగుణక్రియాళిభా।
యిష్ఠముచిత్రచిత్రతరనైకవిధాదృతసద్రసాళిబం।
హిష్ఠముసౌమనస్యజనతేడితభాస్వదలంక్రియాళిబృం।
దిష్ఠముచూడఁజూడఁగమ్రదిష్ఠమనోహరవాక్యపుంజసా।
దిష్ఠముబంధరీతులఁబ్రధిష్ఠముగర్భకవిత్వనైపుణీ।
స్ఫేష్ఠముదోషరాశికిదవిష్ఠముచిత్రకవిత్వచాతురీ।
స్థేష్ఠముశ్రీవిలక్షణసుశిక్షితశిష్టప్రయోగయోగవ।
క్లిష్ఠముధీభ్రశిష్ఠహితరీతినిలక్షణలక్ష్యకోటనా।
ల్పిష్ఠముపాఠకాళికిఁద్రపిష్ఠమటంచుఁదలంచువాఁడక్షే।
పిష్ఠప్రథావిధానయవిష్ఠగతిన్సుధురీణమార్యనే।
దిష్ఠచరిష్ణునాటనుబత్రిష్ఠఁగనన్ధరసందియుంబె, క్షో।

దిష్టగుణాంకులై తమప్రతిష్ఠకుఁగాఁ బరకావ్యదూషణల్।
నిష్ఠురవృత్తిఁ జేయు నవినీతులు లేని విశిష్టశిష్టనల్।
గోష్ఠుల వాసి వన్నెఁ గని తోరము గాఁగ ధరిత్రిపై నిదా।
ఘోష్ఠశుభంబుఁ గూర్చుఁ గవికిన్ గృతిభర్తకృపావశంబునన్॥

కం॥ విశ్వామిత్రుఁడు దక్కఁగ
విశ్వంబున నెవఁడు సత్యవిజయము రోయన్।
విశ్వామిత్రుఁడు దక్కఁగ।
విశ్వంబున నెవఁడు సత్యవిజయము రోయన్॥

ఉ॥ తిమ్మనయాంధ్రసత్కృతులఁ దీరిచి తీరిచి నేర్చినట్టి పా। కమ్ము న బార్థసారథి జగన్ను
తరీతి నిదొట్టతొల్తనే। స్వమ్ముగఁ జేసికోఁ గలిగెఁ జంద్రమతీశుకథన్ వెసం గుప।
ద్యమ్ములవ్రాసి, సత్యవిజయమ్మన శౌరికృపావశంబునన్॥

ఇట్లు
సుకవిజనవిధేయుఁడు,
వావిలికొలను సుబ్బరావు.

———:o:———

వైజయంతి. *Septr, & October. 1897.*

కృతివిమర్శనము — సత్యవిజయము.

———:o:———

మ-రా-రా-శ్రీ, అయ్యనకోట పార్థసారథిశ్రేష్ఠిగారిచే రచితమైన సత్యవిజయం బను శుద్ధాంధ్రనిర్వచన హరిశ్చంద్రోపాఖ్యానముఁ దత్కృతికర్తగారివలనం గృతజ్ఞతాపురస్సరంబుగఁ గైకొంటిమి. శుద్ధాంధ్రనిర్వచననియమ వాగురాబంధనంబులకు లోఁబడియు నిక్కవి నిజానుపమరచనాపాటవంబు తేఁటవడ నీకృతిమణి నాంధ్రజనులకొసంగి కృతార్థులగుటకు సంతసించితిమి ఇక్కావ్యంబునందలి శైలి యెంతయు హృద్యంబై వఱలుచున్నది.

వర్తమానకవితిలకస్తుతిపద్యంబిందుం బొడగాంచుచున్నది.

తే॥ ఇప్పటికయీ నరులమతి మెప్పుఁగన్న, కందుకూరి వీరేశలింగము నకెరఁగి
పార్వతీశ్వరశాస్త్రికి బత్తి సలిపి, మదిని వేంకటరత్నశర్మను దలంతు. పు. 3 ప. 14

అసమానశేముషీవిభవులగు నిక్కవిత్రితయంబును వినుతించు నిప్పద్దియంబే కృతికర్తగారియార్జవంబును, గుణాగుణవివేక పరిజ్ఞానవిచక్షణత్వంబుఁ జూపుచున్నది.

తనయోషిద్రత్నంబు నొక్కకటికిపాఱునికివిక్రయించియుఁ దానొకచండాలునికి సేవకుండయి శ్మశానవాటి నెలకొని నీచవృత్తిఁ జరించుచుండియుఁ ననృతంబు రసనాగ్రంబునఁ బొరయింపనిచ్చగొనక యార్తరక్షకుండగు దేవదేవుండె దిక్కగుంగాతమని కాలంబుఁ బోఁదట్టు నచ్చండాంశుకులమండనుబట్టు డికింపఁ దలపోసి యాగాధిపట్టి కట్టెఁడియయి యామహీధవునకుఁ బుత్రవియోగజనిత చింతానలంబును గూర్చియుఁ దనివోందకయాచంద్రమతీసాధ్వికొక్క యపవాదంబు గల్పించి యతనిచేఁ దత్సతీశిరంబుఁ దెగవేయనుంకింపు డాముకుందుం డెడందఁగరుణించి యింకనొప్పరికించుట తగదని కడలివెడలికమువడిం జంద్రమతీ రక్షణార్థంబా శ్మశానవాటికకు నేగుదెంచువైఖరి యీక్రింపపద్దెంబుల వర్ణితంబులయ్యె.

మ॥ సిరికిన్ జెప్పఁడు, చిందమున్ గనఁడు, వాసిన్ జుట్టువాలుంగొనం
డరయండొద్దబలంగమున్, గరుడిడాయన్ జీరఁడొక్కింతయేఁ,
గురులన్ దిర్చుకొనండు, సాల్వోడలఁగీలొక్కల్పండు, కేల్సాఁచుకొం
చరితిన్ జంద్రమతిం ద్రిశంకుచోఱనొయ్యన్ బ్రోవవిచ్చేయుచో.

పు. 199ప 214

ఉ॥ వెన్నునివెంట, లచ్చిసిరివెంటవటారుజలంగమాపయిన్
బ్రన్ననఁబక్కిఱేఁడు, నటవానిపయిన్ సుడివాలునాబడిన్
గ్రన్ననఁజిందమున్ మొదలుగాఁగలయస్త్రలిదీవిహాశమే
పన్నినవివ్వెఱన్ వెడలివచ్చెనువచ్చినఁజూచిగుంపులై. ప. 215

క్రీడార్థంబు కాసారంబుఁ జొచ్చినకరణీనాథుండు నక్రదంష్ట్రావిటంకంబులకుఁ జిక్కి విడిపించుకొననేరక ప్రపన్నభావంబు దేఁటవడ నాఘొసలితోడి పోరు మాని యుచ్చలితశుండాదండుండయి మునిమండలాఖండలాదులకును రక్షకంబులును, నతజనార్తిలతాలవిత్రంబులునగు వైకుంఠవాసుపదకంజంబులం భక్తిపురస్సరంబుగఁదలపోయుతఱి నాచతుర్భుజుండు కరుణించి కరివరదుండయి కాసారతీరంబున నావిర్భవించు ఘట్టంబుననాపోతనామాత్యుఁడు భాగవతపురాణంబున రచించిన పద్దియంబు లిచ్చటజ్ఞప్తికివచ్చుచున్నవి.

ఇట్టి నూతనగ్రంథములఁ బరీక్షలకుఁ బఠనీయంబులుగాఁ జేసి తత్కవివ రేణ్యులనింకయుం గావ్యంబులను రచింపఁ బ్రోత్సాహపఱుప మనసర్వకళాశాలా ధిపతులు దొరకొందురని కోరెదము.

ఇక్కవివర్యులశైలీ రామణీయకంబుఁ దెలుప నొక కొన్నిపద్యంబుల నిం దుదహరించెదము.

సీ॥ గోనబుమీఱఁగనల్లుకొని యున్నమవ్వంపుటీరంబు పడకటిల్లై రహింప
లలిఁ గ్రిందఁ బ్రాఁకుమల్లెలపూలజొంపంబు తలిమంపుఁ బానుపై చెలువుగులుపఁ
బొన్నగున్నలఁ దివై ప్రోవు పెనంగినడంబుపూవిల్తుకయ్యంబుఁ దెలుప
నొగిఁ గోష్ఠులను గ్రమ్ముచిగురుఁ గ్రొమ్మొగ్గలువాడము నైపులకల పొలుపుఁ జూపఁ
దలిరుఁ దిండులసులిగెల్కు పలుకుగాఁగఁ, జెలఁగునన తేనెసోనలై చెమటగాఁగ
నోలయుపయ్యెర పెడలునిట్టూర్పుగాఁగఁ, గలసిరయా, మనివలంతి కానచెలియు.
పు. 22

చ॥ తఱియను నేఁత గాఁడు దొలిదానొడఁబడ్డవితంబు దోఁపవి
న్నెఱవకు వెన్నెలన్ జిలుఁగుఁ దెల్లని రెంటము నేసి వెండిపూల్
కొఱలఁగ నంతటన్ బయఁటకొంగున మేల్జరిఁ దమ్మినల్లె నా
వఱలెను చుక్కలున్ నెలయు వాసిగ నాకసమందు నత్తఱిన్. పు 29 ప. 164

P. S. CHARLU.

—·o:—

No. 4, Mallikeswaran Covil Street, Madras,
29th September 1897.

Dear Sir,

I have not had time to read your "Satyavijayam." On receipt of your reminder, I have read portions of it in order to form opinion. I am extremely happy to say with confidence that your work is sweet and readable, possesses much poetical merit, exhibits good taste and highly repays perusal. It is a happy exception to the general run of insipid literature now issuing from the press. The restriction of "Suddhandra" a very unhappy one in the case of other writers generally, one which is held up as an excuse for all short comings, is in your case under perfect and admirable control. In short, I seldom liked contemporary literature, but I like your work very much.

Yours very truly,
(Signed.) V. VENKATARAYA SASTRY,
Senior Sanskrit Pandit, Christian College,
Madras.

Printed at the Rama Vilasa Press :—Bellary.

OPINIONS OF THE PRESS

AND

PUNDITS.

శ్రీ సత్యవిజయకృతివిమర్శనము.

సత్యసాధని.

Madras, 30 November 1897.

గ్రంథవిమర్శనము.

సత్యవిజయము, అను నామాంతరముగల శుద్ధాంధ్రనిర్వచన హరిశ్చంద్రోపాఖ్యానము:— ఇయ్యది ప్రస్తుతము (అనంతపుర) మండలీపుర మండలములోని(పెనుగొండ) బృహచ్ఛైలము నందాంగిలేయ భీషాశాస్త్రమునం దాధునికమన్నీలచే నెన్నికఁగని తద్వృత్తి నవలంబించియుండు కులాలకులావతంసమగు మ-రా-రా-శ్రీ, అయ్యనకోటయను గృహనామముగల పార్థసారథి శ్రేష్ఠిగారిచే మాకు పనుపందిలకించి మంచికైతయని యెన్నికమిగాన మాయభిమతంబు నొకింత యిటనుగ్గడించెదము. ఈయన్న కబ్బంపుకూర్పరియనందగు పెద్దయు, తిగకంటి ఘనకీడగు తిక్కన్నగారికి లేఖకులు మెచ్చునట్టి లేఖరియునగు గురునాథుఁడనునై కవివంశజులగుటంజేసి యిక్కవికృతియొనర్చుట నవీనంబుగాదు. అయినను నికబ్బంబబ్బురంబై వెలయుచున్నది. అచ్చతెలుంగున శబ్దజాలంబు మిక్కుటంబుగ లేనికతన యనేకులు శుద్ధాంధ్రగ్రంథంబులు రచించుటకని నాఖుకొనిరి. ఇట్టి కాలంబున శుద్ధాంధ్రగ్రంథంబులన్విరచించిన వారికన్న వన్నెకెక్కునట్లు రచియించినది యత్యంతశ్లాఘనీయము. మఱియు రాచకార్యంబులందు కాలం బెల్లఁ గడవవలసిన నీకంటెంతటి రూపికతో దనకుఁ దీనికమైవకొంచెపుసేవను

ఊరకపోనీయక సత్కార్యంబునందే వినియోగపఱిచిన వీరి సాహసంబునందఱు నచ్చెరువొందునట్లు చేయుచున్నదిగాన నిక్కవి నెంతయుఁ గొనియాడందగియుం డుటంబట్టి దీనినింతటితో విరమించి కవిత్వవిషయముం గూర్చి మా యభిమతంబు నొకింత ముచ్చటించెదము.

ఇందలి పద్యంబుల యల్లిక ధారాళంబుగను శబ్దవైచిత్రి ప్రకరణానుసరణ బద్ధంబుగను, రసంబు సమయానుసారంబుగను, పాకంబు పరిపక్వాంశుమత్ఫలాపాకంబుగను, సందర్భోచిత పదయుక్తంబుగను, అలంకారసంయుతంబుగను, కావ్యజనానుమోదంబుగను, సమ్మిళితంబై చదువఁజదువనింపు పుట్టించుచున్నది.

ఈకవి పాండిత్యాతిశయంబు నీదిగువనుదహరించిన సత్యవిజయంబునందలి యొక్కపద్యంబువలన దేటపడఁగలదు.

గీ॥ విన్నకల్వంబునను వఱివెజ్జుమందు।
నూఁదినాఱంగఁ జెదరిన పాదరసపు।
గుళికెలనఁ జుక్కలమరెను గూర్చి కలువ।
నిడిన వెన్నయనన్నెలపొడపు దోఁచె॥

ఇట్టినిర్దుష్ట ప్రబంధంబును మనవిద్యాశాఖవారు బి-ఏ-పరీక్షకుఁ బఠనీయ గ్రంథముగానుంతురని నమ్మెదము. మఱియు నిక్కవిమతంబును మాపద్యంబు వలనఁగనుడు —

సీ॥ తేటమాటలతోడ నీటుగాఁ దనకృతుల్వెలిసేయ మది నెంచి తెలుఁగు నేర్చె।
రాజులసభలలో రాజిల్లగా నెదభావించి యాంగ్లేయభాష నేర్చె।
రోగసంకలితుల భోగభాగ్యులఁ జేయఁదలపోసి వైద్యంబు నెలమి నేర్చె।
సత్యవాక్ప్రౌఢిమ సాటింపఁగా నిదె సత్యవిజయకృతి సల్ప నేర్చెఁ॥
గోపురుషమెఱుఁగ నయ్యన్నకోటపార్థ।
సారథి శ్రేష్ఠి. శ్రేష్ఠునా సరసజనులు।
చేతులారంగ నెత్తంగఁ జేసె నౌర।
వేష్టనంతానసత్కృతిప్రేమనిటుల॥

———:0:———

ERRATA.

పుటల సంఖ్య.	పంక్తి సంఖ్య.	తప్పు.	ఒప్పు.
3	4	పగలుహొల్చి	పగలుంగొల్చి
		గొనంబులందోర్చి	గొనంబులందోర్చి
5	21	యిప్పు। డిండురాయల	యిపుడు। కృష్ణరాయల
7	19	దోడొ్ప్రనుచుం	దోడొ్ప్రనుచుం
8	19	నగర్తు కల	నగర్తుం కల
	19	జాటినచిల్క	జాటినంజిల్క
10		వసవ సీసపద్యములో మొత్తుకీత లోపదలిపెట్టబడిన మూడవ పాదము	చెలువలో లేకయుండంబుగలు వలాక్రొ॥
11	22	కంబునంగ	కంబువంగ
12	10	లాలయుం	ఉదరం
	18	యెడనగ్గలయుండే	యెడనయునగ్గలండె
16	10	బుడిమిక	బుడమిక
22	6	తలిమంపుపొన్నై	తలిమంపుంబొన్నై
23	19	గొలుపుసీటను	గొలుపుపీఁటను
	21	దాజెలిపి	దాఁజెలిపి
27	4	కుస్వారగట్టిన కెంపుచీరలేము	చెస్వార నార్చెదు కెంపుంజీర లేము
32	2	జొంకార్చెదుసూడాకాపు	జొకార్చెదుసూడాకాఁపు
34	17	రాకరులు	రేఁకరులు
36	1	యాకరులు	యేఁకరులు
	10	లెర్పరచి	తేర్పఁబచి
	17	నలసందులుగ	నలసందెలుగ
37	18	డాత్తారు	డాల్గారు
	21	మ॥	మత్తకోకిల
38	4	గలగొట్టి	గలిగొట్టు
	15	ఘోరములం	నీరములం
	19	మొకమను	మెకము
40	24	బట్టి	బెట్టి
41	13	చిరకి	జిరకే
	14	రుటాలుపులుల	రుటాలిపులుల
	2	వసిమ	వసిష్ఠ

46	16	వతి	వలఁతి
48	17	తపసి	తబిసి
49	15	కూరుమిటఁ	కూర్కుమిటఁ
56	8	నలవడ	నెలకొన
	33	నింతిఁగొమరునితోఁ	నింతిగొమరులతోఁ
57	7	నట్టువుల	నట్టువల
	18	ప్రోకఁ	పోఁక
58	6	జమిల	జమలి
59	14	నింపునీ	నింపుటీ
60	15	విటతం	విటతటం
61	3	వాల్చ్యాపుతూపులు	వాల్చ్యాపుఁదూపులు
	21	చక్కదనము	చక్కఁదనము
65	5	ప్రచ్చెనద	ప్రచ్చెదన
67	2	ఁజేసే	ఁజేసె
74	1	బడంతియుక్ తబుసు	బడంతియుక్ దబుసు
82	18	వాసిక్	సానల్
88	23	గాళా	గాళ
114	10	వెలివాఁడ	వెలివాడ
	17	టిముత్తి	టముత్తి
115	15,16	కన్దరట	కన్దంట
	22	పసింతోలుక్	పసితోలుక్
118	4	సుంగురాకాసి	సు। గుస్నెటిరాకాసి
120	17	ముంజదారిఔనిం	ముంజదారితెనిం
122	16	దెవుల	దెవులు
123	22,23	మటెయట్టి కన్నకొమాళ్ళ నూఱ్వరకంటె	కొలముఁబ్రోచెడు వేయికొడుకులకంటెను
128	23	పాలిస్నెంపు	పాలిపుస్నెంపు
130	8	నన్నయా	నన్నా
133	19	బడఁజిల్లి	బడఁజల్లి
134	20	తోఁచి	దోఁచి
138	13	ముస్చెట్టి	ముస్చెట్ట
141	7	జయ్యక్	చాయక్
	12	యేర్చి	యేర్చు
147	10	పావనిత	బాఁపనత
	15	పొరటు	పురఁటు

సత్యవిజయకృతి విమర్శనము.

" సత్యవిజయమను పేర, అనంతపురమండలములోని పెనుగొండయందు మొదటి తరగతి వైద్యశాలాసహాయులుగానున్న మ॥ రా॥ శ్రీ, అయ్యనకోట పార్థసారథి శ్రేష్ఠిగారిచే రచియింపఁబడిన శుద్ధాంధ్రనిర్వచన హరిశ్చంద్రోపాఖ్యానము ప్రీతిపూర్వకముగా మాకార్యస్థానమునకుఁ బంపఁబడినది. ఈపద్యకావ్యమచ్చ తెలుఁగున హృద్యముగాను, రసవంతముగాను రచియింపఁ బడినది. ఇందు లోకోక్తులక్కడక్కడ మిక్కిలిచక్కగాఁ బొందుపఱుపఁబడియున్నవి. ఈగ్రంథకర్తకులాలవంశసంభూతుఁడు. ఈకులమునందు పూర్వము మొల్లయనునామె రామాయణమును పద్యకావ్యముగా రచియించెనుగాని పురుషులెవ్వరు గ్రంథరచనచేసినట్లు కానఁబడదు. కాబట్టి కులాలజాతులగు పురుషులలో నితఁడే ప్రథమ కవియని చెప్ప నొప్పును. గ్రంథరచనకిది కవికిదియె ప్రథమ ప్రయత్నమైనను, రచియింపఁబడిన గ్రంథమచ్చ తెనుఁగైనను, కవిత్వము శ్రుతికటువుగనుండక మొత్తముమీఁద శ్రావ్యముగనున్నది. ఈగ్రంథశైలి తెలియుటకొఱకు పద్యము నిందుదాహరించుచున్నాము,

శా॥ ఆలా, యిచ్చెలినీకుఁ ? గాదుసుమి; యక్లైనట్ వెలంబుత్తువే ?,
పోలంజూడఁగఁ దెర్వుఁబట్టి చనుపూవుంబోణి నొక్కర్తులో।
జాలింబోకడవెట్టి, పట్టితొడపుల్ జంకింపఁగా దోఁచినేఁ।
డాలంచీయెడఁదెచ్చియప్పైదవు; నాకా నేర్పఁగాఁ జెప్పటల్ ॥"

46	16	వతి	వలఁతి
48	17	తపసి	తబిసి
	12	యెర్చి	యర్చు
147	10	బాపనిత	బాఁపనత
	15	పొరటు	పుర్ఁటు

152	15	దనట్టు	దనపట్టు
	23	వెండిమియేటర్	వెండియేమిటర్
156	17	వైష్టవ	వైష్ణవ
	23	చతుఘార్	చతుర్థా
160	14	నయన్వయించు	నయ్యనన్వయించు
162	10	వాఁడపుడు	వాఁడపుడు
164	6	బాగలు	బాగులు
165	17	క్రి	క్రిం
171	6	బాగలు	బాగులు
	13	కంద	కందు
173	10	కందర్	కందుర్
174	4	కందను	కందును
177	15	హరిశంద్రుని	హరిశ్చంద్రుని
181	11	బుడతకు	బుడుతకు
183	2	నరతి	నరితి
184	5	తిరుమా	తిరమా
	7	కలయుం	కలయం
	14	కొడకనై	కొడుకనై
	25	ప్రొద్ధుబడి	ప్రొద్దుబడి

—*శ్రీరస్తు.*—

సత్యవిజయము.

—*శుద్ధాంధ్రనిర్వచనకావ్యము.*—

ప్రథమాశ్వాసము.

చ॥ సిరియునునీలయుంబుడమిసిబ్బితిచెల్వయుంగొల్వమించిత్రో।
వరులుపరాకుఁదెల్పఁదొలిపల్కులకున్నెలవైతిరంబునై।
పరఁగెడివాఁడుమీఁడెయనివాకొనవేల్పులుపాలవెల్లిపైఁ।
బెరిమఁబరుండిముజ్జగముఁబెంచెడినాపెరుమాళ్ళనెంచెదన్॥ 1

చ॥ కలిగినవాఁడవాయిరవుగల్గిచెలంగితెతొల్లినీకొలఁ।
బిలువడియేదియోతెలియకించుకయున్ననుఁగన్నసంద్రుఁడి।
మ్ములననునీకొసంగితనద్రొమ్మలనెడంబొకకొంతనీయఁబే।
ర్వేలసితివంచుఁదామగనివేడ్కకునాడెడులచ్చినెంచెదన్॥ 2

చ॥ కొలిపెడివింతనెన్నుమటఁగుత్తుకనగ్గివిసంబుఁగాంతువి।
బ్బలుసెగకెట్టులోర్చితనిపల్కెడుసుబ్బలివాఁతుఁగాంచిచ।
ల్వలయొడయుండటుండవినువాఁకనుబల్వలిగట్టుపట్టిపై।
కలిమినివేంఁడ్రవానెయనిక్రాలెడునెకిటికంటిబ్రొమ్ముకెక్కెదన్॥ 3

కం॥ అలనాముసవతిమెయిఁగల। కలువలువాఁడునని తేజుఁగలిగింపర
హిన్। నెలదాల్చితీవయనిచి। ల్వలదారిన్ గేరుగట్టుపట్టిన్ గొలు
తున్॥ 4

క॥ తెలిదమ్మిదిమ్మెగద్దియఁ। గొలువైము వ్వేల్పు వేల్పుగుబ్బలిదాల్పున్।
నలుమొగములఁదొలిపలుకుల। కలిమిన్ దగఁబొగడుజన్నిగట్టున్
దలఁతున్॥ 5

ఉ॥ శూరిమిపట్టినీ వెలఁదికోటటికంబిఁకఁజాల్లుశాటలన్।
జీరిబిటారిపాటెనసిచేపడుఁబల్లురినోళ్ళనంచులో।
వేరమునల్వకున్ దెలుపువెన్నునియన్నవఁగాంచిచాలునీ।
తీరననాతరంబెయనిదెప్పెడివిద్దెలచాననెన్నెదన్॥ 6

చ॥ తరలకతల్లిమాటవినితన్నవదాఁటితినంచుఁదండ్రియి।
ర్వ్వరకునుసూడుఁబూన్పనరువున్ గనియామెపటాణిసింగమై।
పరఁగఁగగౌరుమోమిడెనుబాపురెనాకనిమిత్తిగొంగకున్।
గరముఁదలంకిమ్రొక్కు వెనకయ్యేఁదలంచెదనిచ్చనిచ్చలున్॥ 7

సీ॥ ఎవ్వాఁడుచిన్నప్పుడెలమిఁబండనియెన్నినింగిమానికము వేమ్రింగ
ఁజూచె। ఎవ్వాఁడుతొవలరాయిడికానిచూలికిఁబడయనిబలునండ
నడరఁగూర్చె। ఎవ్వాఁడుమున్నీటినేటికాల్వగదాఁటి కడిమిసోఁ
కులప్రోలుఁగాల్చివచ్చె। ఎవ్వాఁడుతనశూర్మియేలికతమ్మునిమనుప
వేమందులమలనుదెచ్చె। బలిమిఁబదిపదులంచుల వాకునెవఁడు।
డీకొనియడంచి సోఁకులపోకఁగొట్టె। నట్టిజగజెట్టికరువలిపట్టినా
కుఁ। దోడునీడైసుకంబిచ్చుఁదోరముగను॥ 8

క॥ మినుకులఁదెలుపుచుముగితికి। మనుకువనెఱదారిఁజూపిమతకపుఁ
దెగలన్। దునుముచువెన్నుఁడెవేల్పని యెడురామానుజార్య
నడుగులఁగొలుతున్॥ 9

క॥ నిద్దంపుటెఱుకఁగనుప। న్నిద్దఱనాళ్వార్లఁగొలిచి నెగడెడియల
మా। యద్దంకిత తయార్యులఁ। దద్దయుఁజెన్నారుబత్తిఁదవిలితలం
తున్॥ 10

ఉ॥ కోరికలూడ్చిలోపగఱగూల్చిగొనంబులందోర్చినిచ్చలే।
పారవెలుంగుపేరెఱుకపాళిమదిన్ నెఱిఁజేర్చితానయై।
పేరిమిమీఱితన్దలఁచి పేర్కొనువారికిఁగోర్కెలీయనే।
ర్పారఁజెలంగునాతబిసియుక్కిరిఁగొల్చెదషిన్కిసాహెబున్॥ 11

ఆ॥ కొలువుమీఁదఁదొల్లిగోదావరికడనే। లూరనుండవేడ్కలూరనా
కుఁ। గయితలకెఱనంబుఁగఱపినయలనంది। రాజువీరరాజురహిఁ
దలంతు॥ 12

క॥ మున్నుదెనుంగుఁగయీసరి। మిన్నలనన్నయనెఱన్నమేటిల్లినతి।
కఱన్ననుసోమనఁదెలగన। నన్నువమొల్లమ్మఁదిమ్మయన్ మదిఁదలఁ
తున్॥ 13

తే॥ ఇప్పటికయీసరులమఱిమెప్పుఁగన్న। కందుకూరివీరేశలింగము
నకెరఁగి। పార్వతీశ్వరశాస్త్రికిబత్తిసలిపి। మదినివేంకటరత్న
శర్మనుదలంతు॥ 14

క॥ చేరిపెనుగొండబడియయ। వారైనాకయితదిద్దివఱలించినయా।
నారణవరమిలుపేరిటి। కూరత్తాళ్వార్లమదినిఁగోరితలంతున్॥ 15

క॥ తెనుఁగుమఱివేల్పుబాసయుఁ। బెనగొనఁగబ్బంబుఁజెప్పఁబేర్కొ
నుటగునా। తెనుఁగున్ గయితగ। నచ్చపుఁదెనుఁగునఁగూర్చినను
గాకతీయనినుడులన్॥ 16

చ॥ ఇదివఱకెందఱోకయితలేర్పడఁబూనిత్రిశంకువట్టియొ।
ప్పిదమగుసుద్దిఁబల్కగలవేలుపుబాసపెనంగఁదెల్లునన్।

గసుమరుగఁ జెప్ప రేనిపుడు కూర్చెదనచ్చ తెనుంగులోనని।
బ్బదిగల యూవజీరుకతఁ బన్నిన నెన్నినఁ బున్నె మేకదా॥ 17

తే॥ గీ॥ కబ్బ మొనరింపు నేర్పు నాకడను లేమి। తెలిసి తెలిసియు దొర
కొంటి దీని నేను। దొరహరిశ్చంద్రు నిజము నిబ్బరముఁ గూర్చి। త
వులుపుడియబ్బురంబుబ్బి తార్పఁ దార్ప॥ 18

తే॥ ఇటుల వేల్పులకందఱికెఱఁగి కయిత। జాణలకు మ్రొక్కిలిడి హరి
శ్చంద్రు కతను। “సత్యవిజయంబు” పేరిట సరవిఁ జెప్పఁ। దొలు
త నెఱఁగింతు నిందునా కొలము తెఱఁగు॥ 19

సీ॥ ఏ వేల్పు వేల్పు మున్నీ జగంబుల కెల్ల యండమైనుఱిఁగతంబై చెలం
గు। ఏ వేల్పు వేల్పు రూపెన్నిక చెయ్యులఁ దవిలియుఁ దవులకతగుల
మొందు। ఏ వేల్పు వేల్పు పేరావలిఁ దొలగింపడంబు నైఁ బెక్కు వే
సంబులందు। ఏ వేల్పు వేల్పు పెల్లే పారి పొలమేఁతరుల నేతరులఁ
ద్రుంచి మొలమినించు। నట్టి వెన్నునియందం పుటజ్జదోయిఁ। బుట్టివి
సు వాఁక చెలియతోఁ బుట్టులగుచు। వఱలు నాలవ వారిలో వన్నెవా
సిఁ। గలిగి యొప్పారు కుప్పూరకొలము నందు॥ 20

సీ॥ ఎవ్వాఁడు తనతండ్రి పువ్వింపు బత్తిచే మినువెల్లి దాల్పు మెప్పునను
గలిగె। ఎవ్వాఁడు బతమందియొపుడు జక్కుల ఱేని చెలికానిపూజె
లసలిపి నెగడె। ఎవ్వాఁడు తనబత్తి నెఱుఁగ జంగము మాడిక్కవచ్చిన
ముక్కంటి నిచ్చఁ దనిపె। ఎవ్వాఁడు వంగడంబెసఁగఁ గ్రొన్నెల దా
రి చసువందితన చానసంతుఁ బడసె। ఎవ్వఁడు జగంబులందు మిన్నేటి
దాల్పు। పొత్తములలోన నెక్కుడు బత్తుఁడగుచుఁ। బేరుఁ బెంపును
గిరితిఁ బెచ్చుగాంచె। నట్టి గుండయ్య వంగసముంచుఁ బొదలి॥ 21

క॥ బలి “నట్టివేళ్ళ” యిబువడి। బలకొనఁ దొలిఁ గొర్నె పాటి వాగన

మాపె। ద్దలు వెలయఁగఁ గొన్నిచారం। బులుసనసటఁ గొంసఅంమఁ
బొడలినబలిమిన్॥ 22

చ॥ అలవునవంపవిద్ద మెఱయన్ గడు నేరిచియొంమఁ జేసువెఁ।
పులను గరంబు మోటిలినప్రోలగునయ్యనకోటఁ జొచ్చియ।
మ్ములయలవప్విలాతిదొరమ్రోలను జూపిననాటగోలెపే।
రలవడనింటి పేరు బిరుదందిరి “యయ్యనకోట” వారనన్॥ 23

తే॥ ఆయయనకోటకోలమునవలరఁ బాల। కడలిఁ బుట్టిన రే వెల్గుకరణిఁ
బైఁడి। వలువదాలుపు హరిమివలనఁ బొడమి। తన రెంఁడిరుమల సె
ట్టియాతనికినంత॥ 24

తే॥ పుట్టి పెంపొందెనరసింహ సెట్టియతఁడు। హార్మిమంగమఁ బెండ్లియై
కొలము నెగడఁ। జేయు చెన్నయ్యనుజనరసింహుఁ గాంచి। యం
తజకిఁ నిగాఁగ మంగమ్మ చనిన॥ 25

సీ॥ చెలఁగి యానరసింహ సెట్టియచ్చపునంతఁ జేకొని తిరుమల సెట్టిము
ఱియు। వేంకట సెట్టని వెనుక వీరాసామి సెట్టినిఁ గాంచ నాడిట్టులం
మఁ। దొలుతటి వాఁడయియలరిన తిరుమల సెట్టిలక్ష్మమ్మను జెట్టబట్టి।
పెరుమాళ్ల సెట్టినప్పిదప రామస్వామి సెట్టిఁ బడంపడిఁ జెలువు మెఱ
య॥ పార్థసారథి సెట్టినాఁ బరగునన్నుఁ। బడయఁగా నేనుమును
జెన్నపట్టణమునఁ। బుట్టియును వెనక నెల్లూరబుద్ధి తెలిసి। తెనుఁ
గుఁ జదివియింగ్లిషునఁ దేఱికొంత॥ 26

తే॥ పిదప దొరతనపున్ వారి వెజ్జుబడినిఁ। జదివియట వెజ్జనైకొల్వుఁ బడి
రితడవుఁ। దెనుఁగు వడనాట నెల్లను దిరిగియిప్పు। డిందు రాయల
పెనుగొండ నెసఁగు వాఁడ॥ 27

సీ॥ ప వేల్పు తుద మొదలెట్టివిన్నాణులకైన నిట్టట్టనవలవిగాదు। ప మే

టిబొజ్జలోనిజ్జగంబులుపుట్టిపొనరిమాయునునీటిబుగ్గలట్లు। ఏదం
టఁగూర్చిలోనిచ్చలూడిచిమేయిదాల్పరుల్ తబుసుమైఁదగుమరో
రిమ। ఏదిట్టతఱిఁబేరనెడమునఁదలఁపునఁగొనమునఁజికర్తకకొఱ
లుసతము॥ ఎజ్జగాప్రోడగిటికొనియిజ్జగంబు। తానెయ్యైవెండియె
ల్లచెయ్దుంబులకును। సాకిరిగమీఱిమాటుపులేకయెపుడు। వెలయు
నోయట్టినిజమైనవేలుపునకు॥ 28

క॥ తలఁపూనిపసిఁడికడుపున్। వలఁతిన్బుట్టించి తొంటిపలుకులనె
ల్లన్। వెలియంగఁగఅపిజగములఁ। గలిగింపఁగనానడినకటివేల్పు
నకున్॥ 29

క॥ తుంటవిలుతుఁగాంచినజగ।జంటకునొంటమినిఁబగఅఁజదుపలకోరి।
మంటన్గెంటినదంటకు।ఁబంటజగావలఁతిపాలిపంటకుదొరకున్॥30

క॥ చెట్టలఁదబుసులకున్వెతఁ। బెట్టినరాకాసిమట్టువెట్టినరారా। జె
ట్టికిగాథియనుంగున్। బట్టికిమదివచ్చురాచబలుబొట్టియకున్। 31

క॥ గుజ్జైవేడబమునమూ। డజ్జలయెడమడిగిబలినినడఁగించిపోరిన్। ము
జ్జగముఁగొన్నవేలుపు। టొజ్జకుఁగొలతెవులుఁదొలఁచునురు వెజ్జు
నకున్॥ 32

క॥ బలుచిలువపాన్పుగఅవకుఁ। బలువేసములందిబలిమిఁబలువలనని
లో। నలిపినవలంతివలఁతికిఁ। దొలిచదువులగనికిఁగొలలఁదోలె
డుధణికిన్॥ 33

తే॥ అప్పనంబుగనానేర్చునట్లుకరము। నెంఁదుజగములవెలయఁగానే
నొనర్పఁ। గడఁగునీసత్యవిజయమన్గబ్బమునకు। నేరుపడినట్టికత
లెఱంగెట్టులనిన॥ 34

క॥ వలనుడిగి నెత్తమునఁదా। యలకోడిసిరుల్ దొలంగియాలరిసైత।
మ్ములతోడనడవికంగద। ఁదొలఁకుచువిచ్చేసిగొంతితొలిచూలియ
టన్॥ 35

సీ॥ కమ్మతెమ్మెరలవెన్కఁకుముందఱికినూఁగువలఁతిప్రాఁకులబారులల
లుగాఁగ। నచ్చటచ్చటఁగొమ్మలందువిచ్చినపూలగుమురులునురు
గుమొత్తములుగాఁగ। నెడనెడఁగుప్పలైపడినపుప్పొడిచెంతనెసఁ
గెడియిసుకతిన్నియలుగాఁగ। క్రొవ్విరితేనియల్ గ్రోలిమ్రోసెడు
తేంట్లసందడితరఁగలసద్దుగాఁగ॥ కరముఁజెలువారుతబిసి రాక
న్నెపిండు। నిగ్గుపగడంపుఁదీఁగెలజగ్గుగాఁగ। దనరిమున్నీటిసొబ
గొప్పద్వైతవనముఁ।జొచ్చిజముపట్టియటఁదఱిఁబుచ్చుచుండ॥36

సీ॥ వెలిబూదితిగరేకలలఁదినెన్నుదుటనుడంబుమైమెయిబసుమంబు
మెత్తి। నిడుదకెంజడగుంపునడినెత్తిఁగీలించి। పులికళాసమువల్వ
మొలనమర్చి। జగజంపుఁబటికంపుసరముఁగేల్గవనంది యెదనిండ
రుదురాకపదుగుఁదాల్చి। తెలిరంగులీనుజందియములసవరించి చే
తమోదుగయూఁతలాతమూని। మినుకుకొనలందునేర్పడుమేటి
వేల్పు। సతముఁదలఁచుచుగెండవజగమువిందు। చందముననిండు
తేజునజమునికొమరుఁ।గదియఁజనుదెంచెఁదబిసిమృకండుపట్టి।37

క॥ చనుదెంచినజడదారిం। గనుఁగొనితమ్ములునుఁదానుఁగడువడినెదు
రం। జనిసాగిలిపడిపూజెల। ఁదనుపుచుఁదోడ్కొనుచుఁదెచ్చితన
రినబత్తిన్॥ 38

ఆ॥ దబ్బతలిమమొండుఁదడయకతెప్పించి। యందుఁదబిసినునిచియం
డనిలిచి। సేమమడిగికొంతసేపటికటఁగొంతి। తొలికొమారుఁడి
టులఁబలికెనొదిగి॥ 39

క॥ ముత్తలి పైఁజొత్తెంచిన। ముత్తియ డాకాల మొత్తి మును సిగదొరఁ బెం।
పెత్తునఁ బోలినవాఁడవు। ముత్తాతవు నీవు తవిసి మొత్తంబునకున్॥ 40

గీ॥ ఇటుల మీరు చూడ నెందఱు రాజులు। గడచి చనిరో మఱి జగంబు లె
న్ని। మార్లు వెల్లిఁ గ్రుంకి మడఁగెనో మీరింద। ఁగనని పుడమి కతలు గ
ల వెతవిసి॥ 41

క॥ ఒడయలలో మును బుడమియు। విడిముడి రాఁబవయు సిరుల విడియి
డుములఁ జే। ప్పడిమగుడ దొరతనంబున్। గడిమిన్ గని వెలయు
వాఁడు గలఁడె జగానన్॥ 42

క॥ అనియడుగు పాండుకొమరుని। ఁగనుఁగొని జడదారి మిన్న గనికర
మెడఁదన్। గని యిటులను దుఃఖఁదొడఁగెన్। దని విహారిశ్చంద్రుసు
ద్దిఁదెలుఁగని వేడ్కన్॥ 43

క॥ పుడమికిఁ బాపట బొట్టై। యొడపక ముగితిని డుప్రోళ్ళ నేడిఁటఁదొలి
డై। కడలి వెలందికి నీడనఁ। బడుసరయువుదరిన యోధ్యపరఁగు జగా
నన్॥ 44

కం॥ అగడితఁగని సంరంభని: దిగి గ్రుంకున యనుచుఁదమ్మి తెగచెలికి
నిజం। బొగి నెటిఁగింపఁగఁజనెనన। ఁదగు మైనవీటికోటఁదాఁకుం
జదలున్॥ 45

తే॥ కోటప్రకరాల రతనాలగుమినగ ద్ద। గల మొసళ్ళ రలంచు మె
కరాంగఁదొలఁచఁ గ్రిందఁజాటిన చిల్వ వెలందులంది। దాల్తురి నే
ఁటికి నిదమ తలలవాని॥ 46

చ॥ అలరన గద్దనీటఁదమిహత్తికొలంబు మునుంగఁజూచి పె।
న్నలలనిగట్టు సూడలిగి మాఱొరనరానటగౌరులంతనీ।

ర్వలుచఁగఁబేల్చితొండములఁబైకెగఁజిమ్మిననీటిబొట్లుము।
లుఱ్ఱలబలెనాటవేల్పుదొరకున్ మెయిఁజిల్లులుమీఱెఁగన్నులై. 47

చ॥ పొడవయికుందనంపుఁబనిఁబొల్పగుమేడలుమిన్నుముట్టఁబో।
నెడమిఁకలేదటంచునెలయీఁగుచుసోరణగండ్లదూరియే।
గెడుతఱివంటయిండ్లఁబొగఁగెడ్పడికండెనుగాదటన్నఁబా।
లఱడలియనుంగుఁబట్టికెటుకగ్గెనునప్పెదఁజూడఁగుఱ్ఱగన్॥ 48

కం॥ కోలలువిడివడఁబుచ్చిన। నేలకువ్రాలకయపోవనేర్చినవానిన్
బోలుపఁగవచ్చునించుక। వాలాయంబచటివారువంబులకువ
డిన్॥ 49

సీ॥ మినుకులమనికినాఁదనరుకల్వలదాయ పగలుసేసెడివానితగవ
దెంత। చమవులకుమగునాఁజనునల్వతలగొట్ల మారియాతనితె
ల్విసౌరదెంత। విద్దెలమేటినావెలయువేలుపుటొజ్జ మోటొక
ప్పుడువానిమాటదెంత। నుడులనేర్పరిచిల్వయొడయండు రెండు
నాలఱలుగలాఁడతనినిక్ఱంబదెంత॥ యనుచుఁబలుకుఁదురప్వేటి
నలరునేల। వేలుపులునిండుతేజునఁగ్రాలిమొదలి। పలుకుగరువం
పుజాణలైతెలివికలిమి। వఱలినికఱంపుఁబ్రోడలైవాసికెక్కి॥ 50

సీ॥ పుడమిదాల్పులుగానిపుడమిదాల్పులుగారు వేలుపుదొరకళ్ళఱనే
లఁగూల। నెఱసరిగమిగానినెఱసరిగమిగాదు గొబలడాఁగుచు
నార్చిగొడఁగుచుండ। వాఁగుమిన్నలుగానివాఁగుమిన్నలుగారు
వడినెత్తములజాటికడలిఁగలయ। బలిమిరాగుమిగానిబలిమిరాగు
మిగాదు పడుకులగుట్టలఁబడిచెలంగ॥ ఁగడిమివిలువిద్దెచేవయుఁ
గలిగిమెలమి। మరములనుమించిపగతుఱఁదొడరిమూఁగి। పించ
మడఁచెడువారలవ్వేటనుండు। రాయసముమీఱిమెలఁగెడురాచ
వారు॥ 51

తే॥ కొలిచితొలిబిచ్చపుఁ బేల్పుఁగొంతసొమ్ము। నడిగితానొక్కరొ
క్కంపుటాడయుఁడయ్యె। ననుచుగారాజునలఁతిగనాడునచటి।
కోమటులుకల్మిగొలుచులఁగొఱలుచుండ్రు॥ 52

గీ॥ పక్కినెఱరౌతునమగులబత్తిఁగలిగి। నెగడినాఁగేటిదారిబత్తిగవె
ఱంగి। పాడిపంటలజెలఁగినైవడిమెలంగి। వఱలుదురుకాఁపులట
మిన్నవాఁకకరణి॥ 53

సీ॥ కొమ్మలోఁపూవిల్తునమ్ములోఁ చెలువంపుగుమ్మలోయపరంజిబొమ్మలో
కొక్క। ఇంతులోఁ చెలువపూబంతులోనాడెంపు దొంతులోవేల్పు
పడంతులోకొక్క। కన్నెలోవలరాచతిన్నెలోఁగ్రొమ్మించు వన్నె
లోనెత్తావిగొన్నెలోకొక్క। ప్రోడలోవలపించువాడలోవెలలేని
మేడలోపసిఁడిక్రొన్నీడలోకొక్క॥ వెలఁదులోలేకతమినింపుకో
లఁమలోకొక్క। పొలఁతులోలేకమిసిమించువలఁతులోకొక్క। య
నఁజెలంగుమరవ్యొడనలరుఁబోండ్లు॥ 54

సీ॥ తనయసంబునునంచకునుముజ్జగంబెంచ రహింబెంచనొకపంజరం
బుగాఁగ। తనలావుమగఁటిమితగరురౌతునకెల్లకానిరారాపింపు
కానగాఁగ। తనయీవిమున్నిటికినివిన్నుసఱితపైఁగొట్టిన యలనీ
టిబొట్టుగాఁగ। తనపలుక్కపలుక్కపైడలికినిబుపియొల్ల తగనిల్వని
క్కంపుజగముగాఁగ॥ పాడినేమంబులకునాటపట్టుగాఁగ। వెలసి
వెన్నునివలకన్నకొలముకడలి। నిండుజాబిల్లినైయొప్పుదకొండదనుక।
ద్రాలునేలహరిశ్చంద్రుఁడేలెఁగడిమి॥ 55

సీ॥ క్రొన్నెలనెమ్మోమువెన్నెలనగవులు తెఱగంటిబువ్వాతెఱలచ
వులు। పాపరాపిడయుఁగ ప్రఁబుబలుక్కలతీరుక్రొమ్ముల రాలుపల్లు
మరుసారు। తెలిదమ్మికన్నవవలమురికుత్తుక వేలుపుబ్రూంద్రీవ కేలు

దోయి। వెలిగొండసిబ్బెంపువలిగబ్బిగుబ్బలు చనలేటితరఁగలఁచా
లుతరులు॥ సింగపుంగౌను తెలిగారుచేయితోడలు। చుక్కలజిగిం
గుగోళ్ళుపెంపెక్కుతేని। యసమువిరిబోణిమెఱసిరాయంచన
డల। మొనసిచెఱలాడుచున్నదిమజ్జగాన॥ 56

తే॥ ముజ్జగంబులెఱుంగఁగనిజ్జగానఁదొల్లినేలినమగఁడీఁడుబల్లిదం
పు। దొరలలోనసితండెన్నఁదొంటివాఁడు। బలిమిగలవాఁడుని
క్కపుంబ్రతినవాఁడు॥ 57

క॥ అద్దొరముద్దియక్రొత్తడి। పెద్దలమిన్నయయికలిమివిరిబోణిజగా।
యుద్దియయిచంద్రమతియనఁ దద్దయుఁజెలువారుమగనిఁదవిలిన
బత్తిన్॥ 58

క॥ అయ్యెరువురకుంగలుములు। తొయ్యలికిన్బక్కరౌతుదొరకున్నన
విల్। జియ్యలలిఁబొడమినట్టుల। నొయ్యనలోహితుఁడుగలిగెనొ
యపరియగుచున్॥ 59

కం॥ తొలిదెసవజీరుకొల్వునఁ గలవేలుపుటొజ్జఁబోలి క్రాలఁగనా
క। ల్వలసూడుకొలముదొరకడ। నలరారున్సత్యకీర్తియటఁప్రె
గ్గడమై॥ 60

సీ॥ పరుసఁదనంబెన్నఁబడఁతులపాలింట్ల వెలయవేఱిమిపొలయలుక
లంచు। లేమిడిమిసిమించులేమలకొనులగాటంపుఁబెనఁగువకూట
ములను।కలఁతఱెక్కుడులోఁతుకొలఁకులమడుఁగులనెత్తమ్ములో
గిఁగొండమొత్తములను।విన్నఁదనంబనివెనుదీయుపగఱయందొట
మివాఁకలనొలయునీళ్ళఁ॥ గానిరొండెడనించుకేఁగలుగనీక। క
డిమినెఱపాడికలిమినిఁబుడమినేలెఁ। దడవువినుమానికంబునంగ
డపురాచ। చందురుండుహరిశ్చంద్రుఁడందముగను॥ 61

ఉ॥ ఒక్కెడఁబచ్చఱాల్పసిమి పొన్న పొరంగు తుఱంగలింపనొం।
డొక్కెడఁగప్పుఱాల్మిసిమి యొప్పిద మొప్పఁగ సిగ్గుసుప్పవే।
ఱొక్కెడ మూలఱాలజిగి యొద్దిక నెండలు నిండఁజేయని।
ట్లొక్కెట మిన్నమిన్నలకు నిక్కఁగఁ గ్రాలెడు నట్టికొల్వునన్॥ 62

సీ॥ ఒకచాయ విన్నాణు లౌరిమఁ బ్రాఁబలుకులఁ దేటతెల్లమిగాఁగఁ
దెలియఁబలుక। నొకయోరగు దెదాల్పు సెకవేల్పు మొదలుగాఁ
గల దెసమేలికల్ బలిసికొలువ। నొకపజ్జ ఘల్లనియుదిరిగజ్జెలు మ్రో
యఁదవిలి యచ్చరలు నట్టువలు సలుప। నొకచెంతఁ గుమిగొని యొ
లసి క్రికిఱులు గెల్పు గద్దలనెలుఁగెత్తి కరముఁ జాటఁ॥ బుడుకు మ్రాన్న
ననెత్తావు లౌలయఁగన్ను। తెమ్మెరలు వీవఁదలఁపు రాయెమ్మెగద్దె
ఁగెలు గెందమ్మి మూలఱావాలు మెఱయ। వేలుపుల ఱేఁడు వెలసెఁ
జేరోలగమున॥ 63

గీ॥ అట్టికొల్వునఁ దనరి తానచట మూఁగి। యున్నతబుసులఁ గనియిట్లు వి
న్నవించె। ముజ్జగంబులెఱింగిన యొజ్జలీరు। గానమీకెందుఁ దెలి
యనికతలుగలవె॥ 64

చ॥ కడచినవారిలోనిఫుడు గల్గినవారలలోన లేకమున్।
బొడమెడువారిలోఁ బలికి బొంకని యేలిక ముజ్జగాననే।
యెడనెగలయిండె విననింపగు పల్కుల నానతిండునా।
వుడునటవారలట్టియుఱిప్రోడ యెవండని యెంచి తోఁచమిన్॥ 65

గీ॥ వినివిననితీరు వారుఁ బైఁగనెడివారు। మగుడనానతిండను వారుమ
ఱుఁగువారుఁ। బెద్దలెఱిఁగింతురనువారుఁ బెడమొగంబు। గలుగు
వారైరి కొండఱాకొలువులోన॥ 66

గీ॥ కొందఱెఱిఁగియు నేలొకో యుండ ఱూర। కుండుటది గాదు వేల్పు

రాయొడయఁడిప్పు। డాడినది వేఱటంచెంచియవలియివలి। వా
రిగుసగుసనడుగువారైరి మఱియు॥ 67

గీ॥ తెలుప నేరక చ్యవనుండు దెసలు గాంచె। నింగిఁగనె నత్రి జమఁదగ్నినీ
ళ్ళునమలె। వామదేవుండు నేలపైవ్రాయుచుండె। శేవఁదలపో
యఁగఁడఁగె గౌండిన్యుఁడెడఁద॥ 68

సీ॥ అపుడు లేనవ్వు నననిదిండి జడదారి పలుకుఁడంచుఁ బులస్త్యుఁ బలుక
రించె। నతఁడు ముందరనున్న హరితుఁ గనుంగొనె నతఁడగస్త్యుఁడు
గలండనుచు నుడివె। నతఁడు జైమినివంక నారసి కనుగీఁటె నతఁడు భ
రద్వాజు నడుగుఁడనియె। నతఁడు మున్నరిగి కశ్యపుఁ జేరి మెయిగోఁ
కె నతఁడు కణ్వుఁడు దెల్పు ననుచుఁ జూపె॥ నిటుల జడదారులెల్లరీ
వీవటంచు। నొండొరులు దారు గన్గొనుచుండ నపుడు। గొలువు దీరిన
తెఱగంటి వలఁతిఁ గాంచి। పలికె నిట్లు వసిష్ఠుండు కలతెఱంగు॥ 69

క॥ వినుమో వేల్పువజీరా। విను కెంపుకొలంబు కడలి వెన్నెలఱేఁడై।
తనరారు హరిశ్చంద్రుం। డను దిట్టయయోధ్యకొడయఁడగుచు జగా
న్॥ 70

గీ॥ ఆతఁడీరేడు జగముల నాడి బొంక। నట్టిమన్నీఁడు వెండియుఁ గట్టిదిట్ట।
దెసల నిండిన యసముచే నెసఁగువాఁడు। నెఱిగొనంబుల ప్రోకక్రొ
న్నెనరువాఁక॥ 71

గీ॥ అనిన గాధిపట్టి గినిసి పేరుఱుమున। కట్టె సింగమార్చినట్టు చమరు।
బిట్టువడఁకఁ దవిసి దిట్ట వసిష్ఠుని। ఁగాంచి పలికె నిటులఁ గఱకునుడు
ల॥ 72

క॥ ఏలాయీ తెఱఁగు ననీ। వేలుపుదొరకొల్వునందు వినదబ్బఱల౯।
బాలసుఁడవగుచుఁ బల్కెద। వాలముగ దదొరలు నిజములాడుదుర
నుటల్॥ 73

క॥ ఈనిను త్రిలియనయముజ। వ్వనులన్ దమిఁదగిలివలపువలలకులో
నై। మనువొరలకునిజమెక్కఁడ। పనిమాలివసిష్ఠయిటులఁబలెక్కెఁ
దవేలా॥ 74

క॥ కనియున్ గానకపినియున్। వినకయ పెఱవారి కెగ్గు వెసఁ జేసిపా
రన్। గని నేలమానిక్కసతమని। పొనరారె నుపుడమి దాలుపులుని
జమరు లే॥ 75

గీ॥ కాఁచవారేడ నిజమేడ త్రాఁచులకును। మేలుగానముండు నేనీవుమి
క్కుటముగ। ఁదెలిసినట్టుల వేల్పురాదిట్టమ్రోల। ఁజిగురునకుఁ జే
వయిశుమాడిక్కఁ జెప్పెదంత॥ 76

గీ॥ పొలువతనమాఁగివినుతల్లిపుట్టినిల్లు। మేనమామకుఁ దెలియదా మే
టిరాచ। వాఁడనైనొరతనమదివట్టిదనుచు। ఁదొలఁచిపాఱుఁడయి
ననాకుఁ దెలియకున్నె॥ 77

క॥ అనవుఁడువసిష్ఠుఁడంతట। ఁగనుఁగొనియోగాధిపట్టికర్జంబునకె।
క్కనిమాటలాడఁగడఁగితి। గొనకొనునీసాజమైనగొనమదియొక
దా॥ 78

క॥ తెలిసిననదిగాపనియిట। ఁబలువురుమెచ్చంగఁదెలియఁబలుకఁగ
వలెఁగా।కలుకన్ దొలఁకన్ గలఁకన్।బలుకన్ దగవను నెతబిసిబా
గరివంమన్॥ 79

కం॥ పెఱిగితివితబునుకలిమిన్। వఱలితివలననలువసవతువాఁడవటం
చున్। మెఱసితివినెఱుకనకటా। తొఱఁగఁగలేవైతికొనకుదొసఁ
గనుకినుకన్॥ 80

గీ॥ అనుపుగాధిమాలియజ్జడదారివ। సిష్ఠుఁగాంచికనులుజేవురింప।
ఁబలికెనిటులనోరిపాడియొఱింగిన। వానిఁబోలిమిగులవదరెదిచ
ట॥ 81

క॥ ఎఱుగంగ “వట్టుగొడ్డున। కఱపులు మెండ” నఁగఁ జబాసులఁ దో
ఱుని చోటన్। గొఱలఁ దెగవ్రానియుత్తఱి। మొఱకుఁ జనంబున నుబ
లక్క మొనసితి వేలా॥ 82

క॥ నెలజోడు కొలఁపుటూడయల। కిలునొజ్జవుగాన వారికిచ్చకములనీ।
కొలువుననుడి వెదుబట్టున్। బలెఁబొగడుచు నేనెఱుంగు వారలు
గారే॥ 83

క॥ కలఁడే నిజమరియనిలో। ఁదలఁచుచు నెఱతబుసులుండఁ దఱుసలివ
గుచున్। “బిలువని పేరంటము” నాఁ। బలుకఁగనీ కేలతగవు బాసి
వసిష్ఠా॥ 84

క॥ నిన్నెవ్వరైన మిన్నగ। నెన్నియుటన్ దెలియఁ బలుకరేయని మిగు
లన్। మన్నించి నారె వేలుపు। మన్నియ కడఁదగు నెయిట్టి మాట
లువలుకన్॥ 85

గీ॥ సరె యొకప్పుడు తబిసి రాసకియకోడె। కానికింపఁగానిమ్ము పూ
నినీవు। వలికిన తెఱఁగు వెండియుఁ గొలువునందు। ఁదక్కుగలవా
రికద్దియుతంబుగాదు॥ 86

క॥ అనవుఁడు వసిష్ఠుఁడంతటఁ। గనలుచు నల గాధిపట్టిఁ గనుఁగొని యోరీ।
వినరానిరజ్జులీయెడఁ। గొనకొని పల్కెదవ దేల కొంచెతనానన్॥ 87

గీ॥ గిబ్బఱుం కెకుఁదలఁకు నేబొబ్బ మెకము। వినుమునీ యార్పులకు నేను
వెఱచువాఁడ। ఁగానుమిన్నక చెనఁటి వైకయ్యమునకు। ఁగాలు
ద్రవ్వెద వేటికి గాధిపట్టి॥ 88

ఉ॥ ఎక్కుడుకినక్క ఁబూని వెరవించుకఁగానక పోసరంబునన్।
నిక్కుచు నార్వ్యజంకుము నెనేను దలంపఁగ జాతిబొమ్మకా।
చక్కిలిగింతలీతబిసి చందురులీయెడ నేవగింపనీ।

విక్కరణిన్ బిసాళితనమేర్పడఁబ్రేలెదవేలకాఱులన్॥ 89

చ॥ గరుడునికీడెపిచ్చుకలుగానవుగాకలహెచ్చుతక్కువల్।
చొరవతనానసిగ్గువిడిపోటికవీడ్వడఁబల్కుటొక్కటే।
యరయనెఱుంగుదీవువినుమా తెలియంగఁద్రిశంకుపట్టితో।
సరియొకఈఁడువచ్చునెనిజంబునఁబాడినిముజ్జగంబులన్॥ 90

గీ॥ ఆహరిశ్చంద్రు నీవిట్టులలఁతిఁజేసి। పలికినంతనెనీకేమివచ్చెహె
చ్చు। వెండితగ్గనెయాతనిదండియసము। కొనకునినునీవెఱింగిం
చికొంటివిపుడు॥ 91

క॥ కలనైనబొంకియెఱుఁగని। వలఁతిహరిశ్చంద్రుదూఱఁబాడియెనీ
కున్। దలఁచితివో వానిఁబుడిమిన్। గలయొడయలనొకనిఁగాఁగ
గాధేయయనన్॥ 92

చ॥ ఒఱటుతనంబునన్ మిగులనుక్కివమూనిపరాకుసేసిప।
ల్లఱపులువల్కినంతనెతలంగుదురేయిటనెవ్వరైనన।
న్నెఱుఁగవెయోవసిష్ఠచదలేటిమగండునువెన్నుఁడున్గడున్।
వెఱతురుగాదెనాతబుసుపెద్దఱికంబునకంచుఁబల్కుడున్॥ 93

సీ॥ నగవులాటలుమీఱితగవులాటలకెక్కి రనవీరుపోరికిమొనసిరిపు
డు। చనుటమేలనిదండఁదనరారువిన్నాణి కెసగంగఁగనుగీఁటెరు
సియొకండు। తడయరాదిందనిజడదారియొక్కండు జింకతోలు
విదిర్చి చంకఁబెట్టె। మనకేలయిందుండననిలేయనొకకేల నూ
నెనూఁతగలాతమొక్కతబిసి॥ వచ్చెదరెమీరటంచటఁబజ్జవారిఁ।
జీరికకపాలనిడెనిరాబారియొకఁడు। పొదఁడుపొదఁడింకఁజూచి
వచ్చెదమటంచుఁ। గొందఱాగినిల్చిరటమోనపుందునీంద్రు॥ 94

సీ॥ అగుహరిశ్చంద్రుండెయౌనౌనునిజమరి కొఱలడింకెవ్వఁడంచుఁగొం
దఱందు। కనుఁడువసిష్ఠుండుగలసుద్దిఁదెలిపినఁగాడె వేరమటం

చుఁగొండఱంచు। ఎప్పుడుముక్కునఁగని యీగాఢపట్టికిఁ జెం
దఁడోరుపటంచుఁగొండఱంచు। తెఱఁగంటినోరమాట తెఱఁగెద్దిపి
రాడుకొను కెద్దిపినుఁడంచుఁగొండఱంచు॥ తేరె? తగవ్వానియిట
వీరిపోరువిర్చ్చి। సందియముమాన్ప వారంచుఁగొండఱంచు। ఁజడు
రుగాడినపిన్నాణిచదురలిటులు। నొండొరులతోడననుకొనుచుం
డిరపుడు॥ 95

రమ్ములఁబొంచిక్రొవ్విరులురాలఁగఁదీవెలవంచిపూఁమనా।
రమ్ములమించితావులపరన్ముదలించిగడించియించులన్॥ 139

ఉ॥ జాణతనాననిట్లలరుచాయలనేగుచుమ్రోలనిప్పపూఁ।
దేనెలుసోనలైకురియఁదేఁకువఁగన్గొనికోర్కెలూరఁగా।
నానుదమంచుడాసియరఁటాకులదొన్నెలఁబన్నికేల్గవన్।
బూనికరంబునమ్మదురువున్ దని వారఁగఁగ్రోలుపూనికన్॥ 140

సీ॥ సిరిప్రోడకిదియింతచేకూఱుమిన్ దానుదొట్టియుఁబలుమాఱుపుట్టి
గిట్టె। ముక్కంటికిదియింతచిక్కమిఁదానిండు మగతనంబందక
యగడుపడియె। నలువకునిదియింతగలుగమిఁదానెప్పుడొదిఁగితొ

ల్లుమకఁ డ్రైపదిరివదిరె। వాఁగతేనికిదియింతదొరకమిఁదా నెప్పు
దగిలినై చెసులునఁదగిలినాగిరె॥ మఱియుననవింటితుంటరిమంట
నఱుట। లడలితొలిచిల్వపుట్టుగ్రఁడ్డగుటలిట్టి। కడిఁదివిరి తేనెయబ్బ
మికతనఁగాదె। యనుచు నెవ్వఁడు సంబరంబుననుబొదలి॥ 141

క॥ మననోఁచునోముకలిమిఁ। గనఁగలిగితిమిందు నిట్టికడు నబ్బురమా।
ననసీరు చవులు దవులఁ। దనివిఁద్రా వెదమటంచుఁ దలిరుంబోఁ
డుల్॥ 142

క॥ దొప్పలఁదొలకాడఁగన। పుప్పంపుఁదుంపు నీరుఁబూరించిచ
వుల్। చొప్పడరఁగ్రోలిమత్తున। ముప్పిరిగొనికొంతవడికిమూరిన
తెలివిఁ॥ 143

సీ॥ చిలుకలా కావుక్రొంబలుకుల నెఱివిసంబొలికెడు మరుహుమా
మొలకలివ్వి। తేఁటులా కావు నానాటఁజక్కెర విల్తుపాటిజాటె
డు నాలబోటులివ్వి। ఇగురులా కావుబల్ పొగరులా పూనినచిగురు
డాల్దొరమంచుడగరలివ్వి। చెఱకులా కావునైనఱకులా డెడిపూ
వుఁగఱకువాల్మన్నియమెఱకలివ్వి। యనుచులాహిరివిటతంబాడు
కొనుచు। బచ్చతెక్కలపులుఁగులఁబాఱఁజేసి। తుమ్మెదలరోసితలి
రులఁదునియఁగోసి। కనులబ్రామఁచులఁగడద్రోసికదలిమఱియు॥144

చ॥ వలినెలతాలఁగ్రాలిచెలువంబగుతావులఁబ్రాలుమాలిచెం।
గొలనులనీరుఁగ్రోలిమొలగొవెలమూఁకలఁదోలిబాళినై।
నలరులఁబ్రాలితెమ్మెరలహోవళికెంతయుఁదూలిపల్లుగ్రొం।
జిలుకలకోలిసోలిమరుచిల్కలప్రాలివిరాళిఁదేలుచుఁ॥ 145

క॥ జడదారిగాధికొమరుఁడు। నుడివినతొలియానవాలునూ ల్కొ
ను నెడమా। పడఁతులుదగ్గఱిబెడఁగుఁ। దొడవులఁగైసేసికత్తి
దొట్టినజిగితోఁ॥ 146

సీ॥ నెఱిత్రేవేలు పెంజడల్ పిఱుఁదల వెన్నాడ నెఱులంటిక్రొవ్విరుల్ నె
త్తమాడ। కొలుకులనును గాటుకల రేకలడ రంగ జెళుకు వాల్చూపు
తూపులు సెలంగ। నాణికమ్ములు చెక్కుటద్దమ్ములఁ దలిర్ప నొసలముం
గురులు గ్రొమ్మిసిమి గూర్ప। వలుదగుబ్బలుకంచెలలఁ బిక్కటిలఁ జే
యఁ దోరంపుసరులు చన్దోయి రాయఁ। గ్రంమ మొలనూలు గంటలు
సందడింప। డంబుమైనందియలు మొరపంబుఁ బెంప। మేనముత్తి
గరతనమ్ముల్ జానునింప। మంపొలయ నేగుదెంచియున్మదటదో
యి॥ 147

సీ॥ చిలుకహుమాజోదుఁ జెనకు చెల్వమువానిఁ దలిరు జవ్వనము చేనల
రువాని। నలసుటామని గోమునదలింపఁగలవాని. జగమెల్లవలపిం
పఁజాలువాని। తొగవిందునిండు సోయగముమీఱినవాని దొలుకా
డుచెలువంబు కలిమివాని। రారాజుకొమరుమైరాణమించినవాని
నెనలేని తెజుచే నెనయువానిఁ। దళుకునిద్దంపుఁ జెక్కులగులుకువా
ని। మొలకలెత్తెడుచిఱునవ్వు లొలుకువాని। జానుమీఱినజిగిహరి
శ్చంద్రుఁడేని। ఁగాంచియచ్చెలులబ్రమ్మగదుర నెదుర॥ 148

ఉ॥ తమ్ములఁ దెమ్మనుంగనువి తమ్ము మొగమ్ముఁ గరమ్ముఁ బెన్నెఱుల్।
తుమ్మెదదిమ్ముపైగమిచి దొమ్మికిరమ్మను నెమ్మెలొమ్ముచిం।
దమ్ములవమ్మునిర్చి మెడదమ్మునఁ బొమ్మను గౌను జిమ్మసిం।
గమ్ములనమ్మచెల్లరొ యొడికమ్ములయిమ్మగు వీఁడు కొమ్మరో॥ 149

క॥ చక్కెరలూరుంగా వాతెఱ। చెక్కుళ్ళద్దంపురవలు చెక్కినయిక్కల్।
చక్కదనంబునవీఁడా। చక్కెరవిలు ఱేని నెక్కసక్కెంబాడుం॥ 150

క॥ అనిమది వారిరువురునా। మిను కెంపుకొలంబు రాచమేటిహరిశ్చం।
ద్రుని చెలువుఁ దలఁచి తమకం। బున నువ్విళ్ళూరఁ జేరఁ బోయి కడం
కం॥ 151

క॥ జేజేరామన్న్రఁడా। జేజేజగదిలఱ తేజిజిగిగలువజగా।బాజుల్ జె
నకుమనీఁడా। జేజేదిట్టంపుఁబెట్టు జేజేగట్టా॥ 152

క॥ నిగిడారునసముపేరిమి। తిగజగములనిండమించితివినినునీవిల్। ద
గవునఁదెగువల్ బోలిన। తగవరిలేఁడెంచరాచదావరిపుడమిన్ 153

క॥ మంటిమి గాణలమైమును। వింటిమినీకతల పెంపువిరివిగరాము।
కఱంటికోరెఱలపంటవు। కంటిమినినునేఁడుకనులకఱ వఱన
నుచున్॥ 154

సీ॥ గుబ్బకాయలుగబ్బిగుబ్బలపైరాయఁబసిఁడి వీణియలనుబాదుకొ
ల్పి। గవిసెనలెడలించికరివెలుండఁగఁగాంచినిలిపిబైసణలఁదంతు
లనుగ్రుచ్చి। సుడిగోళ్ళఁదొలుతొల్తసుతిగొల్పియాలతి సరిగమప
దనిసపారములెలయ। నెలుఁగెత్తినెమ్మిక్రొంబలుకుపెంపునతాయి
యలవడఁదీఁగెలనలవరించి। మ్రోళ్ళునన లెత్తనీరుమొయిళ్ళహత్త
నాగులెడబాఱనంచలునకిఱతాఱ। సోలిమెగములుపరఁగఁజత్రా
లుగరఁగ। తేఁడుమదిఁజొక్కఁజేడెలుపాడుటయును॥ 155

గీ॥ మాయురేయంచుతేఁడుబల్మాఱువారి। పాటలకుమెచ్చిమంతిరిఁ
బజ్జఁగాంచి। తనివిదీరఁగమేల్పసదనములిచ్చి। పసుపుమనుట
యుఁబెగ్గడవల్లెయనుచు॥ 156

క॥ బెడఁగుల్ నగలనువిలువల్। బొడవగుచీరలనుజింకపొకిఱలిఁబును
ఁగుల్। దడయకొసంగిననొల్లక। యొడయనిదెసఁగనుచువార
లొత్తిలుచూడిఱల్॥ 157

మ॥ ఇవిమాకేటికిరాచవేలుపుదొరా యీకాయుతీండ్రపువే।
సవియొండల్ బడిబిట్టుఁదూలితిమియజ్జల్ వొక్కెఱ నెమ్మోములుల్।
సొవదప్పెల్ గడుదప్పిఁజెందితిమిమాచొప్పింతపాటించిమ।
క్షువదీజంగనొసంగివెల్లగొడుగుల్ గూర్తిల్ పుముల్ బ్రోవుమీ 158

గీ॥ ఎల్లి దక్కఁగ వేఁడెఁగాక టొల్లనయ్య। కనికరమ్మున మన్నించి క్రచ్చ
ఁదీర్చి। పనుపు మింకొండొ సంగినవలమదప్పి। నీరు చేఁగాకయూ
ఱు నే నేతివలన॥ 159

చ॥ అనవిని ఱేఁడు వల్కెఁ జెలులార యెఱుంగమి నిప్పుడీరు కో।
రిన దొసఁగంగఁ గూడ నిది రిత్త తలంపుల వేల నేలనా।
లననొనరించు రాచ నెఱలావరి కయ్యది యుండుటొప్పఁగా।
వునఁదగ వెంచి యొండవడఁ బుచ్చుమ ఱొక్కటి వేఁడుఁ డిచ్చెదన్॥ 160

గీ॥ అనుడు వెలఁదులు మది నెంచి యబ్బ గాని। వీని కెమ్మోవి చక్కెర పా
నకంబుఁ। గ్రోల వెరవిది గదయంచుఁ గొనలుసాఁగు। సంతసపుఁ జే
ష్టి నా హరిశ్చంద్రుఁ గాంచి॥ 161

ఉ॥ చిచ్చెగఁ జల్లు నెండ వడ సేదల నెవ్వహి నేనిఁ దేఱఁగా।
వచ్చునొకింత ఱేఁడ నునుఁ బచ్చపులుంగువటారి వాఁడిపూ।
గచ్చులు గ్రుచ్చి మైనొరసి గాఁడఁగఁ జొచ్చెను మోవిపానకం।
బిచ్చియలంత దీఱమము నేలుమనావుడుఁ గిన్క పెంపునన్॥ 162

చ॥ అగు నెవెలంతలార మిము నర్మిలిఁ జేరువఁ దీయ డాయఁగా।
వగలు బయల్పడన్ గుసిసి వైసిక లేర్పడ మత్తుఁ గొన్నమై।
పొగరున నిట్లు ప్రల్లదపుఁ బోకలు వోవుట లింక నిండ్లకున్।
మగుడుఁడటంచుఁ బేరలుక మన్నియ వెండియు వారికిట్లనున్॥ 163

గీ॥ ఆటపాటల బయకాఱులనుచుఁ దొలుతఁ। దలఁచితి నయారెయిప్పు
డాతలఁ పుడిందెఁ। జూడమీయందు నాసోదిజాడ దోఁచు। వెడలు
డిఁక మిమ్ము మన్నించి విడుతు నిపుడు॥ 164

చ॥ నావుడు నవ్వెలందులట నవ్వులు వెన్నెలలల్కఁ గావినె।
మ్మోవులు గెంపుఁ గుల్కఁ జిగి మోములు ముద్దులు చిల్క మేనుగ్రొం।

దావులమేలుదోలఁగనుదమ్ములజంకెనలోలఁజిలఁరా।
దావరికొత్తుచేఁదళుకుదారొఁనుముల్కులనంగబెళుఁచున్॥165

సీ॥ చెవులసొమ్ములఁగొంతసవరించునెపమునఁ గ్రేఁగంటిచూపుఁలఁగీ
లుకొల్పి। యలరులముడువవేనలినొత్తుపోలికమడిసందులబెడంగు
లడరఁజూపి। నుదుటఁగస్తురిదిద్దుపదటునఁబరు వంపువలుదచన్నవ
పెంపువెలికినెఱపి। పాడములేఁజెమటార్చువడువునను బైఁటవి
సరికొంగాడలిక్రొమ్మిసిమిదెలిపి॥ నెఱతనముజగ్గుతనమునునీటుతీ
వి।సిస్తుఁజెలువంబునొసపరిచిన్నెసొబగు।హావునాణెంబుహొ
యలునొయ్యారమరువు।దోఁపనమ్మాలకన్నెలాదొరనుడాసి 166

చ॥ చిలుకపఠాణిజోదుగుఱిజికఁగఁ గ్రొవ్విరిపాఁడికోలలన్।
జలమునగాడనేయవెతసైపమిఁబూఁబొదరింద్లనీడఁగా।
గిలిఁదమినిచ్చప్రోతువనికేరుచునీమఱుఁగొందనకఁటా।
తలపవొకింతమాసిలుగెదన్ మమునివ్వగముంపఁబాడిమే॥ 167

క॥ అనదలముకరమువెడవిల్తునిదళములఁజికిఁనొవ్వఁదొడరెడుక్రొం
బూ। మొనఁదలమెమనఁగదొరపే। రొఁనుదళపున్గూర్మిఁబ్రోవఁ
గూడదెమమ్మున్॥ 168

గీ॥ కనలువలవంతడాయరాఁగనులజూడ। వింతయెల్లిదమైతిమేమేము
నీకు। వలచితముడామెవచ్చినవాలుఁగంట్ల। పాటియిట్టిదిగదయుం
చుఁబలికిమఱియు॥ 169

క॥ గులుకులుమవ్వపునగవున్। మొలకలుమఱినొండొకళ్ళమురిపెపు
ఁబలుకుల్। దొలుకాడఁగలికిదంటలు। దలఁకకయవ్వలకుమిగిలిత
ఱుసలులగుచున్॥ 170

క॥ చనువందినవహిఁ జెలులా। మనసరిమనసరియటంచుమన్నియ
ఁడాయన్। గనరాయంతరువనిలోఁ। గనరాఁచకఱేఁడు వారిఁ
గనుఁగొనివలికెన్॥ 171

క॥ మాలగొనంబులవిడువక। హాలెముఁబ్రేలెదరెయరుగుఁడరుగని
యెడమీ। నాలికలన్ జీలికలన్। వాలికచురిఁజేసిమిమ్ముఁవ్రచ్చెదన
నుచున్॥ 172

ఉ॥ మంతిరిఁగాంచిపల్కె వెలిమాదిగలై చనునీపడంతులా।
వంతయునఱ్ఱులేకగదియన్ వెరవేఁకిపిసాళిజాఁగలై।
క్రంతలకేఁకిసొమ్ములనఁగ్రమ్మఱకెంతయుమట్టుమీఱిరీ।
జంతలవేఁదొలంచుమనఁజయ్యనఁబెగ్గడడాసివారలన్॥ 173

క॥ కనుమినుదెలియకగడుసుం। దనమునదొరఁదఱియమీకుఁదగవాప
దఁడం। చనికినుకెకుఱ్ఱడుదార్పఁగఁ। దనచేచబుకునను వారిద
ట్టినవాలోన్॥ 174

క॥ కనుఁగొనియకుఱ్ఱటికముమది। ఁదనరఁగనెలజోడుకొలపుదణితన
హేజీ। బునుసత్యకీర్తిఁగారా। దనిమఱలిచిచబుకువట్టియాఁచు
చుమఱియున్॥ 175

క॥ తగవాయివ్వగనలుకన్।దగిలినమదిఁజెలులునొవ్వ దట్టింపఁగనో।
ప్రెగడమఱితెగువపగటున్। బగతురపైఁజూపుటొప్పుబల్లిదుల
కెటన్॥ 176

క॥ కఱచితివిపాడివెరవుల। మఱచితివావానినేఁడుమార్తురటంచున్।
జఱచితివాతెఱవలఁదుదఁ। బఱచితివరువున్ గలంచి పడఁతుల
నకటా॥ 177

సీ॥ ఈముద్దుగుమ్మయేపాదుకనొప్పునలఱంటుమన్నీంద్రసింగాణిబా
ణె। ఈగోలమిన్నలఱ్ఱేఁగంటిచూడ్కులు మొనదాయుపగతుర
ములుకులగమియె। ఈతీవెబోఁడులయెదనిక్కుపాలిండ్లుచొరరా
నిమాడుంబయురవుమలలె। ఈక్రాలుగంట్లపయ్యెద లమ్మివారుత్తర
ఢంబుఁజూపట్టుసిడెంబుగుమియె॥ ఈమిటారులవలపుల నెలయు
నెడలు। దాయతేలొత్తుగెల్పుచిందములెతలఁప। జేలముగుదలు
మఱిగ్రచ్చువేఁడువారు।వీరినడఁచఁగఁదగదనిప్రెగడనుడివి॥ 178
క॥ అమ్మాలెతలనవల్పుచుఁ।బొమ్మనుటయునంతతేనిపొంతకుఁగడువై।
ఢమ్మనసుజంద్రమతియ। బ్రమ్మునుదిక్కదోఁక దాసెపలికెనులుకు
చుఁ॥ 179
ఉ॥ ఎక్కడిపేఁటజింకకొదమెక్కడయీవెడమాలవాలుగం।
ట్లెక్కడచూడఁజూడనుదికెక్కుడునక్కజమయ్యెవెండియు।
చక్కఁదనంబునాలెతలచందమెకాదిదిగాధిపట్టినే।
ర్పెక్కటయొజ్జలన్ననుడినాదిఁదొలంగితిమబ్బెబన్నముల్॥ 180
గీ॥ తప్పివచ్చితిమిటకింకఁదరలుటొప్పు। ననుచుఁజెలిచంద్రమతిసె
ప్పనాలకించి। మంచిదనిప్రోలికంతటమఱలనున్న। తేనిఁగనుఁగొ
నియమ్మాలచానలపుడు॥ 181
గీ॥ పాడినీమదిఁగఁరగించియాడికోఱ్ఱ।లందనేతేరమ్మునిట్లడలఁజే
సి। కొట్టిపంచుటతగునెయీగోడునిన్ను। గట్టికుడుపకపోదుపోక
టికయనుచు॥ 182
ఉ॥ పైఁటలుజాఱజెక్కుఖులపైఁజిఱుచెమ్మటలూరవాతెఱల్।
బీటలువాఱఁగన్గవలవెల్లువనీళులుగాఱఁగ్రొంజడల్।
పాటనదక్కుజీరమురిపంబులడంకువఁదాఱనూరుపుల్।
మాటికిఁగ్రమ్ముదేరవిరిమాలియలొత్తిలఁజేరనచ్చెలుల్॥ 183

గీ॥ మలిగోడున నేడ్చుచుఁదలిసి గాఢ। పట్టి కౌఁగిఁ బ్రేముకఱ వోనిరా
జారినీమ। పసుపునను బోలిమ కటముప్పాటులందఁ। జేసెనము
ఈఁడు నెనరేఁచి గాసిపఱచి॥ 184

క॥ అనుడు జడదారి కెంగము। గినలుచు మిన్నిట్లు చేసెఁగా కట్టిడియై।
కనుఁగొనుఁడు వాని యొందిలు। లనియచ్చుల మొఱలు డాల్చె నాయ
నుకరణిన్॥ 185

సీ॥ తన వేంద్రపుం దేజుఁగను పింపమిను డిగ్గియే తెంచు పగలింటి జో
తియనఁగ। జగమెల్ల తెగముంపఁదగు వెల్లితఱఁగిన సంబరంబునఁ
బంబుజముఁ డనంగ। దిగపల్లియలఁగాల్పఁ దెగవ్రానిపగటు మై వె
లువడు సెగ కంటి వేల్పనంగ। కడలినుండఁగనోడి వెడలి మేదాలిచి
చెలరేఁగు వార్వంపుఁజిచ్చనంగ॥ గాధికొమరుండు గెరలి కన్గవలఁ
గెంపు। గమరజడ లెల్లజీరాడఁ బెదవులదర। బొమలు ముడివడ నె
మ్మేనఁ బొడమఁ జెమట। లౌడుగఱచుచు రానప్పుడడలి ఈఁడు॥ 186

క॥ తన చెలియు దానుబత్తిన్। మునుజని చాఁగిల్లి మ్రొక్కఱ మునుకొను కన
లె। కొఱనరుసి యాందొరబొమడిక। మును దన్నిన లేచి కేలు మో
డ్చుచు ఈఁడున్॥ 187

గీ॥ అయ్య మాబోఁటులొనరించు నవియు నెల్ల। తప్పు లెకరంబు మన్నిం
పఁదగును గార్తిఁ। దండ్రి యెడ సేయ బిడ్డ లేదారిఁ దొట్టి। పోవఁగ
లవారు దేవరా ప్రోచుటొప్పు॥ 188

క॥ కకఱసపుఁ గడిఁది మగరా। జైకిఱన బొమడికము సోఁకి చెందమ్ములఁ
బో। ద్రొక్కఱఁగల సీమహాజ్జలు। నొక్కఱఁగనవియకటయెంత నొచ్చె
నొయనుడున్॥ 189

శా॥ కట్టలుకఱ్ఱన్ మునిపండ్లు దీటి రుసిసింగంబంత నోరిమడిన్।
మట్టున్ మీఱికరంబు మైపొగరునన్ మత్తోండి కన్గానకే।

పట్టుంజొచ్చిమెగంబులన్నిటినిజావంబుచ్చిపోకంతటన్।
బెట్టుంగోరిననాకొమారితలఁగూపెట్టంగఁగొట్టించితే॥ 190

క॥ అడుగొకటెకామనొచ్చెడి। నొడలెల్లన్ రాచవెడఁగయొప్పింపని
నీ। యొడుపరితనమునకెంతయుఁ। గడునుడికెడునెడఁదనిన్నుఁగ
న్గొననాకున్॥ 191

క॥ తలఁపులువిసమున్ జిలుకున్।బలుకులుదీపొలుకుమడుకుపాటిల్లెడు
నీ।ములుచదనంబిటఁదెలిపితి।కలఁడేనినుఁబోలు ఠవరకాఁడిఁకఁబు
డమిన్॥ 192

చ॥ కడిఁదిమెకంబులుండుబలుకానలులేవెమనీంద్రువేఁటకున్।
దొడిబడిపోరెయేపుడిగితోరపుమోనమెసొమ్మునిమ్ముగాఁ।
దడవుగడించిమించుజడదారులమేల్తుబుసుంగలంపని।
వ్వడువునఁజొచ్చిరేతబిసిపట్లనకిట్లుమెకాలవ్రచ్చిరే॥ 193

క॥ గోలలఁగనిదూఱన్నీ। కేలాగుననాలుకాడెనెలనాగలకు। య్యా
లింపకకటచబుకులఁదూలింపఁగజేతులెట్లుతోడయ్యోనాకో॥ 194

క॥ విడిముడియొడయలుముడుతురు। కుడుతుగుకట్టుమరుకడిమిఁగ్రొ
వ్వినఁబగఱన్। బొడుతురుగాకీవడువున। నడవులజడదారులడల
నడరుమరెకటా॥ 195

చ॥ ఇదియదనంచునీమొనలుహెచ్చికుఱంగటఁబూలచెట్లువో।
విదిలిఁచియొండకడ్డముగవిప్పగుజొగులయూనుటికరలన్।
బొదలఁగలంచియండఁజిఱుబోదలఁబోలిమెలంగుజింకలన్।
గుదిపిరిఈఁడఈఁడెటులొకొల్చెడువారునునల్లకారొకో॥ 196

శా॥ ఏమీరాచయలంతినన్ననితొనీయిల్సొచ్చిపేరామితల్।
వేమాఱుందినిచందురుండవుభళీవిన్నేల్బురాఈఁడవం।

చామెకఱంగడువాయిదోయిడినినిన్నగ్గించి మేలాఁడిమై।
యామున్ వీడనియావసిష్ఠునిగనీయాలంబు నేఁగాంచెదన్॥ 197

ఉ॥ మెట్టనొకింతక్రొంబసిఁడిమిట్టదిటంబజిమ్రంగు హైసరే।
కట్టలుకన్గనుంగొనజగంబులుబిట్టునడంగు వేలుపున్।
దిట్టలుఁదిట్టలైతబిసితిట్టులబ్రుంగుదు మేమొయంచుఁగూ।
పెట్టుమరోరినాబలిమి పెంపు నెఱుంగవెకల్మిక్రొవ్వునన్॥ 198

క॥ వెంటంబొంటినసరెకద। కంటసముననంటదచ్చికంటిన్బలువే।
గంటిన్ముకఱంటిన్వడిఁ। గెంటుమఁగడుఁదమ్మికంటి గెగలివడం
కన్॥ 199

చ॥ అనమదినొచ్చియాతబిసియాఁకర మేకరణిందొలంగఁగా।
ననువనిలోఁదలంచుదొరనారసిమంతిరివలెఱనాకతం।
బునఁగదయింతలౌటననబోఁటులుడాయఁదొలంచుమన్న నే।
ఁజెనకితి నేలవారిమదిచేడ్పడుగాఁడజెదప్పివచ్చినన్॥ 200

క॥ అనినెగులఁబొగలుప్రెగ్గడ। మనికితమున్మాన్చితబిసిమదిచల్లన
పై। గనలుకొనియాడసైఁచఁడె। "మనివికిమచ్చరమె" యంచుమ
న్నెయుఁజెలియున్॥ 201

క॥ అయ్యామీరియ్యనువున। నెయ్యముపాటింపకలుకనింపునఁగనమే।
మెయ్యెడకుఁజనఁగనేర్తుము। చయ్యనమముఁబ్రోచు టొప్పుజడ
దారిదొరా॥ 202

క॥ వెసఁబూరిపోఁచఁద్రుంపఁగఁ। గసటెడలినకఱకువాలుగావలెనా
మా। నిసియలఁతులమయ్యామీ। కసినిలుతుమె వేల్పుఁదిగయుగలఁ
గియటుండన్॥ 203

గీ॥ ఎట్టిపగదారినైనఁదన్నేమమనుచుఁ। బ్రాఁపుఁగాంచిననోమెడుపా
డిఁగన్న। తబుసువివ్వాణులీరలుతనకలులము। మఱుఁగుఁజేరిన
వారముమనుపుఁడయ్య॥ 204

చ॥ అనిజడదారికాళ్ళఁబడియాడటనిబ్బరికంబుపెంపునన్।
మనుపరెయెప్పుడున్గలవుమాయెడఁదప్పులుదాపుప్రాపుగా।
ఁగనుఁగొనిమిమ్మునమ్మితిమికాపననెయ్యఁడఁబోదుమింకనో।
జ్జనమునఊఁడుగొట్టమొగసాలకుమొక్కినవంతదీఱునే॥. 205

క॥ అనితడవులేవకుండినఁ।గనుఁగొనిజడదారితాత్త్విగనికరములులోఁ।
జెనఁగొనఊనిన్లేవఁగఁ। బనిచిమెయిన్నిమిరికలఁకఁబాపుచుమ
ఱియున్॥ 206

క॥ యొడయనియడకువవిప్పన। కెడఁదన్గడుమెచ్చిమెప్పనెఱఁగిం
పకకే। న్వడికనినీవొనరించిన। కోఁడిమెలనిఁకనిందోముందో కు
డిచెడవీవే॥ 207

గీ॥ జోతలిడనెత్తుచేతులఁజూచిచూచి। కోయఁజేయాడదదిగాకకూ
డదలుక।తడవుమాకెడ్డఁగనికరంబడరనిన్నుఁ। గాచితిమనీఁడయొ
కమాటగలదుతెలుప॥ 208

క॥ ఈనాకూఁతులఁబూవున్। బోణులమరువాలుడాలుఁబోకార్చ్వజ
గా। జాణలఁబాయపుఁబలుకుం। గాణలఁజేపట్టికావఁగాఁదగు
ననుడున్॥ 209

క॥ అక్కటతగవగుకర్జము। గ్రక్కునఁబనివినియొనర్పఁగాఁదగుఁగా
కీ। వెక్కసపుఁజేఁతనూఁకొని।యొక్కరణిన్జేయుటొప్పనీరుసి
యానన్ 210

క॥ అనుచుఁదలపోసి యాగాములరసియేల। యున్నదున్నట్టు మోమో
టపోసరిల్లి। పలుకఁదగునంచు నానిరాజారిఁగాంచి। యీసడించి
సముడిని తేఁడిటులఁబలికె॥ 211

గీ॥ పాలవంటికోలంబును నేలఁగలిపి। పాటిపెంపది తోడిఁబడ నేటఁ
బుచ్చి! యంటఁగారాని యిమ్మాలయన్నదోయి। గ్రైకొనుటయె
ట్లుతగవగు నాకననుడు॥ 212

క॥ కనలినఁబాలుఁ గ్రోలరు। చనువునవిసమైనఁ బజలు చవిగొంచురటం।
చనువుగనెఱింగి యించుక। కనరెడలినయంబుఁ దెల్పఁగానిట్లని
యెన్॥ 213

క॥ కనుఁగొనుము తేఁడ తగవిం। మనఁదలుఁగ ముక్తిఁగనె మంత్రోయ
కనాపం। పునపీరిఁబెండిలిన్ గ్రై। కొనుమాసందియము మానుకొను
మావినుమా॥ 214

క॥ చెడఁగలపువారు పెక్కురు। పుడమిన్ గలరెందుఁగాని పొందలఁగ
మేలు। స్నుడి వెడువారరు దేరెుడఁ। గడువడిని చ్చెలుల వల చికనుఁ
గొనుముసమున్॥ 215

క॥ పలుమాఱుఁదగవు తగవని। పలికెదు దొరతనమె। బిస్తపాల్పఱచుఁ
మదన్। దెలియవిది మొదలనిను నే। కొలలందక యుండఁబ్రోచి
కూర్చెద నెమ్మిన్॥ 216

చ॥ తలఁపవు తొల్లి నీయనుఁగుఁ దండ్రిఁ ద్రిశంకుని బొందితోడ మి।
న్నెలవున కన్పియుంట నటు నిన్నును నాపలుకాలకించిరా।
చిలుక హుమూవటారి నన చిల్కలనందగు నీమిటారులన్।
వలచిన వేల్పుగా కలిమి పట్టునని ల్పెద తేఁడ నావుడున్॥ 217

గీ॥ ఔరవెడ్డరిమ్మైజడదారి కాని। కఱదులాడెడుముందేమి గాఁగఁగల

దొ॥ కన్నకలనేఁడుచూడఁదారాక్షణమువుట। కదనువడెనైనఁగా
నున్నదసునటంచు॥ 218

గీ॥ తబిసియిమ్మాలచేడెలఁదమినిఁదవిలి। పాడివిడికాంచు వేల్పురాపదవి
నేని। నొల్లవలసినరాకట్టిమెల్లయిదిగొ। విడుతునెప్పుడుఁదగవు
నేవిడువనను డు॥ 219

ఉ॥ తప్పకుమింకఁబలుక్కనెలదాలుపునానవజీరమాఁడెమున్।
విప్పగనేలఁగామదియువేడుకసేసెడిగానరాచపెం।
పప్పనసేసిపంచుపజలందఱెలుంగఁగనానవాలుగా।
నిప్పుడునీసికాబటువునీయెడవేగులకిచ్చినావుడున్॥ 220

క॥ భళినాకెంతటిపున్నెమొ। వెలయఁగజగములను వెల్లివిరిసినతబ
పున్। గలిమినినలువకునెనయై। యెలసెడిమీబోఁటివారికిడఁటిప్ప
గిదిన్॥ 221

గీ॥ ఐననాయుల్లమరయఁగానంటిరిట్లు। తడవురాయఱికంబుననడరి
పిసిగి। వాయమిదియంచుఁదబుసుమైవజలిమజల। దొరతనముఁజే
యనీయకొంమరెతలంప॥ 222

క॥ అనవుడు మోముననఁజిఱునగ। వెనయఁగనాగాధిపట్టియేవహరి
శ్చంద్రమనిఁగనుఁగొనినీయేతరి। తనమెంతయుఁ గానుపించెఁదద్ద
యునాకున్॥ 223

గీ॥ ఇపుడయిచ్చెదననివల్క యింతలోన। జాలనాడఁగఁజనునెముజ్జగ
ములంమ। నాడితప్పనివాఁడవీవనుచువింటి। ఁదెలిసెఁగదనేఁడురా
చయాపుల తెఱంగు॥ 224

గీ॥ వింమనకుఁబిల్చికూర్చుండఁబెట్టిపిదపఁ। బిడచపిడచకువలయునా
కుడుపటంచు। నడిగియిడలేని వెడఁగుకైవడినిఁబిసిని। తనమొదవనె
న్నివగలాడెవపురములుచ॥ 225

ఉ॥ ఈయనటంచొ లేక పలుకీయెడఁదప్పిననంచొ కెంటనే।
దో యొకమాటనోటఁబెఱఁగొప్పఁగఁజెప్పినఁబో నెడనికిఁ।
మాయు రెయిన్ని నేర్పులునుమార్పులు నేటకటన్నము న్నెయీ।
నాయితమొందియున్నదొరకారయఁగాఁదనచానయిట్లనేఁ॥ 226

చ॥ తలఁగకయిప్పుడిత్తబిసితామదిఁగోరినమాడిక్రి వేషమై।
వలమురిదారికప్పనము వాటిలమన్నెఱికంబునీపిగా,
నలవడనిమ్మిటఁ నలువయంతటివాఁడిటు చేయిఁజాఁచిరా।
కలిమికివాసనేయనిడఁగల్గుట దెంతటిపున్నె మెన్నఁగఁ॥ 227

క॥ సిరులిటఁదిరమా యొడలిది। తరతరములునిల్వ నేపదంపడి.దము
తా। మరసియొనర్చినయీపియ। తిరమగుబలిశిబులవిరివి తేగము
వినవే॥ 228

చ॥ ఇదివఱకెందఱీపుడమి నేలిరొవారెవ్వరైన వెంటఁబ।
న్నిదమున కేనిమున్ఁటి మొననిల్పఁగజాలినయంత నేల నేఁ।
చుదఁగొనిపోయి రేయసముదొట్టఁగనూనినవారిపాడియే।
కదసత్తమైజగంబునను గ్రాలెడునాఁదనలోన తేఁడటఁ॥ 229

గీ॥ ఏమినాకల్మియహాహాయియ్యంతితగవు। నాదు తెగువకు నెంతయుఁ
బ్రోదిసేసె। నిట్టియిల్లాండ్రఁజేపట్టినట్టివార। లెట్టిపున్నెంబు లేని
రాఁబట్టుటగుదె॥ 230

క॥ లలిఁదానొనర్చు సేఁతకు। నలరుచుఁబెఱతలఁపుమానియందలితగ
వుఁ। దిలకించి మెలఁగనేర్చిన। వెలఁదుకగదవానిపాలివేలుపుప
డమిఁ॥ 231

క॥ అనియిట్లుపలు తెఱంగులఁ। దన చెలిఁజంద్రమతిమెచ్చితబిసినినీపిఁ
దనుపనటఁబసిఁడిబిందెలఁ। దొనకఁగఁదేఁబంచి నీళ్ళుము నెదారి
వెసఁ॥ 232

ఉ॥ తానుఁబడంతియున్ దబుసుదావరిగాధికొమారుహజ్జలన్।
బూనిక నీటిచేఁగడిగిపొంగెడుబత్తిఁదమంత నెత్తిపై।
నానెఱిసేరుఁజల్లుకొనియబ్బెఁగదాపొలివోనిబాగెమం।
చూనినవేడ్కలచ్చిదొరకొప్పనమంచునొసంగిరేల్పడిన్॥ 233

గీ॥ అపుడుకురిసిరితెలుగంటులలరుసోన। లచ్చరలునట్టువలుసల్పిరా
కసంపు। సీమఁబలుకులవెలఁదివసిష్ఠువట్టు। గెలుచుననివల్కె జగ
ములుదెలివినెసఁగె॥ 234

శా॥ ఆపైగాధికొమారుఁడేలుబడిఁజెల్వారంగఁదాఁగైకొనన్।
రేపేతెంచెదనంచుదీవెనలవారిన్ దన్పిపుత్తెంచన।
త్రోఁపున్ వెల్వడిపెగ్గడల్ మొనలుఁదోఁదోఁగొల్చివెన్నంటతేఁ।
డేపారన్ గొడుకున్ మడంతియునురానేగెన్ వెసన్ బ్రోలికిన్ 235

క॥ అనిమార్కండేయుఁడుచ। కర్ణనిమాటలవిన్నమానికపుమనుమని
కిన్। విని దినవవ్వలికతయున్। వినిపింపుమటంచుఁదన్నువేవేఁడు
టయున్॥ 236

శా॥ అందంపుందెలిరంగులీరవళ్ళిచే నామింకితోల్వేలుపుల్।
ప్రమందంగొందలమొందిపిన్దైరవరుల్ రాణింపఁగాసంతసం।
బందంజేయఁగఁజాలిముజ్జగముఁజెన్నారన్నెఱాపాడిమే।
ల్జెందింపంగవలంతియౌవలమురింజేఁదాల్చుపెన్వేలుపా॥ 237

క॥ అలపిన్ననాఁడెసోఁకున్। నెలఁతుకఁబోరిగొన్నకవుడునెఱప్రేమి
న్నా। ఎలపొన్నగున్నప్రేతల। వలువలనిడికన్నడించివలచినయ
న్నా॥ 238

మత్తకోకిల॥ పాలసంద్రపునెప్పరీజిగిపైఁడిపుట్టపుఁజోష్పరీ। క్రాలు
బాములతకర్రియనిగండుఁజూపినయుకర్రీ। యాలదూడలకా

పరిబహువైనగుబ్బలిమోవరి। యేలఁగాఁగలలావరి మఱివినేచుక్కో
ఱేఁలయీావరి॥ 239

గద్య॥ ఇదిశ్రీసిలకంఠేశ్వరాభిధపరమేశ్వరవర ప్రసాదసంభూత సకలకలాకుశలకులాలకులపారావారకళానిధిమండల మండనాయమానోర్వీమండలాఖండసత్కీర్తివిభవమండిత గుండయశ్రేష్ఠినామార్యకులసంజాత శ్రీమద్వైష్ణవసిద్ధాంతోద్ధారకాద్దంకి తిరుమలతాతాచార్యవర్యశిష్యప్రశిష్యపట్టివేళ్ళగోత్రోద్భవ అయ్యనకోటతిరుమల శ్రేష్ఠితనూభవ ఆంగ్లేయభైషజ్యకర్మచాతురీధౌరేయసరస కవితానికాయవిద్వజ్జనవిధేయపార్థసారథి శ్రేష్ఠినామధేయప్రణీతంబైన శుద్ధాంధ్రనిర్వచనకావ్యంబునుసత్యవిజయనామాంకితంబుననగుహరిశ్చంద్రోపాఖ్యానంబునందు ద్వితీయాశ్వాసము॥

శ్రీ

—*తృతీయాశ్వాసము*—

క॥ సిరులీనెడు శ్రీకంటన్। గరమరయుచు జన్నిగట్టుక లుముల కోరిన్।
బరిమార్చి సంతుఁ గనను। త్తరవేఁకటిఁ గాచి గొంతిఁ దనిపిన వే
ల్పా॥ 1

క॥ వినువాఁక యలలరవళికిఁ। బనుపడు క్రొన్నెలుఁగు నుడుల పన్నిక వె
లయన్। వినిచె మృకండుని కొడుకి। య్యనువున నా గొంతిచూలి కవ్వ
లికతయున్॥ 2

గీ॥ మఱు నాఁడు వడుగుగమి తన। కుఱుఁగటఁ దోలి నుడులఁ జెప్పుకొను
చునురానె। త్తెఱఁగున నేనిన్ దొరద। బ్బుఱఁ జేయఁగ దఱిసె గాధి
పట్టి యయోధ్యన్॥ 3

సీ॥ కలువపూఁ బొగలంగఁ జిలువ ఱేఁడు దలంగఁ దాఁకు కోటల కగడ్తలకు
నలరి। తావి నింపున నమ్మాలు తీవి పెంపున నగ్గాలు నలరు దోఁటలకుఁ
జేఁటులకు మెచ్చి। బలిమి దాఁపురమైన కలిమి కాఁపురమైన మొనల
[illegible]టివిప్పునకుఁ బొగడి। మిన్ను ప్రోల్మోఁగిఁ జేరు పొలు నుండాల్నిగి
గేపు నలవరి నవరుల కరిదిఁ జెంది। చట్టుబురుజులపైని దంచనలఁ
జూచి। సన్నమన్నెల దేరిజ చాలుఁ గాంచి। వెడఁద సజ్జారములను
మందడుల నరసి। దొరను డాయంగఁ బెక్కు లోవరులఁ గడచి॥ 4

ఉ॥ ఈ—డిదలను దెచ్చి చూడ ముందరఁ బెట్టి వైకె మోడ్పు చేనరిగా పులుం
వైకానుకలతోడఁ గదిసి కొల్వున ఱేలు నడికట్టున నొకింత మొడ

మెలంగ। చొచ్చికొల్చుమునీంద్రఁజూపియాయాపిలా తులమన్నె
లనుచుమంతురులువలుక।అదనౌనౌకాదొకోయనుచుహజారంబు
నొద్దఁగొండటువజీర్లొదిఁగియుండ। చమురుడెబ్బదిరెండుకర్ణంపు
వారు। గొలువఁగట్టికలెచ్చరికలనుదెలుప। గాధికొమరునిరాకఁ
జక్కటిగవేచి। యొగిహరిశ్చంద్రుఁడోలగంబుండనంత॥ 5

క॥ జడదారివచ్చుటాలోఁ। బొడగనియడఁకువయుబత్తిపొనరఁగఁదా
ము। స్వాడినేగిమ్రొక్కలిడివే। ల్పుడుగావించుటయుగాధిబొట్టి
యవేడ్కన్॥ 6

క॥ రావేల్పువేల్పుమేలగుఁ। గావుతఁగొదలేనియసముఁగల్మియుఁగలు
గున్। గావుతఁగోరికలలరుం। గావుతనని గెల్పుగల్గుఁగావుతనీ
కున్॥ 7

మ॥ అనిదీవించివజీరనీపలుకు మెప్పొమాడిక్కరాకల్మిగొ।
బ్బునవాకీమొడనొప్పగించియిఁకనీప్రోల్బాసియుండెంమనేన్।
మనఁగన్నిల్వకపట్టినాలిఁగొనిపొమ్మాయన్నతేఁడప్పుకొ।
ల్పునగ్రాల్మన్నెలమంతులన్గనిమదిన్బొల్పొప్పఁదానిట్లనున్॥ 8

చ॥ వినుఁడువజీరులారనెఱపెగ్గడలారమునీంద్రులారవే।
డ్కనుమును వేఁటకైయరుగఁగానటనేల్బడినెల్లఁదేగమై।
యొనయఁగరంబుఁబలుక్కబడినిజ్జడదారికిదారవోసియొ।
ప్పనమొనరింతునేఁడిదిగొపాడిఁగనుంగొనుఁడంచుఁదానటన్॥ 9

సీ॥ బండారమిదివచ్చుబడిలెక్కలివివాలు సాలులీయవికణజంబులి
వ్వి। ఇవ్విపాగాలివ్వియేనుంగులివితేరు లివిపల్లకీచాలులివ్వినగ
లు। మొనలివ్విసెలలివ్విదొనలివ్విసతదీవి వజ్జీరులంపుపావడము
లివ్వి। వేల్పుటెంకలనేలవేల్పులకట్టుబళ్ళెఱఁగించు కడితంబులి

ప్పాయనుచు। నన్నియునునొప్పగించిముందరసిపీరు। వెరవరులు
దళవాయులుప్రేగడలంచు। నానిరాబారిమేటిరాజేనికెఱుక। ప
ఱచిమొల్లరఁగనుఁగొనిపలికెనిట్లు॥ 10

గీ॥ పీరిపనుపునబత్తినైమీరలుంట। బత్తిముత్తులరెంటికిఁబ్రోపుఁబ్రా
పు। వెరవరులుమీరెఱుంగనిసరవిగలదె। పోయివచ్చెదననవంతఁ
బొరలివారు॥ 11

గీ॥ క్రోలుబెబ్బులిబారికిఁగొదమలేళ్ళఁ।బంచువగమమ్మునీనిరాబారిదొ
రకు। నప్పగించెనెదొరకటాయనుఁగుఁదల్లి। యండబాసినపిల్లల
మగుదుమింక॥ 12

క॥ పలాయీజడదారికిఁ। బ్రోలేలెడుగొడవమొన్నమొన్నటిదనుకీ।
నేలంటా నేలఁడెమది। మాలెనొతనకిప్పుడగులుమరులాకొముది
మిన్॥ 13

గీ॥ కావివలువలాబూదియొకక్కపాలా। జోగిపట్టెమొలాతంబొసా
బగుజడలా। పులికళాసంబొరుదురాకప్రోవొతబమొ। కాకతన
కేలరాచటికంబుగొడవ॥ 14

చ॥ అనితమలోఁదలంచుకొనుచంగదనేలికఁగాంచియయ్యవో।
క.న లెతబంబుగాఁగడనఁగాంచినయీరుసినోలగింపనె।
ట్లనువగునింతకింకఁదమయజ్జలప్రాపెడబాయుటెట్లుమ।
మ్మును వెను వెంటఁదోడుకొనిపొమ్మనతేఁడుగరంబునవ్వుచున్॥ 15

మ॥ తగవామీకిటువలెన్నేఁబుడుకుచందంబొప్పరాలచ్చిఁజూ।
డఁగనొప్పించితినింకనాకిచటనుండన్ రామిఁబోఁజెల్లుఁజ।
ల్లగమీరెప్పటియట్లమేల్బదిమిగ్రాలన్ నిల్వుఁడీజోగిమె।
ప్పగమన్నించెడుబల్మికల్మితెవపెంపున్ గల్గమీకెప్పుడున్॥ 16

గీ॥ అంతలో ఱేఁడుప్రోల్పాయుననెడివార్త। వాడవాడలఁబీడులనాడు
లంప। వాఁగొటయుఁబెంచునందంపువారుమూఁగి। కటకటంబడి
ఱేనిచక్కికిఁదలంచి॥ 17

చ॥ నడవడిగల్గువాఁడునుడినాఁటెముఁదప్పనివాఁడునాయముల్।
విడువనివాఁడుఁగ్రొన్ననరువెల్గువయుల్లమువాఁడురూపునన్।
బెడఁగగువాఁడుఱేఁడహహబీదలపాలిటివాఁడునేఁడయో।
కడువడిఁగానకేఁగునఁటకన్గొనివచ్చెదమంచునాపజల్॥ 18

గీ॥ ఇసుకఁజల్లినరాలకయెందుఁగ్రిక్కి। ఱించుగుములైహరిశ్చంద్ర
గాంచమొనసి। మందిసందడిత్రోపుళ్ళముంపమించి। కొండజా
గిడాసిడెందంపుఁగొందలమున॥ 19

చ॥ అడుగులవ్రాలిఱేఁడమమునకిట్టికంబుననేఁటిదాఁకనే।
గొడవలుఁజెందనీకతమకూరిమిబిడ్డలచందమొప్పఁబ్రే।
ముడిఁగనిపెంచిప్రోచితిరిపోయెదరేమముడించినేఁడయో।
పడుకులఁదొట్టకానలకుబాపురెమాతెఱఁగేమనందగున్॥ 20

క॥ అనుడుహరిశ్చంద్రుఁడుతగు। ననువులనూఱార్చివారిననిచినిరా
బా। రినిగదిసితనదుకొమతో। డనుకొమరునితోడప్రమొక్కిడన్గ
డుఁగనుకన్॥ 21

మ॥ భళిరాపున్నెఱికంబునెల్లవిడికువ్వాదంబునైనందుపా।
స్ములునైసేఁతనెపంబునన్గొనివడిన్బోఁజూచితేయంచుఁజె।
ట్టలవానిన్గొనికట్టుఁబుట్టములతోడన్బంపఱేఁడేగుచో।
సెలవావచ్చెదనంచునన్నెలకటన్జెప్పన్వెతన్వారలున్॥ 22

గీ॥ కడిఁదిరాప్రోవుఁగడవఁగానడచివాఁగు। దొనలఁబూసియొక్లొగు
దోయనినవిన్వు। కడిఁదిరాప్రోవుఁగడవఁగానడచివాఁగు। దొనలఁ
బూనుటెకదపాడితనకటంచు॥ 23

గీ॥ వెరవుపలుకులదొరవారిపీడుకొంచుఁ। దలపోలంబంటిచనెడురా
వలఁతిఁగాంచి। పసుకుచునుగంటుఁబోఁగొట్టుకొనినవానిఁ। పగిదిఁ
దత్తఱమునగాధిపట్టియపుడు॥ 24

సీ॥ పులికళ్ళాసపువల్వ మొలనూడిడిగజాఱఁ జెమటమైమైబూదిచెమ్మ
గిల్ల। తఱులపైఁ జెలిజన్నిదములు చిందులుద్రొక్కఁ జేఁదూసిలా
తాపుఁజివ్వచిక్కఁ। జంకిటఁగ్రైపాలసారెకుట్టులూఁగ మోఁగ
వాగలనజ్జలొత్తిగిల్లఁ। గేలజారినీళ్ళుగ్రేఁటునఁదొనుకాడ వీడికెం
జడలుజీరాడనేల। నోటఁబ్రామినుఱుతుది మేటిమాటమఱచి। పరు
గిడుచునాహరిశ్చంద్రుఁడరుగుత్రోవ। కడ్డపడియొంబిగాదినాకల్ల
నాఁడు। జన్మమునకిడ్డసొమ్మిక చనఁగఁజనునె॥ 25

గీ॥ పనొకప్పుడుమఱచిన నెఱుకపఱచి। సొత్తునీవలెఁగాకిట్లుచొరవచే
సి। యొరులముల్లెలముంచుటపరువెనీకు। నంమలోఁబొఱువానిద
య్యాదితలంప॥ 26

గీ॥ పాలఁబడలిఁజిచ్చువొడమినపగిదినీవు। దచ్చికడలనుగీరితిపెచ్చు
గాంచి। పొసరుతొవసూడుకొలమునఁబుట్టితిపుడు। పాడిఁగూల్చ
గఁగడునగుబాటువొడమ॥ 27

క॥ వినవాపాఱునిసొత్తుగ్ఘ। గొనఁజూచుటత్రాఁచుచెల్మిఁగోరుటెఱం
గౌ। ననఁగగిలుబాడనదిసం। పునునినునీకొలముమొదలుముట్టవి
సంబై॥ 28

చ॥ అనుడువలంతియేలుబడినంతయునిచ్చితినంతఁబోకకో।
రినమెయిసొమ్ములుం దగవు రెక్కొఱనఁబెట్టితినింకమీ రెఱుం।
గని తెఱఁగొప్ప నెయ్యెడ మెఁగ్రైకొనఁగల్గితినింతలోననైఁ।
దనరెడికట్టుఁబుట్టములుదక్కఁ మఱేమియు లేదు నాకడన్॥ 29

మ॥ మును నేనింతకు నాఁడు జన్నమునకై పోలంగ నీకొన్న సొ
మ్మునరన్ మీకిపుడిడ్డ రాపదవిలో నొప్పించితిన్ గాదె ప్రో
దినినన్నింకయుజన్నపున్నెలగ వేఁడెన్నన్న నెంచుండితె
త్తునిరా బారివలంతిమమ్మునికఁదో ద్రోఁగూర్మివీడొఱల్పుఁడీ॥ 30

ఉ॥ నావుడుఁగాలుద్రొకుఱవడునాగువుబాగునజోగిరేఁగియా।
రావెనుదీయకీవుతొలినచ్చినసొమ్మెగవేయుపూనిఱఁగా।
దేవెరవెంచి నేఁడిడినయేల్బడినయ్యదిసైతమిచ్చితం।
చావటిలంగబేరజములాడఁదొడంగితివంతకంతకున్॥ 31

ఉ॥ ఇంతకువేల్మికై పసిఁడినీకొనలేదనియొకఱమాటయొ।
కిఱంతబయల్పడన్ దెలుపనేగనెనాకిటవాదులాడఁగాఁ।
బంతమెయిప్పుడేనివెడపలుఱలనోసరిపైకమిత్తునం।
చెంతయుఁదోల్తఁబలఱననియేర్పడఁజెప్పుముపోదునావుడున్ 32

చ॥ పలికినపలుఱఁదప్పమనెబ్రాఁతిగఁగల్గినపాడిచందమున్।
దెలిపితిఁగాకయింతటికిఁదేఁకువనాయమటంచుమీమదిన్।
దలఁపిడినాఁటిరోనడుగఁదప్పకముప్పదినాళ్ళలోనని।
చ్చలముగఁబ్రొద్దునున్నెలయుసాకిరులైకననప్పగించెదన్॥ 33

గీ॥ గడువువాయకతలనుదాకట్టుఁబెట్టి। యైనసొమ్మిత్తునటులనీవైతినే
ని। చేవలంతిగనేనునాచెలియుమీకుఁ। దక్కఱతిమివిల్వఁగనుఁడేల
పెకుఱలనుడు॥ 34

మ॥ గడువీవాడినయట్లియిచ్చితినిపైకంబందనీవెంటనె।
కఱడనాకొఁదిరుగంగనింకవినుమాకైకోలురాణింపనా।
వడుగండొకఱనివెంటఁబుత్తునని క్రేవన్ గ్రాలునతుత్రకున్।
దుడుకున్ బలఱరిఁబిల్చిమున్ రవడిపద్దున్ దెల్పితా వెండియున్॥35

క॥ ఎడమిఁక నొకనెలగలవాఁడ। యఁడుతప్పక పైకమిచ్చెనా సరెయా
పైఁ। దడవొనరించినతననుడి। బడిఁదనుఁదనపడఁతివిలిచి పడయు
ముపసిఁడిన్॥ 36

చ॥ అనిమిషజిమేకతంబెనయ నావడుగున్ దరిఢాయఁజీరి పీ।
నినిగనుఁగొంటినీవిపుడు నెయ్యమిమై వెనువెంటనంటిదం।
దనఁబచరించి తాఁబలుకుఁదప్పు తెఱంగొనగూర్చి రమ్ముపో।
మ్మని సెలవిచ్చి యవ్వడువునాము నెదారికిఁజూపి ప్రేముడిన్॥ 37

క॥ వీఁడెపుడుఁద్రోవనడచిన। వాఁడింతకుఁగాఁడు వెంటఁబని పెదనీ
వె। వ్వాడికినాఁకలిదప్పుల। పోఁడిమిగు రైతెఁగిమనచిపుచ్చెదొ
వీనిన్॥ 38

క॥ అనిమఱియు నెంతొజాలిన్। గనిన తెఱంగపుడు దోఁపఁగానట ఈ
నిన్। గనుఁగొని యితమెఱిఁగించెడి। యనువున నెనరుట్టిపడఁగ న
నెనీకరణిన్॥ 39

ఉ॥ ఈవిటువట్టివంతవడ నేలవటారముఁబాయ నేలయ।
ప్పీవగఁదెచ్చి పెట్టికొన నేల వెలార్పఁగ నేల ప్రోలమో।
పూవిలుకాని చేయుదిరి బొమ్మలఁగొమ్మలనాకొమార్తెలన్।
వావిరిఁద్రోయకీవు చెయివట్టిన నీకిటఁగల్గినింప నే॥ 40

మ॥ సరెనీకిచ్చెయొకష్టవారిపయి వాసిన్ లేనిచోఁబోని ప్రో।
ల్సిరులేలా తెగబెట్టెదింతటికిఁగాసిల్లంగనాకేలమా।
టరహిన్ మన్నెమునిత్తునంటినని తేటన్ జెప్పమున్నట్లు రా।
చరికంబందఁగనిప్పుడిత్తుననొజన్ ఈఁడుదానవ్వుచున్॥ 41

చ॥ దొరతనమూడినన్ బదవిద్రుంగినఁగానని కానలందినన్।
వరఁకులు పైపయిన్ బెరవిర్వాలిననంజెలితోడు వాసినన్।

బరువడిగూలినఁ గొమరుఁబట్టఁదొలంగిననింతకేయొడల్ ।
దొరలఁగనున్ననాయసముదూలినదబ్బఱలాడనెన్నఁడేఁ॥ 42

క॥ నాపుడుగాధికొమారుం। డావినుకెంపుఁగొలంపుటరుసుదిటం
పుఁ। డావలముఁగూర్చియొంతేఁ। దావెఱఁగంచుచును బ్రతినవ
ప్పెడినొకో॥ 43

ఉ॥ బాపురెయంచుముక్కుపయిఁబాయకవ్రేలిడియూరమేనుదా।
దాపుగనెల్లరాదొరలఁదప్పకకాంచితిముజ్జగాననేం।
దీపదిలంపుఁబట్టుఁగలమేలికఁగన్గొననైనవీనిఁబె।
ట్లేఁపులబెట్టికానినిజమేర్పడనారయరాదటంచుఁదాఁ॥ 44

గీ॥ వెసహర్చింద్రువీఁడొకొల్పివీడుపొచ్చి। సరవినెఱపాడిదొరతనంబ
రయనచటవెరవరులనిల్పిప్రోలుఁదావెడలితనము। పట్టునెకొల్ప
ఊనివెంబడిమొఱంగి॥ 45

సీ॥ బిట్టెండగాయవేవెల్గుఁగట్టడజేసి వడగొట్టగాడ్పుదేవరనుబంపి।
యడవినేర్చఁగఁగిత్తియొడయనినెసవెట్టి రక్కసీంద్రునుగంటఁజి
క్కగదిమి।చొరరానిదట్టమావిరివికొనలఁదీర్చి గండుమెకాలంచు
గ్రాలనెఱపి। తఱచునయ్యయ్యెడఁజఱులుండవెరవెంచిమినుము
ట్టఁగలగట్లనినుమడించి॥ మడుగుదొరవులఁద్రాగనీర్పుడిసెఁడేని। లే
కయొండించియూఁకటిలివనలంగ। మెసవఁగాఁగాయపండులవిస
మొనర్చి। యొన్నిగలవొవెతల్ త్రోవనన్నివన్ని॥ 46

గీ॥ పలిమైనిట్టుదెసలెనయించితబిసి। గఱువవెన్నాడుటయుఊఁడుద
అలనీని। దండిదిటమొందికార్పట్టుఁదఱియఁజొచ్చి। పిఱుఁదఁజ
నుచంద్రమతిపంతముఱపఁదలఁచి॥ 47

సీ॥ కడిమిరావులుదండనడరనుంటిమి కానఁగడిమిరావులుదండనడ
రఁగలిగె। నెత్తమ్ములదలిర్ప నేర్పియుంటిమి కాన నెత్తమ్ములఁదలిర్ప
నేర్పుగలిగె। వేగులుగనుసన్న వెలయనుంటిమి కాన, వేఁగులుగను
సన్న వెలయఁగలిగె। లేఁకలుదరిఁ గ్రాలవీఁకనుంటిమి కాన లేకలుద
రిఁ గ్రాలవీకగలిగెఁ॥ గంటెపైదలిమన్నెఱికంబుపదవిఁ। దోలఁ
గివచ్చియునయ్యదిగలిగెమగుడ। ననుచు నేరుపుఁబలుకులననుఁగు
ఁజెలియ। నడజడిదోలంగనడజడినుడిపిమఱియు॥ 48

సీ॥ తోడుగులూరఁదోలంగి వెడలివచ్చియు నిండుఁదొడుగులుమగుడఁ
గన్పడఁగనయ్యె। నెక్కుడుమావుల నెడసిరాఁగల్గియు నెక్కుడు
మావులియ్యెడనుదోఁచె। పడగదారులనాఁడువాసియే తెంచియుఁ
బడగదారుల నేఁడు ప్రబలుటయ్యె। చిఱుతఁగానక పెద్దతఱికొకఱ
రునిఁగంటిమిందెన్నిచిఱుతలోయెన్నయ్యె। రాఁగలుగు మేలుకీళ్ళ
వ్వివోఁగడంక। నోహటించినఁబోవు నేమో నెలంత। యనుచునద
నునకగు నేర్పుటరువు లెఱిఁగి। పలుకుచటఁ బ్రోవబడలికఁదోలఁచి
ముంచ॥ 49

క॥ వేఁగుచునడవిన్ వేసఁగిఁ। గ్రాఁగుచుబిట్టెండ సెగలఁగార్పొదల
దరిన్। లోఁగుచువీఁగుచు నేగుచు। మ్రాఁగుచుసాగుచుఁగరంబు
మ్రాలుచు నెదుటన్॥ 50

క॥ మ్రోఁగుచునోరసెడి వెదురుల। నాఁగుచునడజడినిఁగాల్వ లగు
మైచెమటన్। దోఁగుచుఁదొట్టిన వెతలన్। దూఁగుచు వెనుజిక్కు
ననుఁగుఁదొయ్యలిఁగనుచున్॥ 51

సీ॥ కొడుకు నాచేఁ దెమ్ము పడుకులీ చేరమ్మనడు కాన బడలి తేనాతిమిన్న
చఱియలియ్యెడఁగొండ నెఱియలయ్యెడదండదఱియబిట్టలసి తేత

లిరుఁబోఁడి। నలుగులియ్యవిజంకకలుగులయ్యె వికొంకకలుగ్గుల
మొందితేయనుఁగుఁజెలియ। కలుగుచాలెంచునుబలుగుతాలించు
ననలుగుడందితెత్రోవనడచిమగువ। యనుచుఁగ్రైదండనొసఁగుచు
నంతకంత। కువిదబాములఁగనిస్సైఁపకుబికిపొంగి। పొరలిపలుమా
ఱువిడివెల్లి విరిసితెరలు। తెరలగుచువచ్చు వగపునఁదెఱవఁ
గాంచి॥ 52

సీ॥ చలువరాఱా నేలఁజనఁదలంగెడినీకుగరువుగట్టులమెట్టియరుగవల
సె। తలిరుఁబూసెజ్జమైగలఁగఁగూరుచు నీకు నెండఁబండలపైఁబ
రుండవలసె। చిలుకపలుకులకింతతలఁకియులేకుడు నీకుఁబులుల
రొప్పులనుబాటిలఁగవలసె। ననదీఁగెమైగంమనవిపీఁగిచనునీకుబ
లుకాఱుపొదలగామెలఁగవలసె।యెండకన్నునువానకన్నెఱుఁగ
నట్టి। నీకునివ్వేర్చునెరగలినిగుడుసెగల। వ్రంతలందఁగవలసెఁ
గాఁవాలుఁగంటి। కటకటాయేమితొలిజన్నిగట్టువ్రాఁత॥ 53

సీ॥ ఉడుకాఱనట్టియీపడఁకులోయలునీకునలరుటోవరులయ్యెనానె
లంత। గాండ్రించుపులులుసింగంబులియ్యవినీకువరవుడులయ్యెనే
పాలుఁగంటి। తినవిసంబైనయీగెనుసుముంపలునీకు నెఱయోగి
రంబయ్యెనేవెలంది। అడుగఁటువాఁగులయడుసునీరిదినీకుఁబాన
కంబయ్యెనేపడఁతిమిన్న॥కనలుకార్చిచ్చునుసికప్పుకప్పుబూది।కల
పమయ్యెనెనీకుఁగ్రాల్గంటినేఁడు। నిన్నుఁగన్గొనుకొలఁదికినెగులఁ
బొగిలి। యెరియుచున్నదిమదితగవెద్దియనుడు॥ 54

గీ॥ అన్నియెఱిఁగియుమీరిటులలయనేల। వసములేమేలుకీళ్ళవ్వివచ్చు
ఁబోవు। కొన్నినాళ్ళెంచువెన్నెలకొన్నినాళ్ళు। చీఁకటిగదాసతం
బయిచెలఁగుబెద్ది॥ 55

గీ॥ కలిమికుబ్బక లేమికిఁ గలఁకవడక। యొలమిఁ బొంగక యిడుమలఁద
లఁగ కెప్పు। డొక్క పోలికనైఁదఱి నొనరఁబుచ్చు। నెఱుక గలవా
రిచందమై యొనఁగుఁగాదె॥ 56

మ॥ కలనాఁడెల్లర లర్చి దీమస మెదన్ గాన్పింపఁగా నేర్తురా।
వలసీ ప్రంబునఁ దాల్మి నోపుదురు చేవన్ మీఱి విన్నాణులో।
యలఁతన్ బొందుకొలందికిన్ నిలుతు రొయ్యన్ గాన వేల్పిట్లు చి।
క్కులఁ గారించెడు నొండుగామమన యుక్కున్ డెక్కుఁ దానారయన్ 57

క॥ అనిపలు వితములనితములఁ। దనబడలిక దోఁపనీనితగవున నవలా
పెనిమిటి కెఱిఁగించుచుమును। జనిచని యోలాకు హెచ్చ సరవిన్
గానన్॥ 58

సీ॥ ఎడనెడ నిలచి చొప్పడర నొత్తిన వాలుతుఱుము రెన్నలఁ దొట్టియఱు
తద్వాల। ముండ్లీఁగి పాదరిండ్లమును కొనియేగు చోఁదొడగఱలను సే
లలొడిసికొనఁగ। బిట్టెండ తాఁకుమైఁ బెటిలుమైదీవియఁ జినుకు
పూసలమాడ్కిఁ జెమటలొడియ। తన పెన్మిటి యలంతఁగని సుందఁ
గానోడు కన్నీటి సెలలు చన్గట్ల జాఱ॥ కాళ్ళు దడబడ నిట్టూర్పు గడలు
కొనఁగ। మోము వసివాళ్ళు వాఱఁగ వ్యామిబ్రమల। కొడుకు సంది
టనిడుకొని నడవలేక। నడచిచను చంద్రమతిఁ గాంచి వడుగఁడ।
పుడు॥ 59

గీ॥ ఇది గదా వీరినలయింపనదనటంచు। విన్నఁదనమున లేనినై వెతఁగ
లంగి। సోలి మ్రాలుచునందందఁ బూలిదీలి। దారినడచుచుఁ గల్లవి
తాకుఁదవిలి॥ 60

క॥ పడికొంతతడికిఁ దేఱిన। వడువునఁ గాన్పించి రాచవలఁతి మొగం
బున్। బొడగని తేఁడా యుసుఱులు। గడువడిఁ జననున్న వేమిగా
నున్నదొకో॥ 61

క॥ బిట్టలజడిఁ దోరితినిఁక। గట్టిగమాటాడనోపఁగటకటననీ్న। నట్టడివి
పాలుగన్మని। కట్టడిఁ దొలిజన్నిగట్టుగావించెనొకో॥ 62

క॥ జడలికపెంపునముందొక। యడుగేసియునడవనోప నక్కటికము
నీ। కొడమనొకబ్రాఁకునీడకు। వడిఁజేరి చిమాపఁబాపువైపిటఁ
గనుఁడీ॥ 63

గీ॥ అనుచుబూమియనీరెలుంగునమజింత। చంద్రమతికినిమటిహరిశ్చం
ద్రునకును। వగపురెట్టింపనిట్టూర్పునిగుడఁదనము। తల్లిదండ్రులపై
సారెతలఁపునిలిపి॥ 64

క॥ ఓయొజ్జగాధిమాలీ। మీయజ్జలఁగాంచుపదవిమేకొను నెయిఁకన్।
హోయనుఁగుఁదల్లినిన్నెడ। బాయంగానైతినడవిపాలైతిఁగదే॥ 65

క॥ అనిపలువగలబవంతం। బునఁదడుపున్దారిదాటిమునుకుటతేఁ
డున్। గనితలఁకియకటకొడిమెలు। పనుపడనీపాఱుకొలకుఁబా
లౌమనొకో॥ 66

సీ॥ ఉసుఱులూటాడంగమిసుమింతుఁడైయున్నవాఁడుత్రోవయలంత
వలనవడుగు। నోరాఱుకొనివచ్చెనీరేయెడనుగానదొరువులవాఁ
గులదొనలసెలల। ప్రొద్దునుగ్రుంకెడిఁబులులుగండుమెకాలువిడి
తమనెప్పులవెడలుటయ్యె। నడుకానయించెంచుఁగడిఁదిగుట్టలెకా
నికారుగూడెంబేనిగానరాదు॥ అక్కటాయానిరాబారియరయ
కురక। వెంటనీమెఱకరినేలయంటగట్టె। నేమిమూడుటకున్నదో
యింకముందు। ననుచుబ్రూన్బడియుండఁబ్రోయాలుగాంచి॥ 67

మ॥ పనిగాదీవగమీరలుంటకనుఁడాపట్టందియొక్కింతప।
చ్చనిలేఁబచ్చికయునిక్కగాన్పడెడివెంచంబుండునందొండుగ్రా।
కుక్కనమీరచ్చటికేగియందుఁబయికొంగున్ముంచినీరింతతె।
చ్చిననిప్పాపనిసేదదేర్పననువౌఁజేడ్పాటగున్గానిచోన్॥ 68

గీ॥ కొడుకుఁగాఁజుచుచుండనవ్వడుగుకుఱ్ఱఁ। గాచుటెంతయునెక్కు-
డుకానమనల। నరసివచ్చినకతముననదియుఁగాక। పాఱుఁడును
నెవ్వరిటలేనివాఁడుమఱియు॥ 69

చ॥ అనుడువెలందియేనుమడుగారసినీరిదెతెత్తుపీనినం।
దనుకనలంతఁదేర్పఁదగుతన్పువితంబులఁదన్పుమంచుఁదాఁ।
జనుటయునింతియవ్వడుగుఁజక్కనెలర్పుచుగాలిదోలఁగాఁ।
దనముపయింటవీచికనుఁదమ్ములఁగాఱెడునీరుఁబాపుచున్॥ 70

గీ॥ అన్నతలఁగకంచునడుగులొత్తుచుదండ। నాఁకలికిఁగరంబునంగలా
ర్చి। పైఁటనిముకుననుఁగుఁబట్టిననోదార్చి। కొనుచునుండగాధి
కొమరుఁడపుడు॥ 71

మ॥ చలమున్బైకొనిపెచ్చురేఁగిదొరకర్జంబొచ్చెమొందింపలోఁ।
దలఁపున్బేరిమిపోఁకుజోదొకనిఁజెంతన్దోఁచరావించియో।
పొలదిండీకనుఁగొంటెనీరిపుడుతేఁబోనున్నయాఱేనిఁజి।
కుఱ్ఱలఁగుందన్బురికొల్పివానిదిటమున్గూల్పందెఱంగెంచుమా॥72

క॥ ఈమాపటిదనుకీయెడఁ।బ్రేముడిమాటలనొకవల్లిబింకంబుననో।యే
మఱపివానినవ్వల। నామత్త్రిన్గంటెయదిగొయ్యద్దానిపయిన్॥73

మ॥ జగమేపారఁదలంకఁజేయఁగలమైసత్త్రొందికారించుటే।
తగులంబొందినరక్కసుండొకఁడువేతాళుండునామీఱిబ।
ల్వగరున్జేకొనియున్నవాఁడచటికిన్బోఁబంచినన్ఱేనిలే।
మెగమున్గ్రోల్పులిమ్రింగుచందమునఁదామ్రింగంగనుంకించెడున్॥
74

గీ॥ అప్పుడుగడాహరిశ్చంద్రునరిదియుఱిది। పట్టుదిట్టంబుఁగడునెట్ట
పంటయగును। వెడలుమనవాఁడుజడదారివీడుకొంచుఁ। బంచబం
గాళామైవేడబమునఁబొనరి॥ 75

మత్తకోకిల॥ ప్రాఁతిమైనను కావివల్వలఁ బన్ని కెంజడలాడఁగా। బూతి
పూఁతయు జింకతోలు కబొందళమ్మును గ్రాలఁగా। నూఁతలాత
ము యోగవాగలు నొద్దబొక్కణమొప్పఁగా। జేతమేల్ రుమరా
కలాప్పిడు చేరుఁద్రిప్పుచు నొక్కచోన్॥ 76

మ॥ పరపాజింకకళాసముల్ బఱచియాపైనొలిఁగూర్చుండిక।
న్నరమోడ్పన్నెఱి మౌనముల్ గొలిపి డాయన్ రాఁడె యేఁడంచుఁ దా
సరవిన్ వార్చియటుండ నంతదొర వెంచంబుల్ సెలల్ సారువుల్।
దొరువుల్ గన్గొని నీరొకింతయుట నెందున్ లేమి ముందేగుచోన్॥ 77

మ॥ కనియయ్యక్కవునికువంపురుసిగాఁ గ్రాలన్ వెసన్ డాసిబ।
త్తిని నైగ్గె మోడ్పులొనర్చి యోతబిసియెంతే నేఁడు వేంద్రంపుటెం।
డను గానన్ బడిబిట్టుఁదూలితిమి వెంటం బ్రేముడిన్ మమ్ముమీ।
నెనరుం జూడ్కఁగనుంగొనుండనవుడున్ నేర్పొప్ప నాసోఁకుడున్ 78

చ॥ ఒనరఁగ జోగపున్నిదురనుండియుఁ దానపుడప్డె తెల్వి మే।
లకనువగఁగన్ను విచ్చి దొరఁగన్గొని దీవెనలిచ్చు పోలికన్।
గొణఁగుచు యేఁడ నీదు తెఱఁగున్ మదిచూడ్కనిగంటి నెంతొ జా।
లిని నెనయించు నీకలిమిలేముల నెంచఁగనొంతకంతకున్॥ 79

క॥ ఈవు హరిశ్చంద్రుండను। రావలఁతివయోధ్యయేలు రాజవుమఱి
యా। దావరి త్రిశంకు కొమరుఁడ। వీవొకనిక్కంపుఁ బ్రతినయే
పునఁగడఁకన్॥ 80

ఉ॥ ఈవిగఁ బ్రోలు నేలుబడి నెల్లనొడంబడి గాధిపట్టికిన్।
బ్రోవుగ నిచ్చి మున్ననకుఁ బోలఁగ జన్నము సొంపెసకొనం।
గావహి నాడినట్టినుడి కట్టడినప్పు పసిండినప్పుడీ।
గావడి లేమిఁ బైతరువు కానినిబంచిన నీవుఁ జానయున్॥ 81

ఉ॥ ఏసరకెంత నేరవడి నిచ్చెదనంచు గడింప నోసరం।
గాసముకట్టి రాఁదరువుఁ గాఁడిట మాపటిలంగ వానికై।
వేసరి నీరురోయనడవింబడి వచ్చిన వాఁడవంచు రా।
కాసియెఱుంగఁ బల్కె దొర గ్రచ్చ ఱనచ్చెరువంది పెచ్చుగన్॥ 82

శా॥ మీరున్ గాననిపోవడుల్ గలవె నెమ్మిన్ వేల్పుమమ్మోమునీ।
గోరంపున్ నడుకాన మిమ్మునిట మాకున్ జూపె వేఁబ్రోవుఁడీ।
దారిన్ జూపి లెఁబాఱుఁడింత కొక చందంబైన దూఱాను మీ।
జారి నీరొక యింతయుండుదగ బుచ్చన్ ద్రావఁగా నేగుదున్॥ 83

క॥ నీరేయెడఁ బొడగానమి। నీరేయించుక కరంబు నీరేయు మెగాల్।
గారింపకుండ నాదట। నీరేనిట మమ్మునిల్వ నీరేయనుదున్॥ 84

క॥ నిచ్చలు నడవులఁబడియే। పొచ్చెంబులు లేని మాకుఁ బొందగు
నెసతం। బొచ్చెపు గ్రచ్చులనిచ్చల। నెచ్చిన గేస్తులను మిమ్ము నీయెడఁ
జేర్పన్॥ 85

గీ॥ ఇంతనాఁడు తల్లి నేమి చూచితొకాని। పుట్టి బుద్ధియెఱిఁగి పొలఁతి జా
డఁ। గానఁగానఁగానఁగలది చెప్పితి మీకు। రాఁగఁ జెల్లదిందురా
వలంతి॥ 86

క॥ దారిన్ వడుగఁడు దప్పెన్। దోరుటలవి నిజమె దూపఁదొలఁచఁగ జా
రీ। నీరివిసాలు నెమఱియున్। వారువఁగావలయు నిపుడు ద్రావ లె
డుఁ బ్రొద్దున్॥ 87

మ॥ అకటా యొంజలిదీఱ నీకిపుడు సాయం బొందు నేఁ జేయలే।
మికినెంతే మదిఁ బల్లటింతు నయినన్ మేలొం డెఱింగింతుద।
ప్పక యీ ప్రక్కను జేనుపట్టు గడవన్ బ్రామ్రొక్కెండు గం।
టికి గాన్పించెడి నాకడన్ బడియవింటేయున్నద చ్చోటికిన్॥ 88

గీ॥ ప్రొద్దుమునుఁగకమును వేగఁబోయియాకొ। లంకువనుసీరుద్రావిక
లంకువెడల। రేయినాప్రాణికడనుండుఁడీయటంచు। మోసపుం
బాసవార్తెల్పి మొఱఁగిచనియె॥ 89

క॥ పులుఁగులు నెలవుల జేరఁగఁ। జిలువలుగలుగులను దొలఁగి సెలయఁగ
సింగం। బులుఁబులులున్ బడిఁదమతమ। కలఁకులు వెలువెడలజగ
ముకన్నటప్రాలెన్॥ 90

గీ॥ జగమువిందయ్యునొకవంగసంబువాఁడు। నయ్యుఁదానుహరిశ్చం
ద్రుఁడడలుచుంటఁ। గనియునోదార్ప కేప్రొద్దుగడచిచనియెఁ। గంటె
చుట్టలుదఱిదప్పఁగంటగింత్రు॥ 91

గీ॥ అప్పుడప్పుడె కెంజాయలడఁగలేఁత। చీకువాఁగప్పులంతంతచిలుక
రింపఁ। దొలుతఁదాఁబడివచ్చినత్రోవమరలి। కదలిచనిహరిశ్చం
ద్రుఁడాకాననపుడు॥ 92

గీ॥ తెపక్కవడిచూడఁజుట్టంబుమొక్కవేల్పు। లేనియిక్కానదోరితి
నేనటంచుఁ। గుచ్చితములాఁడు మెణకరిగుస్తరించు। లేమఁగనియెం
మనీరింతలేమిఁదెలిపి॥ 93

క॥ ముందొకపరువిటుపోఁబోఁ। జెందొవకొలనొండుమత్తిచెట్టునుగ
లదం। చిందనుకతబిసియొకరుఁడు। విండ్రైయొఱఁగించెనటకువెడ
లుదమనుచున్॥ 94

సీ॥ మిట్టపల్లములుచూపట్టనీయక చిమ్మచీఁకటుల్ జగమెగప్రాఁకిక్రమ్మ।
చుక్కచాల్డాలింతప్రక్కఁగ్రొక్కార్మొయిళ్ళుప్పరంబెంతయుఁగ
ప్పుకొనఁగ। మిట్టాడుతెఱనోటిమెగపురాపసిదిండ్లబొబ్బరింతలు
బీటప్రబ్బనుబ్బ। విచ్చలవిడిహెచ్చివెడ్డురేఁద్రిమ్మరికొఱవితాల్పుల
యార్పులఱముకొనఁగ। గుడ్లగూబలుగుండ్రలుగొలుపఁదఱచు॥

వఱదులందంబుబోఁటియలనొఱలియఱవ। నపుడుబేడిదంబైనకాఱు
డవిఱేఁడు। కన్నుగన్నునుగాననికటికయిరుల॥ 95

చ॥ వఱుఁగనిమూఁపుపైఁజిఱుతవానినిసందిటఁజక్కఁజేర్చిలో। జడు
పుఁదోలంచియుండఁ గొనిచంద్రమతిన్గయిదండఁదార్చిచే। నడ
రునరాజిక్రొంబెడఁగులయ్యెడదారిమొకింతసూపఁద। కిక్కిఱిజ
డదారితొల్లియెఱిఁగించినకంచువనందముందరన్॥ 96

సీ॥ జుంజుఱులైదోఁచుజొంపంపుటూడలు విరియబోసినతలవెండ్రు
కలన। రివటరెమ్మలునాకులవిగ్రిక్కిఱిసెయఁగ్రమ్ముకొఱజీఁకట్లుమై
కఱియయనఁగ। గుబురువెల్వడుమిణుంగుఱుపులుంగులు కంటి
గుంటలవిడుమిడుంగుఱులనంగ। తొఱటలవిసమొలక్కఁగొఱలుచి
ల్వాలసెకల్ గ్రాఁచు నాలుకలుకొఱకచ్చులనఁగ। గూబలరొదాళ
ములువెఱగొల్పులనఁగ। మింటికినిమంటికినిగెంటకంటిచూడ్కి।
కళుకుఁబుట్టించుకొఱవిదయ్యంబుమాడ్కి। నడరువేతాళుమఱ్ఱిఁ
దానరసిదఱిసి॥ 97

క॥ బలునీటిపాత్తిగమిచి। ల్వాలగుమితామేటితుటుములనగుతెఱగం।
టులపరిమొసళ్లకూటువ। గలడిగ్గియఁగాంచిఱేఁడుగన్పట్టె దుట
యటన్॥ 98

మ॥ దరిపైవారలడించిసూపదొలఁచన్దానీటినిన్ద్రాపియేఁ।
కరితానున్బడెఁగ్రుంకిసందపనులన్గావించినీరానిచె।
చ్చెరనామఱ్ఱియక్రిందఁజేర్పనవలాచేఁబోఁపువోనూడ్చిపూ।
రిరహిన్మెత్తఁగఁదార్చియత్తడుపుదారిన్జేర్పఁగావాఁడునున్॥ 99

క॥ నిదురసుగమెఱుఁగదనుటిపు। డదనయ్యెన్దనకటంచునారటపా

టున్। మదిఁగన్నపగిదిబూమెలు। చమవుచుఁగనుమోడ్చిఁదబిసి
చలమెనయింపన్॥ 100

గీ॥ ఆఁకటికిడస్సివాపోవుననుఁగుఁబట్టి। బుజ్జగించుచునిద్దురవొమ్ముతం
డ్రి। వేగఁదినఁబండ్లనాపోవవేగనిత్తు। ననుచునటఁగూర్కజోకొ
ట్టుచును వెలంది॥ 101

గీ॥ త్రోవయలఁతయుగొందయునొత్తుగువువెనుప। వడుగునడుగులకడ
నేలఁబైఁటచెఱఁగుఁ। బఱచికనుమోడ్చిఁదానాద మఱచికంటె।
కటికనేలయదేడరాగరితమేడ॥ 102

మ॥ ననబోణిన్జెలిముద్దియన్గరితవిన్నాణెంపుసింగారిఁజ।
క్కనిక్రొల్గంటిఁగడానిబొమ్మనవలాకన్నాకుఁబ్రోయాలుజ।
వ్వనినిల్లాలిఁబడంతిఱేఁడపుడుక్రేవన్గాంచియేనాఁడునే।
వనటన్గాననిదానినేఁడిటులనెవ్వాంబుబ్బితేవేలుపా॥ 103

మ॥ అనివంతంగనియెట్టకేలకుఱిదిన్హత్తించియాప్రక్కనెం।
చనుమిట్టాడఃమెకాలసోవడులొగిన్దోఁపింపకుండంగమే।
ల్కనిక్రైవాల్గొనిపూనిహెచ్చరికమైఁగ్రాలంగనామఱ్ఱినుం।
డినవేతాళునిబంటొకండరిదిపాటిల్లన్గనుంగొంచుఁదాన్।104

మ॥ తనచేదోడుగనెయ్యురంబిలిచియిద్దండన్గనుంగొండుచి।
క్కనిమైఱెక్కనిక్కమానిసిని, మెక్కంబోనమైపీఁడుద।
క్కెనటంచామునమఱ్ఱియూడలవెసన్గీఁపెట్టుచున్దూఁకిచ।
య్యనవొక్కైత్తునప్రమింగుపూన్కిఁబయిడాయన్ఱేఁడుదానంతలోన్
105

మ॥ అడిదంబున్వడిఁద్రిప్పివ్రేసిమెయిప్రయ్యన్వానిఁబోకార్చివెం।
బడినేతెంచినతక్కసోఁకులనునొవ్వన్జేయవారంతవా।

విడుచున్ జెచ్చెర బారిపీడి చనియో వేతాళ నేఁడిందనె।
వ్వాఁడో యొక్కఁడరుదెంచి మమ్మిటుల ద్రెవ్వన్ జేసెరా వేయనన్ 106

సీ॥ నెనడెల్లజుత్త్రైవె వినపుత్త్రైపరిచేలు లఱుతనొక్కఱఁ గొల్పగిఱికో
నంగ। నిట్టఁదఁటినమాసిపొట్ట ప్రేవుల తెట్టె జందెంబులైబొజ్జఁ
గ్రంమకొనఁగ। కుడిచిగజ్జని త్రేఁపఁ గ్రోల వెక్కసమైన కటికి నె
త్రోడలిపైఁగాల్వగట్ట। ఎఱచి నెమ్ములఁబంటఁగ ఱచఁదీఁగెలు సాగు
నొచ్చిళ్ళుగాఱి మైఱొచ్చుఁబఱప। మిన్నుమన్నునొఱయమం
పిల్లిపెఱిగి। నెఱసితుదిరేయి మొయిలునాఁగఱియఁదేరి। వేడిమం
టలుగ్రక్కఁగ్రొవ్వాఁడికోర। లుదియఁదీడుచు వేతాళుఁడెదుట
నిలిచ॥ 107

శా॥ ఏరామా నిసియెట్టులీయెడకునీకే తేరఁగాఁగల్గెనా।
పేరున్ జెప్పినమిత్తిమిత్తియుఁబోరిన్ వెన్నుండునున్ బీతినా।
బారిన్ జిక్కక పాఱిపోదురరయన్ వంటింటికుం దేటిచో।
ప్పారం దోఁచితివిందువిందు గొనమా కాబూతివంచుండఁగన్।108

క॥ ఈరకసియార్పులకిటఁ। గూరుకువిడికొమయువడుగుఁగొమరుఁ
డుబీతిన్। గూరుమరనిసోఁకున్ దద। వ్వారన్ వడినెట్టిముట్టనార్చు
చువాఁడున్॥ 109

శా॥ కొండల్ మార్వలుకన్ గరంబుఁబడుకుల్ గొంగోడుఁవోవన్ వడిన్
మెండౌనలుకనఁబలుకరించియుఱిదిన్ మేటిల్లిరా ఘోనిపై।
బండల్ గుండ్లొఱగంగనూకిపఱపన్ బాటింపకవ్వానిబల్।
కండెంపున్ గయిబల్మిఁగే డెమునరాకన్నాకు సెండాడినన్॥ 110

శా॥ సోఁకాపిమ్మటఁ ద్రొమిడిన్ బెఱిగి మైసోలంబునన్ హెచ్చిపె।
న్గాఁకుల్ చేకొనిదాఁకగాఁ బెలుచనామన్నీఁడు చేవాలునన్।

వీఁకన్ వానినడంచిరక్కసుని కేల్వ్రేలంగబిట్టేయన।
త్తాఁకన్ దూఁకొనినొచ్చి చేదొఱఁగియున్ దయ్యంబు పెల్లుబ్బనన్॥ 111

మ॥ మలనొండుఁ బెకలించి వ్రేయఁగమకింపన్ బోయియాముష్టికో।
న్మలక్రీ నేలఁబడుండు వారిఁగని మైమై గాతి సేకూరెనాఁ।
కలిదీఱన్ వెసవీఁగి మెక్కి పిదపన్ గయ్యంబుఁ గావింతునం।
చలఁతిన్ జెట్టటడాయఁగా నెఱిఁగి ఱేఁడంతన్ జలంబూనుచున్॥ 112

శా॥ రారామొక్కఁడికే గదివటులనో రాకాసి నిన్నీయెడన్।
దోరింతున్ వడినంచు ముష్టిఁ దోలఁగన్ దోడ్తోడ దౌదవ్వుగాఁ।
దోరంపున్ వడి నెట్టి పట్టియమునన్ భ్రమింపవాఁడంతమై।
బీరంబున్ జెడి వ్రాలెఁ గొండలచటన్ వ్రేఁకంబునన్ గ్రుంగఁగన్॥ 113

గీ॥ ఇటుల వేతాళుఁ బాలార్చియేపుగన్న। యాహరిశ్చంద్రుఁ గూర్చియ
య్యారెదిటము। వాయఁడెంచుననని గాధిపట్టియపుడు। పడమటి
వలంతిజడిఁ గొట్టఁబంచుటయును॥ 114

క॥ మనఱేఁడగు వేతాళున్। దునిమెనిఁకన్ వీఁడు మనలమాటార్చుని
టన్। బొనరనని బూచులఖుమున। మిను ప్రాఁకిన వన మొయిళ్ళు మిం
టిన్ గప్పెన్॥ 115

గీ॥ మింటఁబఱచియుఁ గడిమి వెన్నంటి తమ్ముఁ। గడఁగిచక్కాఁడునోయ
నియఢలికావు। కావుమని ఱేని వాచారగాములెల్ల। మొఱలిడెనో
యన్నవగ నప్పుడు ఱుములుఱిమె॥ 116

గీ॥ నేఁటిదనుక నుమనల మేల్నెఱపి మనిచి। నట్టి వేతాళుఁడొఱిగెఁ బ్రా
పందనింక। నేరనుచు గాములెల్ల కన్నీరు వెట్టె। ననగఁ జొటచొట
రాలెను జినుకులపుడు॥ 117

గీ॥ బ్రదిమిపైనింతయాసమీకొదవనిందు। రాకచనుఁడుపిసాసులా
రాయటంచు। బీతుగొల్పఁదుపాసిజల్పించువాఁడి। వాలుమిఱుమి
ట్లునామించులోఁబిఁబరఁగె॥ 118

సీ॥ చిమ్మచీకఁటిముమ్మరమ్మింత రెట్టింపఁగ్రొమ్మొయిళ్ళపుడుప్పరమ్ముఁగ్ర
మ్మ। వేళ్ళతోఁజెళ్లెల్ల వెల్లగిల్లఁగరమ్ము నుల్లఱమ్మునగాడ్పులాకటవీచఁ।
గడలపైనెంటఁద్రాగుడులవీనులుగడెల్ పఱపఱంపిలు మ్రోఁత
నుఱుములుఱుమ। నిట్టనిల్వనగట్లు నెఱసిబీఁటలువాఱి పొడవడం
గఁగదండఁబిడుగులురల॥ గడుసుఁబడటునఁగడువడగండ్లురాలఁ।
దఱుచుమిఱుమిట్లుగొల్పుక్రొమ్మెఱుములడర। మొదటియెలగోలు
జల్లింతముదిరివాన। మించెఁగడవలనీర్గుమ్మరించినటుల॥ 119

గీ॥ ఇటులనెడతెగకేఱులైయెందునీరు। దొరలహొవారునజడిగొట్టఁ
దొప్పదోఁగి। తడిసివలిగాలిగజగజవడఁకువడుగుఁ। బొదిగిటనుజే
ర్చిరాతఁడుపొలఁతిగాంచి॥ 120

గీ॥ కట్టవలువదప్పపట్టిమైగప్పఁగా। రెంటమింతలేదుకంటెఁజెలియ।
కలిమికొలఁదిలేమిగలుగునంచనిపెద్ద। లాడుమాటదప్పునాయొ
కింత॥ 121

క॥ అనికొమరునకుఁజేర్చిన। తనచెలిఁజంద్రమతిఁదగవుదళుకొత్తు
వితం। బుననూరడించినొగులన్। గననీనిదిటంబుపెంపుఁగనుఁగొ
నియుండన్॥ 122

గీ॥ అపుడుగాధికొమరుఁడాహరిశ్చంద్రుని। నిబ్బరంపుటెదికబ్బ
రంబు। వడుచుఁదనదుప్రతినగడతేరెడినొలేదొ। కోయటంచునె
డఁదనుజ్జగొనుచు॥ 123

చ॥ వరపులువంతలున్ వెతలువన్నుకొలందికినంతకంతకున్।
బరువడిహెచ్చితాదిబవునన్ గడిదేరెడుగానియించుకేఁ।
దెరలఁడువిన్నవోఁడకటదీకొనియేలవసిష్ఠుతోడనాఁ।
డరయకవేఁదుకైప్రతినలాడితివేలుపుఈసికొల్పినన్॥ 124

గీ॥ కుడిచికూర్చుండకేలేనిగొడవలేల। తెచ్చికొంటివిపెద్దలఁదెగడి
కాని। కఱదలాడినదదియెట్లుగడచుకుడుప। కనరువడనంచునను
వొకండరయుచుండె॥ 125

చ॥ కలువలువంతఁగూరెవలిగాడ్పులసోఁకులుమూరెఁజుట్టుఁబు।
ల్గులుచెలువారెగూడెములఁగోళ్ళయెలుంగులుమీఱెమెట్టద।
మ్ములవెతలాఱెరికట్టగమిముర్వొడలంగఁగఁదాఱెఁగూర్పునన్।
దెలతెలవాఱెఁజీఁకటులుదీఱెజగంబుననంతకంతకున్॥ 126

సీ॥ దొరహరిశ్చంద్రునిబ్బరముగానఁగవచ్చు తిగవేలుపులయిమ్ము తే
జనంగ। కనిచంద్రమతియీలువును మెచ్చిమలగొంగ చెలిపంపు
చెంద్రంపుఁజిప్పమనఁగ। తబిసివసిష్ఠుపంతము గెల్చునని వేల్పు గ
మిచాటనెత్తుజేగంటయనఁగ। గెలువనైతినటంచుఁదలఁచికౌశికుఁ
డల్గఁ గంటిజేవులు పేరుకరుడనంగ। నిరులతెవతుంటజక్కవయిం
టిపంట। తొంటినుడియంటచెందొవకంటిమంట। పంటపైరులదొ
రజంటమింటిగంట। వెంటఁగనుబట్టెఁదమ్మివాల్గంటిదంట॥ 127

గీ॥ మట్టినుండికదలిమిట్టులవట్టులఁ। గాళ్ళవీళ్ళనేళ్ళనూళ్ళనాళ్ళఁ। గ
నుచుఁజనుచువెతలఁగందుచుగుందుచు। దారిదారివారుదరులఁ
దరల॥ 128

క॥ ఎండగడుబలిసెనడుగులు। మండెన్ దొనలెండెనెండమావులునిం
డెన్। గొండలుదరికొనెమడువులు। వండువడెన్ బ్రొద్దునెత్తిపై
కెక్కెవెసన్॥ 129

కం॥ అంతటఁగాధేయుఁడుడన। చెంతకు నింగలపు వేల్పుఁ జెచ్చెరఁదబ
పున్। మంతనమున రాఁబనిచెను। ఈంతేనగ్గించియతనికిట్లనిపలి
కెన్॥ 130

ఉ॥ కొండలఁబిండిపిండిగరసుల్కొనఁ జేయఁగఁ జాలుదోటునై।
నిండుమగంటిమిన్ గడలినింకెఱ నింకనొనర్పు దించువి।
ల్తుండగరంబు వాపనలతోలుక దాల్పరికంటిమంటవై।
గండుడిగించి పేర్కొనినగద్దఱికాఁడవు నీవలంతివే॥ 131

గీ॥ కంటెయాకాఱుకొనను గదలిచనెడు। దొరహరిశ్చంద్రుఁగాఁ రగ్గి
దరికొనంగ। డాసిబింకంబుఁ బంకింపఁ జేసినాడు। ప్రతిననిలుపు
మునావుడు వల్లెయనుచు॥ 132

కం॥ వడగాడ్పుఁదోడుగైకొని। విడివడి కాఱడవి నేర్పు వెరవది యెడఁ
దన్। గడలుకొనఁగప్పుత్రోవరి। వడినరిగెన్ గాడుగ్రల్లవడికడు
రగిలెన్॥ 133

సీ॥ చిటచిటమిడుఁగుటుల్ చెదరఁగా రాకులు రసులఁమ్రాఁకులు మంబ
రంబుగొనఁగఁ। బటపట వెదురుల్కొటమండ జొంపముల్ బోగి
సినుగ్గైయట్లైపొడవడంగఁ। బెటపెటగట్లెల్ల పెట్లువాయఁగఁ గాటి
నరవలుఁబడఁకులుదరికొనంగఁ। బుటపుటఁగార్చిచ్చుపొగలుమన్ను
నుమిన్నుఁగప్పిదట్టంపుఁజీఁకట్లుగ్రమ్మ। మలయుసలుగుల మెడిదముల్
మాఁడుపులుల। గోలరింతలు మంటలఁగాలి కూలు। సింగముల బొ
బ్బరింత లెసంగిబిట్టు। గొరగింతగఁదోఁచెనకొన్నయపుడు॥ 134

సీ॥ గాఢిబొట్టియయానఁగని ఈనిఁదొలిచిల్వ లోఁగొనఁజాఁచునాలు
కలనంగ। అలచంద్రమతిమోము నెలయంచుఁబట్టరాఁ గొఱలెడి
తలగాముకోరలనఁగ। అదనంచు ఈనిబిట్టలయింపవచ్చిన సనిగా

ముజేవురుజడలనంగ। వినిగాధికొమరుని వేఁడుకోల్పవ్యెర చెలి
ఊనిపై నేయుసెలలనంగ।పర్చుచును దెకతెకసెకలెగయవచ్చు।చి
చ్చుమంటలఁగని ఊఁడుపెచ్చునొగిలి। పొగులువడువుఁగొమారు
నిబొదిగియక్కు। నను వెలందుకఁబొడగాంచియనియెనిట్లు॥ 135

క॥ అలజడియలజడి దేరితి। మలరఁగ నెరగలిని కెట్టులరగలిగొనకా।
వలికరుగననుమునువరొ। తొలివ్రాసిననలువవ్రాఁతఁమడువంద
రమే॥ 136

శా॥ ఏనాఁడేదెస నెట్టిపాయమున ము న్నేకర్జమున్ జేయునో।
యానాఁడా దెసనట్టిపాయమునఁబొకాకర్జపున్ బంటఁడా।
మానం డెన్నఁడు వాలెమున్ గుడువకే మైదాల్పు సేసేఁతగాఁ।
గానన్ రాఁగల మేలుకీళ్ళు సను నేత్రాల్గంటిపంకించినన్॥ 137

గీ॥ పుట్టు తెల్లనుగిట్టుటపొంతెఁగానఁ। జావుకావంతయునుజంకఁజా
నతొల్లి। యాడినవితంబజడదారియప్పుదీర్చి। నిక్కమెనయింప
నైతిదీనికిఁదలంతు॥ 138

మ॥ మఱిదివ్వన్ ముసుమించు రాచపగఱన్ మార్కొంచు గెల్పొందిక్ర।
చ్చుఱ నేలన్ వడిఁబాడి నేలియొగి మైసాలించుటొం డెన్ జగా।
నెఱి మైమార్తురవాఁడికోలలబడిన్ నేటిల్లున వ్వేల్పుప్రోల్।
గుఱిఁ జేకోఁగనుటొండెఁగాక వితనాకున్ మూఁడెఁజావీనహిన్
139

గీ॥ అయిననెప్పటికేదిరానగునొయద్ది। రాకమానదుమదివనరంగనే
ల। యప్పుదండఁగగాధేయుఁడనుపమనలఁ। గూడివచ్చినవడుఁగని
గూర్చివగతు॥ 140

గీ॥ కొమరుఁబాయంపువాఁడనికష్టుఁడనియు। నెట్టియిడుమలఁగానని

పట్టియస్సియు। నెటులఁగా చెదరోయనియెలుఁగఁబలికి। వెంటఁబు
త్రెంచెజడదారివీనినాఁడు॥ 141

క॥ అనిఏఁడుమదిఁగలంగుచు। నునికిఁగనివీనిడెంద మొరయఁగనిది
మే। యనువగునదనని వేడబ। మునఁబా వెతఁదోఁగుపగిదిమునుకు
చునెంతే॥ 142

కం॥ వడుఁగడుబుడిబుడికన్నీ। రిడుచుహరిశ్చంద్రనన్నునేర్చెడినీవ।
చ్చెడికార్చిచ్చిఁకనాత్రే।ముడితలిదంద్రులనుబాయమూఁడెఁనా
కుఁ॥ 143

సీ॥ తలిదంద్రులొజ్జలదరికన్నుచోనగ్గి నెరియుచుననివారలెఱుఁగరైరి।
తనసొమ్ముఁగొనఁబంచెఁడానువిశ్వామిత్రుఁ డడవిఁదోరుదుననియ
రయఁడయ్యొ। ఎల్లినేఁటఁబసిండియిత్తువీవనివచ్చి తినిగానినాపా
టుదెలియవైతి। వితమాటవాసినఁ వెంటఁదెచ్చితికాని కెడయు
దీవనియీవునుడువవైతి।సరవినడవినీవుసచ్చుటగాకేను। నిన్నుఁద
వులఁజేసినేఁడునాకు। త్రమందవలసెవినవెరాచపీనుగుతోడు। లే
కచావదనెడుజోకనుడువు॥ 144

గీ॥ మున్నెవలిగాలిత్రెళ్ళకముల్లుదీసి। కొట్టుడఁచుకొన్నకైవడిఁగొఱల
నెఱియు। మంటలనుగ్రుగ్గినాకిందుమడియవలసెఁ। గటకటాయె
ట్టిచావందఁగలిగెఁదుదకు॥ 145

గీ॥ అనుచుఁదలపోఁతలెసఁగబెల్లడలువడుగు। నరసియపుడుహరిశ్చం
ద్రుఁడయ్యాతండ్రి। యేర్పునీయగ్గికీయొడలేనినిచ్చి। నిన్నుబ్రతికిం
చెదనుగాకనెగులువడకు॥ 146

మ॥ అనితానాయితమైపడంతిఁగనిడాయఁ వచ్చునీచిచ్చుఁజో।
చ్చినెఱాఁచొప్పుననగ్గిదేవరకువాసిఁగొరెఁలుప్పొంగనో।

జను మేఁ వేల్చెద,నంతఁ డాఁడనివి మైఁజల్లారు,నవ్వేనకు నీ।
కనువౌఁబాఱునిబట్టినిన్ మనుపనంచజ్జల్ వడిన్ బెట్టుడున్॥ 147

మ॥ వడిమున్నాఁచి వెలందిబత్తియుఁజెవిన్ వాటిల్లనా ఈవి మే।
లడుగున్ దమ్ములద్రావలియిట్లు సెలవియ్యన్ మీకుఁజండంబ నే।
గడెయేనిన్ మిముఁబాసినిల్వఁగల నే కారగ్గి నన్నేగఁబం।
పుఁడు వే బాములకేని నే నెడయమిమ్మున్ గూరిమిన్ బేరిమిన్॥ 148

క॥ వగ తెగుదలఁగనుఁగొనిమదిఁ। దెగుతెంపొనరించినాల్గు దెసలున్
దెసలం।దఁగవచ్చెడియీయావెరగలి। సెగనా మెయిఁజలువగొలుపసె
లవిమ్మనుడున్॥ 149

మ॥ సకినీవిట్లుగడంగిచిచ్చు అకనిచ్చన్ గుందియీపట్టిత।
ష్టుకనీపైనితలంపుమైగెడయు, నాపై సేగి నేనుండనే। [యిం।
టికి, నెట్లో మెయిఁ బాయుదున్,వడుగఁడొంటిన్ వెనకు నేమానొ
తకుఁడాఁద్రెల్చిన మోసమా,రవడినాదన్ దీర్చుటట్లుండఁగన్ 150

చ॥ హరువదిగాదు కాన,ననునగ్గిఁజొరన్ జననిమ్ము నావుడున్।
గరితవళ్ళావళిన్ మగఁడుగాలిడకుండఁగనాఁగి మీకు నే।
వెరవెటిఁగింప లేనయినవిన్నప మొండువినుండునిండుని।
బ్బరికమునించి,కొఁగలుగుపాట్లవిపాటిలుఁదప్ప కాపయిన్॥ 151

క॥ మీ రేగినపిమ్మట నే। తీరునవిలుటొప్పునదియుఁ దెఱకువె చెలికిన్।
మీరున్న నీవికల్మలుఁ।గోరికయున్ ముగితి నాలుగును జేకూఱున్ 152

చ॥ అదియునుగాక గాధికొడుకంపినపాఱునికింద నే వెతల్।
పొదుగకయుండద్రోవఁగలపోఁడిమియున్ మతియప్పుఁదీర్పఁగాఁ।
నదనునుగల్గుదీనమనకాఱడియున్ దుదముట్టు, లేనిచో।
నొదవుఁబసిండి కైవడుగునొంటమిఁజంపితిమన్న యాడికల్॥ 153

క॥ తడవిఁకనోనరింపక నా। కిడుఁడానతిఁగిత్తిఁజొరఁగ, నేర్పుచువడిఁ
గా। రడవిరగులొక్కనిమంటలు। మిడుఁగుఱులరుదెంచెమంటి
మింటికెగప్పన్॥ 154

గీ॥ అనుడునివ్వెఱఁదలప్రాల్చిపోయటంచుఁ। గలఁగినిట్టూర్చియేమి
యుఁబలుకలేక। యున్నపెనిమిటివలగొనియువిదబత్తి। పరఁగఁగే
ల్మోడ్చికారగ్గిఁజొరఁదలంచి॥ 155

గీ॥ అగ్గికెమరజనఁగనాలోహరిశ్చంద్రు।నకుఁబాసిలోహితాస్యుఁ
డంత। నమ్మనేనువత్తుననిపోరువెట్టెత। న్నెత్తుకొమ్మటంచునేడ్వమ
ఱలి॥ 156

గీ॥ నాయనాకన్నతండ్రిబిన్నారియదిగో। వచ్చుకార్చిచ్చుఁజల్లార్చి
వత్తునంచుఁ। దలనివిరిచుంచుమువ్వెచెక్కిలినినొక్కి। తండ్రికడఁ
బంచితానాయితముగనడచి॥ 157

సీ॥ నీటఁదోఁచెడువాఁడకాటినేఁచెడుప్రోడ యంటఁగారానిక్రొమ్మం
టదంట। కప్పుదారులచాల్పమెప్పుతీరులవేల్ప యుల్లంబగుతే
జుబల్లిమండ। బలుమినుకగమినిట్టతొలిపలుకుగుమితిట్ట యింపు
బల్తగరువార్వంపుదిట్ట। మంబరంబుతిరంబుసంబరంబుఁగరం
బు గ్రాలుజంటమొగంబుకడిఁదిజాణ। అరిలినామదివాసేఁతలం
డమగని। నెపుడువేల్పనిపరఁగితినేనిదాను। నిజమువిడఁడేనిజల్ల
నైనిలిచివడువు। నరసిమనుపవెపెనిమిటిననుఁగుఁబట్టి॥ 158

గీ॥ అనుచునొడయనిదనడెందమునను బేర్మి। నిలిపిగెంటనియుఱిదియు
నిబ్బరంబు। గ్రాలఁదలఁపునుసమకట్టికేలుమోడ్చి। పరఁగఁబేర్చి
డిమొరగలినరుగుటయును॥ 159

సీ॥ చెలువారుచెంగల్వకొలఁకునఁజెరలాడు మించునందంపురాయం
చయనఁగఁ। దొగరుజొత్తిల్లుమోదుగపూవుగుత్తులఁ జేరినసొబ

గురాచిలుకయనఁగ। సంచుమైఁబొడగట్టుసంజకెంజాయల రే
కెత్తుక్రొన్నెలరేకయనఁగ। తొలిజన్నిగట్టుమైతొవరుఁజాయలదం
డ నెలకొనుపలుకునెచ్చెలియనంగ। దీడుమంటలఁదలపూవువా
డకింత। చెక్కుచెమరకమైదీఁగెచెన్నుదఱుఁగ। కుండునాచం
ద్రమతిమీఁదనుప్పరంపుఁ। దెరువరులుమెచ్చిననవానఁగురిసిరపు
డు॥ 160

క॥ కరువలియడంగె,మంటల। యురువడిగడముట్టె,సెగలయుల్లఱము
డిగెన్। బొరిఁబొరిఁబొవలణఁగెనుగా। రెరగలిసల్లారె వేల్పు తె
ల్లరువొగడన్॥ 161

క॥ ముందఱఁబరుగిడుతనయొఱ। గందన్ గనిచన్నుఁజేఁపికౌగిటికటు
దా। నందుకొనిగారబంపున్। బొందికఁజంద్రమతిచెక్కుఁబుడు
కుచుఁగూర్మిన్॥ 162

గీ॥ వేడ్కనురలెడికన్నీరువెల్లిగొనఁగ। సరగనేతేరిపెన్మిటికెరఁగఁ
గాంచి॥ గరితనీయట్టియిల్లాలుగలుగఁగాదె। యెరియుమంటలను
నగల్గుటిందుమనకు॥ 163

గీ॥ ఇంకనెవ్వాడిక్క నేనిమున్నీయకొన్న। తబిసిరవడినిదీర్పఁగాఁదగిన
యుపమ। చిక్కననితేఁడువడుగనిజెలినినిసువుఁ। వోడుకొనిమె
ల్లమెల్లనఁద్రోవఁబట్ట॥ 164

క॥ ఇల్లలుకఁబండువగునే। చెల్లింపఁగఁగలవువెరవుపెక్కువలనితా। ను
ల్లమునఁదలఁచి మొఱకరి।యల్లననడుగిడుచుఁగదలనాలోఁదనకున్॥ 165

గీ॥ ఏకతంబునఁగౌశికుఁడేమటఁదోఁచి। యేకతంబునఁగంటెనేనెన్ని
యుపమ। లెన్నినకొలందికంతంతకెదిగివీరి। పాటిమెఱయుచును
న్నదివీటిఁబోక॥ 166

శా॥ కొండల్ మ్రాఁడెను, జొంపముల్ మలసె, బొగ్గుల్ గాఁగఁదున్
[ప్రాఁకులున్।
మండెన్, గండుమెకాలు గాలెఁ, బులుఁగుల్ మాట్లాడకేఁకూలె, బి।
ట్టెండెన్ బ్రంతలు, కాని, చంద్రమతి యొక్కింతేని మైగందదే।
వండన్ జెందము, చిన్నవోదలు కదా వంతేని గార్చిచ్చునన్॥ 167

ఉ॥ ఏఁడులు బూఁడులున్ గడఁగి యేఁచెడు లోపలి నూడుమూఁకఁ బో।
నాడియు నెండవానలకు నాఁకలిదప్పుల కెల్లనోర్చె మై।
వాడియు నెన్నియో వెతలపాలయి మించి గడించినట్టి బల్।
వాఁడితబంపు నింపుడిగె వారడిఁ గ్రొత్తడి పెంపుముందఱన్॥ 168

కం॥ పెనిమిటియ సతము వేల్పని। తనమది వాసెఁ దలంచుఁ దన రెడినవ
లా। గొను నేయంకిలి మనచే। సినబూమెల, వెరవొకండు సెప్పెద
నైనన్॥ 169

మ॥ చెలి పేరిలువుఁ జేసినా పనుపు గాసిన్ వీఁడులోఁ గండునీ।
యలవున్ జేరిమి వీరలిర్వురెడబాయన్ జేయుమవ్వానక్కఈఁ।
డలఁతిన్ స్రుక్కిదిటంబు దక్కి వెతలాయన్ బొక్కి పట్టంతన।
క్కిలివోనిక్క మడంచునంతదనుకన్ గెల్పొంద మెంతేనియున్॥
170

క॥ అని వాక్రుచ్చి మొఱంగినఁ। బనివినియవ్వాడు గఁడలఁత వాటిల్లినలా।
గున గొంతనడచి ఈనిన్। గనినోరాఱుకొని వచ్చెఁ గ్రమ్మఱ నాకున్॥
171

క॥ వడిఁ జనియిందే యెడనేన్। బడియనొకండరసి దప్పిఁ బాపుకొనన్నీ।
ర్పుడి సెఁడు దెమ్మన, దొరసన,। వడుగఁడు చంద్రమతి కపుడు వాకొ
నెనిటులన్॥ 172

క॥ తల్లియి యాలువు గలపే। రిల్లాలవు గానఁ బేర్చి యేర్చెడు చిచ్చున్। జ
ల్లార్చి నన్నుఁ బ్రోచితి। వెల్లివిరి పెనీదు పాటివిరివిజ గానన్॥ 173

క॥ ఆరంజోతియు, నుడిసిం। గారియు, ననసూయ, పనఁటికానుపు
చెలియున్। దూరుపుమాఁడెపుదొరదే। వేరియుఁబురడింపఁగల
రేపేరిమినిన్నున్॥ 174

గీ॥ అగ్గిఁద్రెళ్ళనీకయర్త్మిలిఁదోలినన్ను। మంచినట్టినీమమఁ, బిమదిని। మ
అవనమ్మనీకుమాఱు మేలొనర్పఁగా। నెంచియితవొకండు నెఱుఁ
గఁబఱతు॥ 175

సీ॥ పేర్చియారంజోతిపెనిమిటి వెఱగొల్పఁడబుసానర్చికరంబుఁబ్రబ
లువాఁడు। తీవంచమోములదిట్టకట్టుడిగించి, జగముగెట్టించినతె
గువవాఁడు। వినకున్నతనకొమాళ్ళనెయగ్గిపాలదిండులైకుందసె
పియించినట్టివాఁడు।తిగకొట్టికలఁగాల్పఁదగునాఁటిముకఁటికం
టెఁబేరలుకనుగన్నవాఁడు। సరగజగములఁదలఁకింపఁజాలువాఁ
డు।గాధికొమరుండుమఱినీవుకారుచిచ్చు। దఱిసినట్టులనజ్జడదారి
కనలుఁగడవనేర్తువెతల్లిచీకాకుపడక॥ 176

చ॥ మనమెఱుఁగంగనాఁడురుసిమన్నియచీరిమనీడయేటికీ।
యనువునవేఁదమ్రైయిడుమలందెదు, రాచఱికంబుమాటవా।
సినిదొలినీయకొంటిమఱిసేయఁగఁగాదనిపలుకఁ, నీకుహా।
యినిమునుకత్మినిత్తుననఁడే, యటులాడఁగరాదెమన్నన్॥ 177

క॥ ఒల్లఁడుచెప్పిననేలిక। వల్లడికెదురెకుఁగానివలనిదియనితా।
నుల్లమునఁదలఁపఁడకటా। తల్లీనిన్నేమిచేయఁదలఁచినవాఁడో 178

క॥ ఎఱుఁగనివానిఁదరంబగు। నెఱిఁగింపఁగ, దరముమఱియునెఱిఁ
గినవానిన్। గుఱినెఱిఁగింపఁగ, నెఱిఁగియు। నెఱుఁగనిమొఱకు
నకుఁదెల్పనేరికిఁదరమా॥ 179

గీ॥ ఎఱిఁగియే గాలికాచాపఁ నెత్తఁగాదె। కలముదరిఁ జేరఁబదిలమై తె
లిసి తెలిసి। యెదిరి మెచ్చులకొకయింతయుదుటువ్రానఁ। బట్టుని
ల్చు నెతుదకుఁ జేడ్పాటుగాక॥ 180

క॥ నొగులువడజిగురుగండన్। దగిలినపులుఁగట్లతేనిదవిలివితానీ। వ
గుడువడవలసె నెన్నఁడు। వగఁగాననిదాన వీవువలఁతిరొప్పుడ
మిన్॥ 181

ఉ॥ ఈవయినన్ దలంచివినుమీ, వెడయేలిక వెంటనంటియే।
లా, వెతలందియియ్యడవినాఁకలిదప్పుల నెండవానలన్।
వావిరిఁదోఁగివచ్చెదవు, పట్టినిదోడ్కొని ప్రోలుసేరరా।
డ్రా,వలదంచుఁబోఁబనుపునా? మిముగాధికొమారుఁడన్మరో॥ 182

క॥ అప్పింతకుఁదీఱదనుడి। దప్పను దానను చుఁదలముదప్పినపట్టున్।
మెప్పునకో ముప్పునకో। చొప్పెఱుఁగక తేఁడువ్రానెఁ జొరవత
నానన్॥ 183

చ॥ గడువెడలంగవచ్చెడి, నిఁగన్ బదినాళ్ళెడగల్గు, నింతకే।
ర్పడనొకగవ్వకానుఁగనుపట్టదు మీకడ, గాధిపట్టిదాఁ।
గడువడివచ్చియప్పనకుఁగస్తియొనర్చిన నేమి సెప్పునో।
యొడయఁడు, దావినండకటయూరకయాఱడిఁబ్రుంగ నెంచెడిన్॥
184

క॥ తానింతకుమిమునమ్ముడు। వోనిచ్చిపసిండినీయమొన సెనొకంటే।
తాను జెడిమిమ్ముఁజెఱుపఁగ। బూనెడినా వెంటరమ్ము ప్రోల్ సేరం
గన్॥ 185

క॥ వడినరిగితబిసి కాళ్ళనొ। కడుపునొప్పట్టుకొనినీకుఁ గాఁబ్రమొకిఱిడినీ।
బుడతకుఁబట్టముగట్టఁగ। నెడ రెంచెదనింకనూరికే తెమ్మనుడున్ 186

క॥ ఓరా వెఱ్ఱిరువడుగా। కారానితలంపులెత్తకారించెమన।న్నా
రికిరమ్మనిమఱినా। గారవపున్ మగనివిడిచికారడవిఁగటా॥ 187

సీ॥ మగనిపైఁ గూరిమిమానిచేడ్పడుననదికలికిగాదది పాముటాలికిఁగా
ని। పెనిమిటిపైబాళిగనకవీడ్వడుననదిగోలగాదదిజముకోలగాని।
మనువునఁ గొన్నవానిని మేలుపడనదికొమ్మగాదదిపెనురిమ్మగాని।
చేపట్టువానిమచ్చికద్రెళ్ళమనునదినాగగాదదిజగజాఁగగాని।య
ట్టి వెలఁమకగాన్పించునరువుబరువు। చేయునెయ్యంబుకయ్యంబు
చేఁతరోఁత। పన్నుకోలుపులుపలుపులుబత్తిమిత్తి। యదియుజగము
ననొకఱయిల్లాలెతలఁప॥ 188

క॥ పడఁతికిమగండెచెలువము। తోడవున్ జుట్టంబువేల్పుఁదోడున్ గడ
కే। ద్గడయునుదానేగదయో। వెడపాఱుఁడనీదునుడులువినవె
కఱసవతా। 198

క॥ నెలలేనిరేయిపోలిక,। వెలుఁగులయొకిమీఁదుగానుపింపనిపగలున్।
బలె, దివ్వెలేనిమాడుగు। పొలకువ, గదమగనిబాయుపొలఁతుకబ్ర
తుకున్॥ 190

క॥ నేర్చితివిపెఱ్ఱ, రసికిన్। గూర్చినమెణకరివి, నీవుక్రొత్తడిపెం
పున్। గూర్చియెఱుంగకకఱతలఁ। దార్చ్పదవాయిటులఁబలికితల
ఁపకపాడిన్॥ 191

క॥ ఏలాజన్నెలు, తేగము। లేలా, కతలేల, నుంకులేలా, క్రుంకు। ళ్ళే
లా,యేలానోములు,।హా లెముఁదనమగఁడెవేలుపనుపైదలికిన్ 192

సీ॥ అగ్గిసాకిరిగఁగేలందినచెలువుండు పడఁతికిముంగొంగుపసిఁడిగా
డె। తొలిమినుఱెలగాఁగఁదోడుగొన్నవలంతిముగుదకుఁదెఱగం
టి మొదవుగాడె। నెలప్రొద్దులెఱుఁగఁదన్వలచినయొడయండునె

లఁతకుఁదలఁపుమానికముగాదె। పెద్దలారయఁదన్నుఁబెండ్లియా
డినప్రోడమగువకునఱచేతిముగితిగాదె। చిగురుబోఁడికిఁగనఁదన
మగనికంటె। నెక్కుడగువేల్పుగలదెయెందేనిదలఁప। నతనిబాసి
నయిల్లాలికరయనెల్ల। జగములుండియులేనియప్పగిదగాదె॥ 193

సీ॥ కాటిగస్తిల్లనాకాటపట్టయ్యెను బెనిమిటిదండనేదనరఁజేసి। గం
డుమెకాలెల్లదండు గుజాలయ్యెనోడయనినేఁబాయకుంటఁజేసి।
పులులదొండడులెల్లచెలులసందడులయ్యెఁజెలువునికడ నేనునిలు
టఁజేసి। మేఁచుహోవడులెల్లప్రోచుమేవడుల య్యెమగని వెన్నంటి
నేమనుటఁజేసి। మొగ్గులెల్లనునాకిటలగ్గులయ్యెఁ। గాంచితివినీవ
ముంజేతికడియమునకు। నద్దమారయవలెనెనాయొద్దనిట్టి। సుద్దు
లాడకుమవిపాడిచొప్పగావు॥ 194

క॥ మఱియుహరిశ్చంద్రునిద। బ్బఱిచేయఁదలంచియుపమఁబన్నెద
వీవా। తెఱగంట్లుగాధిపట్టియు।నఱలెన్నెఁగుడుపబొంకునా? దొ
రకలనే॥ 195

గీ॥ ఇటులనిడుగడదోఁపఁగా నెఱుఁగఁబలుకు। చంద్రమతిఁగాంచి
యామెనిచ్ఛలపుఁబేర్మి। కరిదివడియింకనో రెత్తుటరువుగాదు।టం
చుమదినెంచిమఱియునాయన్నుఁగూర్చి॥ 196

గీ॥ వారివారినెత్తిర్వాలదెట్లుండునో। యట్లుగాకమానదస్మనీకు। ను
డువఁజాలఁగరముఁ బడలితినింకయు। రాఁడుతేఁడునీరుదేఁడు
నేఁడు॥ 197

గీ॥ అనుచులేనివిన్నఁదనముదోఁపగనుండ। నంతలోనలోయలరసి
తేఁడు।నీరుదెచ్చితడుపుదారికిఁద్రాపిప్రో। యాలుఁగాంచిచనుచు
ననియెనిట్లు॥ 198

వ॥ పొలఁతీముందిఁక మూఁడుకోసులరుగఁ బొల్పారముక్కంటికిన్।
నెలవై, సింగపుటెక్కిరింతచెలికిన్నిల్లై, నిరాబార్లకున్।
వలనై, పున్నెపునిట్టయై, ముగితికిన్ వాటంపుఁగాణాచియై,।
వెలయున్ గాశియనంగఁ బ్రోలచటికిన్ వేవేగఁ బోవందగున్।199

గీ॥ అచ్చటికిఁబోయితగు తెఱంగరసితబిసి।యప్పుఁడీర్చ్చదమనితనయ
నుఁగుఁబట్టి। మూఁపుపైఁబెట్టుకొని వెంటముగుదఁ జెట్టఁ। బట్టికొ
ని తేఁడుసనఁగొంతవడికిముంమ॥ 200

సీ॥ తెలివాఁకనీరాడుచెలులమైనును తావిగిలుబాడు తెమ్మెరలలరపీవ।
విన్నంటుతిగకంటి వేల్పుకోవెలలపైఁగలపైఁడిసి గరముల్గానుపిం
ప। తెఱగంటిదొరక్రిందదిగఁగప్పుజా మెట్లుఁ బొనరించిరనవేల్మి
పొవలుదోఁపఁ। దెరువరులకు సేదఁదీర్చ్చదమను సైగదెలుపునా
నూఁగుమ్రాఁకులుచెలంగఁ। గనులపండువుదోఁపఁగాఁగనుచుఁజ
నుచు। నాడకాడకుదగ్గఱియల్లనల్లఁ। గాశిఁజేరిరి తేఁడునుగ్గలియు
లోహి। తుండువడుగఁడునక్షత్రకుండునంత॥ 201

క॥ అనిమార్కండేయుఁడుచ। కనిమాటలవిన్నమానికపుమనువు
నికిన్। విని చిననవ్వలికతయున్। వినిపింపుమటంచుఁదన్నువేవేఁ
డుటయున్॥ 202

శా॥ కొండల్ పిండియొనర్పఁగాఁదొడరునుక్కున్ గల్గుతో ల్వేల్పులన్
దుండింపన్ మఱి వారియూడలలఁదోడ్తోడుల్పఁగన్ వెండియేఁ।
చండీకోఁగడుబల్మిమీఱిమగటాసత్తైనెఱాయెత్తుమై।
గండున్ గాంచినతోరపున్ గుదియడాకైఁ దాల్చుపెన్వేలుపా॥ 203

క॥ తొలిఁ బ్రాప, మినుకు తెకఁ గలి। చలమడఁచిన చేఁప, బాము సంద్రపుఁ
దేపా। లలిమొగితిదాప, సోఁకుల। వెలువఱచినతూప, కాప, వ్రే
పసిపాపా॥ 204

మాలినీ॥ సిరిపడఁతిబోజుంగా, చేవరాకాసిగొంగా।
బిరుమలతలకట్టా, పేర్చు పెంద్రోవపట్టా।
ఉరుగొనములప్రోవా, యొప్పు పెన్గార్మితావా।
వరవుగరుడిరౌతా, వ్రాతపెన్వేల్పుతాతా॥ 205

గద్య॥ ఇది శ్రీనీలకంఠేశ్వరాభిధ పరమేశ్వరవరప్రసాద సంభూతస
కలకలాకుశలకులాలకులపారావారకళానిధి మండలమండ
నాయమానోర్వీ మండలాఖండ సత్కీర్తివిభవమండితగుం
డయశ్రేష్ఠి నామార్యకులసంజాత శ్రీమద్వైష్ణవసిద్ధాంతోద్ధా
రకాద్దంకి తిరుమలతాతాచార్యవర్య శిష్యప్రశిష్య వట్టివేళ్ళ
గోత్రోద్భవఅయ్యన కోటతిరుమలశ్రేష్ఠితనూభవ ఆంగ్లేయ
భైషజ్యకర్మచాతురీధౌరేయసరసకవితానికాయవిద్వజ్జనవిధే
యపార్థసారథిశ్రేష్ఠి నామధేయ ప్రణీతంబైన శుద్ధాంధ్రనిర్వ
చనకావ్యంబును సత్యవిజయనామాంకితంబునునగు హరి
శ్చంద్రోపాఖ్యానంబునందు తృతీయాశ్వాసము.

శ్రీ

—* చతుర్థాశ్వాసము *—

క॥ సిరివెంటనంటజగము। బ్బిరపడఁదబుసులును వేలుపులుబలుశ్రమము
లై। పరుగిడఁగవచ్చిమొసలిన్। బొరిగొనియేనుంగుమిన్నఁబ్రో
చినవేల్పా॥ 1

క॥ వినువాఁకయలలరవళికిఁ। బనుపడుఁగ్రొన్నెలుఁగునుమలపన్నికవె
లయన్। వినిచెమ్మకండునికొడుకి। య్యనువునవాగొంటిమాలిక
వ్యాలికతయున్॥ 2

తే॥ గీ॥ అటులనక్షత్రకుఁడులోహితాస్యుఁడనుఁగు। జంద్రమతియు
నుమటిహరిశ్చంద్రుఁడంత। వేడ్కఁబెనుమసనముఁజొచ్చివి
న్నవాఁకఁ। బొడగనఁగఁదాసియొక్కలిఁగడచిప్రోల॥ 3

సీ॥ కెందమ్ములజ్జలైకేలొక్కన నేనుంగుతొండముల్ కుఱుఁగుతొడలు
గాఁగ। నిసుకదిన్నియలుజానెనఁగుపిఱుందులై పొదలంగనుడి
గుంతబొడ్డుగాఁగ। తరఁగలమొత్తంబుతఱులై తలిర్చఁగనలతీవె
నాఁచునూఁగారుగాఁగ। జక్కవల్బలితంపుఁజన్నులై యొప్పఁగఁ
దోరంపుఁదూండ్లుకేల్దోయిగాఁగ। వెల్లదమ్మిమొగంబయి వెలయ
మీలు। కన్నులుగమీఱియొలనాఁగకరణిమెలఁగు। చదలుపఱతనుగని
హరిశ్చంద్రుఁడలరి। కేలుదమ్ములుమొగిచియిట్లోలిఁబొగడె॥ 4

ఉ॥ ముమ్మొనవాలుదాల్పుదొరముద్దుపడంతుక, ముజ్జగంపుమే।
ల్దిమ్మరి, పక్కిరౌతుబొటవ్రేలినిగారపుబిడ్డ, పంటలేఁ।
గొమ్మబెడంగుపైఁట, సిరిఁగొల్పెడిక్రొత్తడిమేలుబంతి, మా।
యమ్మజొహారొనర్తుఁగడునర్మిలిఁబ్రోవఁగదమ్మమమ్ములన్॥ 5

తే॥ గీ॥ అమ్మనీచల్లదనమునసలరి కాదె। బేసికను వేల్పునీర్వామిఁబెల్లు
సెకలఁ। గొఱలినవిసంపుటగ్గిని గ్రోలిమనుట। మేలుగొనముల
ప్రోకవోామిన్నువాఁక॥ 6

తే॥ గీ॥ తల్లినినుబేరుకొనినయంతట నెకొలలు। వడిఁబటాపంచలౌనిం
కఁబొడగనంగ। ఁగలుగుబాగెమటుండనీకడుపుఁజొచ్చు। వా
రికెంతయుఁబున్నెమవారిగాదె॥ 7

క॥ అనివారాముయ్యేటఁ।మునుకలునొనరించిబత్తిమునుకొనఁగజగం
బునకెల్లవలఁతివేల్పగు। వినుసిగదొరగుడినిజూచు వేడుకపడుచుఁ। 8

సీ॥ ఒకెడఁజౌవంచయకరంబులవేల్పు నెంచిలోననెసంతసించు వారి। నొకచాయముచ్చిచ్చుసెకలఁగూర్చొనిపట్టు రెకొనఁ దబమొనరించువారి। నొకపజ్జనెటిమోనమొల్యఁగన్నులమో డ్చియెలుకువలోచూడినెసఁగువారి। నొండెడరుచురాకదండ లఁద్రిప్పచుమినువెల్లిదాల్పుఁబేరొనెడువారి। నొకకడఁబ్రొ ద్దుపైఁజూడిఁజకనిలిపి। జోతలిడువారివేళొకచోటవినికి। యొదవఁబున్నెంపుఁబొత్తముల్ చదువువారిఁ। గనుచువారలు గాశియుకళముఁబట్టి॥ 9

సీ॥ చిటుతజవ్వనపుమై చెలువొప్ప, మొలముంజిదొట్టఁగ్రొమ్మడిపిరిచు ట్టుఁజుట్టి। జన్నిగట్టుబెడంగుజగ తేజుగాన్పింపముప్పేఁగుజందియ ములనమర్చి। జింకకళాసముల్ చేర్చి కేల్దమ్ముల, వడుగుకోలలఁజి ట్టితడుపులంది। పదటుక్రొందెలిబూదిపట్టెలునెమ్మేనసొబగొప్పఁ గాఁబిల్లజుట్టులొలయ। నొజ్జలొగినేర్పఁబనసలనజ్జములను। బ్రాఁ తమినుకులఁదవిలికవళ్ళువోక। మెకతకవసొరములఁజక నెటిఁగ। నుడువువడుపులఁబొడగనివెడలిముందు॥ 10

సీ॥ ఎకరాలఁ గోరాడు నేనుంగులను జూచి పాడవు తేరులకర్మిఁ గడవుఁ
బోఁగడి। సాహిణంబులఁ బెక్కు జక్కులఁ గనుఁగొని సూయాణ
పుందండు చోట్లఁ గడచి। తెలివాఁకతోఁ బుట్టువుల వాడలను దాఁటి
బచ్చుబాజాఱుల పఱపుఁ గాంచి। రాచయుప్పరిగల రవణమేల్ పరి
కించి పాఱులనల్లిండ్ల బంతికలరి॥ నింగిముట్టెడు గుళ్ళ యలంగము
లను। గనుచు నాహరిశ్చంద్రుఁడు దననెలంత। చంద్రమతిఁ గనుంగొ
ని కంటె జగములందు। నెందుఁ బేర్కొన్నయీప్రోలి చందమి
పుడు॥ 11

సీ॥ ఎన్నఁడేపున్నెంపు టేటనీరాడని చెన్నంటి తలఁదాల్చుమిన్నువాఁ
క। బిచ్చంబు చేఁబ్రొద్దుఁ బుచ్చెడి నిఱుపేదనిచ్చ నచ్చికమించుద
చ్చిసిరుల। బూవుఁబోఁడుల చెంతఁబోవనొల్లని పేడిసామేనఁదా
ల్చు లేలేమ నెపుడు। గఱకువాఁడిన వాలుకైమ వఁగనియళుకు పం
దము మ్మైనవాలుఁ బట్ట నేర్చు॥ మఱికి నెమ్మేను వాఁడయ్యు వెఱఁగుఁ
గొల్పఁ। దెలి మెఱుఁ రంగులమించును దెలివిలేని। మెమకయయ్యు
నురుసులకుఁజమువు నేర్పు। మించియిప్వీట మేనుజ్జగించె నేని॥ 12

క॥ అనిమఱియుమఱియు నవ్వీ। టనుగలపజ పెంపుఁ దనమిటారికినుడు
వన్। వినివడుగు హరిశ్చంద్రుని। గనుచు బళా యంచు గేలిగదురఁ
గనగుచున్॥ 13

సీ॥ ఎప్పుడాలినిదల కెక్కించుకొను వారు. చెనసియాళ్ళను బాడు సే
యువారు। బిడ్డనిచ్చినమామ బిలుకుమార్చెడు వారు చేసెడిజన్నం
బుఁ జెఱచువారు। జన్నిగట్టన్ననోఁ చంపఁ జూచెడువారు బికిరంపు
బ్రదిమి చేఁబేర్చువారు। ఒలికిమిట్టయనిల్వ నెలవుగాంచి నవారు
విసమానిమను గడవిసవువారు॥ దిస్పమొలవారు దయ్యంపుఁ దెగల

వారు। వేఁడిచూడ్కులచేవిఱ్ఱవీగువారు। నగుదురిటఁద్రెళ్ళువార
న్ననందుఁదలఁపు। నరసినగిఱేఁడుతనకూర్మియతివఁగూర్చి॥ 14

సీ॥ కొండలోకుఱ్ఱుమ్మడిబెండులై దొర్లవావిరినేఁడుగాడ్పులువీచెనేని।
సంద్రంబులింకనజ్జమునయ్యె యీరాఱురూపులబేరెండఁజూపె
నేని। నింగిఁగారొక్కని యొక్కనెగ్గడంబున మొయిళ్ళట్టెయేఁడు
లుజడిఁగొట్టెనేని। ముజ్జగంబులనీళ్ళముంపఁగడళ్ళేడు వల్లడిగొన
మీఁదవచ్చెనేని॥ గడకుజగములద్రుంగింపఁగడఁగునాఁటి। నలువ
మాఱుపులెన్నియేఁగలిగెనేని। వణఁకదెంతయుఁదనుకదుమునుకువ
డము। చేటుఁదారొక్కనదిప్రోలుచిగురుబోఁడి॥ 15

క॥ వెలఁదీయివ్వీటికడ౯। వెలసెడివెలివాఁడకొలపు వేఁదముతో
నే౯। దలమొందఁడించుకయునల। వెలియేనుఁగుమావటీఁడువిను
పున్నెమున౯॥ 16

సీ॥ పడ్డలివ్యొడవేల్పు గిడ్డలవెలిబెట్టుమోకలిచ్చుటఁదెల్ల ద్రమ్మఁకుతె
న్నుఁ। గుంటలిచ్చొటమింటినింటలలోఁగొనుజాలిందుఁదలఁపురా
జాలఁగేరు।గుట్టలిచ్చుటవెండిగట్టులఁగడనెట్టు మేడలీకడజేజెవీడు
లరయు। మానుసుల్ తెఱగంట్లబానిసలుగఁగొంద్రునిలువుగొంటి
టిముత్తివిలువగంట। చెలియయిప్పనుమసనంపుఁజెలువొకింత। నె
న్నఁగాజేజెదొరయొజ్జకేనినలువ। కేనివేనోళ్ళఁగలచిల్వకేనిఁదర
మె। యనిహరిశ్చంద్రుఁడెఱిఁగించు చవలఁజనుచు॥ 17

సీ॥ నలుమవారంబులనరగతమ్మెటలబల్దిమిడిమిద్రమోఁతలతెవసెలంగ।
నెడనెడలోని దద్దడములగంటలగలుగల్లుసద్దింతగ్రందిలంగ। రవ
ళించువచ్చతోరణములగరగరవీనులకొక్కింతవిందుసేయ। సొర
మేలుపడఁగఁబూజరులువల్కెడుతొంటిపలుకులకలకలభ్రాంతికో

నఁగ। బత్తులటఁగప్పురంపునివాళులీయ। వెలయుముక్కంటిక్రొవె
లనలరఁజొచ్చి। యందునవ్వేల్పుపొడగాన్పునందఁదాను। జెలి
యుఁగొమరుండుదటియలోపలికినేగి॥ 18

సీ॥ బుత్తిముత్తులప్రోవమిత్తిమొత్తిన చేవగలజాణసంద ప్రెక్కణపు
గాణ। తలనొప్పవెలిజాలుమొలఁగప్పఁబులితోలుఁగలదంటతబు
సులకలిమిపంట। మేనఁబాములుప్రేలఁదోనగాములు గ్రాలఁబోద
లుజాబిలిదాల్పమొదలివేల్ప। కప్పుకైదువతేఁడ మెప్పుకైదువ
ప్రోడమరుగొంగగట్టుమోపరియనుంగ। గొరురాకాసిమ్ముడియ
నికానివాఁడ। నివ్వటిలులిబ్బియేలికనేస్తకాఁడ। కడఁదివేలుపుద
ళవాయిఁగన్నవాఁడ। చెన్నుమడికాసుగట్టురామన్నకాఁడ॥ 19

శుద్ధనిరోష్ఠ్య సీసము॥ తిగకంటిసెగఁజిల్కతేజిజాణనడంచినట్టికీరి
తిఁగన్నదిట్టరాయ। తానరక్కసిడింగరీనియానతినింటలెంకయై
కాచినజింకదారి। తనకంటెలాఁతిలేఁడని హెచ్చియెనసినతాఁ
తజెండాడిన దండిదంట। తెఱగంటిదాఁటెల్లయెఱఁగఁగ్రచ్చ
ఱనాఁచికడలిచేఁదానినకడఁదిజెట్టి। తనియనెచ్చెలికాయకన్దర
టకలరి। యెన్నికఁగడానితెట్టలనిచ్చినట్టి। జేజెతెలిగడ్డయెత్తైఱ
చేగకాఁడ। సిరిదలిర్చెడిజక్కరచెలిగలాఁడ॥ 20

మదనవిలసితము॥ మలకొమరితకున్। వెలయఁగనెఱుకన్। దెలియఁ
గఁబలుకన్। గలిగినవలఁతీ॥ 21

కుసుమవిచిత్ర వృత్తము॥ నుమటనునిప్పుల్ నుసుమునగ్రాలన్। బొద
లినచేవన్ బులితొలివేల్పున్। సదమదమొప్పన్ సలిపికరంబా।
ముదిపసింతోలున్ మొలగలవేల్పా॥ 22

కందగర్భితమణిగణనికరము॥ నిడుపలతో డవుల నెఱిఁగొని పెడక్రొం
బెడిదపుటడిదముపిడికిటనడరన్। దొడరుచుఁగడిమినిమడుకలఁ
బడవన్। బడఁజెడఁగెడపినవడిగలబిరుదా॥ 23

తోదకవృత్తము॥ మననముకూరిమిమన్నముగాఁగన్। బసుమముమై
కలపంబయిక్రాలన్। ఓసమఱుతన్నగవీఁకఁదనర్పన్। బసవ
హుమాపయిఁబమ్మెడు వేల్పా॥ 24

అలసగతివృత్తము॥ తొలినలువఁగోరి నెఱి,దోరమగు మెప్పుల్। గలు
గఁగనికావరముఁగాంచి తెఱగంట్లన్। సొలయనలయించునల
సోఁకు తెగఁబోరన్। వెలసిమడియించితివి వేల్ప నెలదాల్పా॥25

దండకము॥ ఓ మేటి వేల్పా, జగాజింకదాల్పా, నెఱా మేలుచాల్పా కరంబొప్పఁగా నేఁడు నిర్పేదకున్ మ్రోలఁబెన్నిల్చిప్రోవబ్బుచందంబునన్ నేనునీప్రాపునంజేరఁగంటిన్, రువారంబునన్ మేలుగైకొంటి, ఁబున్నెంబునన్ మంటి, ముక్కంటి, యీ వేగదాముజ్జగంబెల్లఁబుట్టింపఁగాఁ గూర్మిరెట్టింపఁగా నల్గిగిట్టింపఁగాఁగల్గు మున్నీఁడవయ్యా, నిరాబారిజయ్యా, పురాయించినీహజ్జకెందమ్ములన్ వెండినీమిన్నుజుట్టుంగనుంగోఁదలంపొంది మున్నోలివెన్నుండునున్ దమ్మికన్నుండునున్ బన్నిదంబెన్నియీ రేడుపట్లన్ గడున్ రోసితారెంమనన్ గానకేపీడరే, యోడరే, పట్టు, పున్నెంపునిట్టా, కొలల్ నెట్టుదిట్టా, సుకంబిచ్చుపట్టా, తొలిన్ జేరిమైబల్మిరోకల్మియున్ జెందఁగాఁగోరి, రేద్రిమ్మరుల్ మీఱి, రాయంచవార్వంపువజ్జీరునిన్ గూర్చి. డెందంబునున్ జేర్చి, లోచూపునన్ దార్చి, వేవేనవేలేండ్లుదట్టంపుఁగాటిన్ దిరంబైనజోగంబుఁగావించి బల్మెప్పులన్ గాంచి సోలంబునన్ మించి, వేగం

టివేరంపుఁబంచాణపున్ జాణచేసంతముప్రోలుఁగట్టించియందముం
డియవ్వారిఁగ్రొవ్వ్వానిజేజేలపైఁగూడిదండెత్తుటో, చిల్వరాతే
నిపైదాడిసాగించుటో, మూలవజ్రీలపైఁబూని సూయాణమున్
బంపుటో, జోగిసింగంబులన్ గాంచి కొంజించి పెన్రాయిడిన్
బెట్టుటో, సామలంబట్టుటో, పేదలంగొట్టుటో, ముజ్జగంబిట్లు
పాలార్పసైరింపమిన్ వేల్పులున్ బాసవాల్మోఁకలున్ బీతిఁబం
కించినిగ్గాంచి తారెల్లరాకాసిరాపాజు చేఁబడ్డపాట్లన్నియున్
విన్నవించంగనవ్వారియాత్రంబులన్ బాపఁగా నెంచి, తోరం
పుబీరంబునన్ మించి, యోలిన్ జగంబొండు పెన్బండివై, ప్రొద్దు
రేఁగుస్మరుల్ గాడిగాండ్లై, వడిన్ బ్రాఁతమిన్నుల్ దువాళించు
వార్వంబులై, నల్వ తేర్గోలువాఁడై, లలిన్ జన్నపున్ దిండ్లుదండై,
తలిర్వంమురంబున్ గరంబొప్పఁగాఁ జేసి, మేటిల్లఁగాఁ బక్కి
రారౌతుఁ బేరమ్ముగాఁ గూర్చి, వేమాసియత్తుల్వతోల్వేల్పులన్
ద్రుంచవా, నించవా వేడ్కసీముజ్జగంబందు, విజ్జట్టుఈఁడా, సి
రుల్ పెట్టుప్రోఁడా, తొలిన్ సోఁకులున్ వేల్పులున్ జేరి మున్నీరు
ఁద్రచ్చంజగంబబ్రమున్ జెందమిన్నన్నునోకుర్మ్మడిన్ నాకుచున్
గాల్పఁగానచ్చునాపాలసంద్రంపుఁజేఁదంత నోరూరఁగాఁ జీల్చ
వాప్రింగ కద్దానితోల్మ్మాలప్రోలేలురాదిట్ట జాసౌరునందంబుఁ
గాన్పింపఁ నై సేఁతగాగుత్తికన్ దాల్చవా, గట్టురావిల్లుకాఁడా,
యనిన్ మెప్పులన్ గన్నవాఁడా, దిటంబొప్పఁగా నెప్పుడున్ గొల్చి
నీబత్తుఁడై మించుబల్జోగిరాపట్టినిన్ బట్టిరాపెట్టి మిట్టాడుమ
త్తిల్లుమిత్తిన్ వడిన్ మొత్తవా, గిత్తరారౌత, నేనేకదా యెల్ల
ఁబుట్టింపఁగాఁగల్గు దిట్టండనంచెంచి పేరామికన్ మీఱనేకారు

బంగారపుంబొజ్జసర్దారినిన్ బుఱ్ఱెచెండాడవా, పెక్కణంబొ
ప్పుఁగానాడవా, పొడవా, చెట్టలన్ జీరిపూగిట్టలందాల్చి పైడా
యురాచిల్కతేజీమనేదారినీ కంటిమంటంబొరిన్ దేర్పవా, యే
నుంగురాకాసివానిందలంకించిపోకార్పవా, సేమమ్ముగూర్ప
వా, సామి, జన్నంపుసూడా, నినున్ జిల్వతేఁడల్లజేజేలపెన్నొజ్జ
యున్ నల్వపూబోఁణియున్ దిన్నఁగా నెంచియగ్గింపఁగాఁజాలరిం
కేవితం బొప్పనే నేర్తు, మువ్వేల్పువేల్పా, జొహారుల్ జొహా
రుల్ జొహారుల్ గడున్॥ 26

సీ॥ బొమ్మయబ్బురమొప్పనిమ్ముగాఁ బలుకులజాణయైప్రబలినచందమ
రయ। వఱలియుప్పరవీధి వాఁడువింతగఁదీవివేల్పులఱేఁడైనవిత
ముఁదలఁప। కాయకన్నొక్కనటియకజమొప్పనెన్నికఁబెనులిబ్బ
లందిపెత్తనముఁగంట। వేసాలమారితా వెఱఁగొప్పఁగానొక్క వె
లిదీవిరాకన్మినలరుకెన్న॥ నీదుకనికరపుంజూడిక్కఁ గాదెమఱి
యుఁ। గొండబెండుగబెండునుగొండగాఁగఁ। జేయఁగలిగిననేర్పు
నుజేవఁగన్న। వాఁడవెంతయుమెచ్చినవాలుదాల్ప॥ 27

క॥ మెట్టినదివెండికేలం। బట్టినదదిపైఁడియనఁగమడికాసుమలన్। బ
ట్టముగనందిబంగరు, గట్టున్ విలుగాఁగఁగేలఁగలిగితివనుచున్॥28

సీ॥ జగములవెలిఁగింపఁజాలుకన్నుగలానికి దివ్వెలోకయింతయెక్కు
వగునె। పూపజాబిల్లిక్రొంబుప్పంపుదారికి యలరులుంపమిఁజె
ల్వమలఁతియగునె। దిసమొలతెఱగంటిదిట్టకీముదినేతవలువలేమి
కొకింతవన్నెచెడునె। యడుగంటనట్టిమిన్నడుగుమోపరికియలం
తిసిరిడమిఁగొఱంతపడునె॥ మెసవనాపోవకాఁకట విసముఁగొ
న్న। వలఁతికీపండ్లుతనివినీఁగలవెయ్యైనఁ। జందనకునూలిపోఁగ
న్నచందమునను, నున్నకొలఁదికిఁబూజింపనుఅవుగాదె॥ 29

క॥ అనిపలుతెఱఁగులఁగ్రొన్నెల। ననదారిన్‌గొలిచితేఁడునవలయు
ఁగొమరుం। డునునలఁతదీఱదేవళ। మునసించుకతడయవడుగుము
నుకొనుకినుకన్॥ 30

క॥ రావెంమనొడమెఁజేర్పవు। కోవెలఁగనియింటికంబెగుడిపదిల
మునాఁ। దాపుకొనిప్రొద్దుగడపఁగ। నేవములేమేమొపలుకనేర్చి
తివరయన్॥ 31

సీ॥ ముయ్యేటనీపూఁటమునిఁగివచ్చి పసిండినోసఁగెదనేనంటివొక్క
నాఁడు। నెలదాల్పునీప్రొద్దుగొలిచిపల్కినపల్కుఁదక్కింతునంటి
వీవొక్కనాఁడు। గట్టుకూఁతునునేఁడుకాంచి యీఁగలయప్ప
రొక్కమెన్నదనంటివొక్కనాఁడు। నెలకొన్నకడమవేల్పులఁ
జూచియిపుడురోలెక్కచెప్పెదనంటి వొక్కనాఁడు। తేఁడతే
పుమాపనియెల్లినేఁడటంచు। నప్పుముప్పనియెఱుఁగక త్రిప్పఁగడఁ
గె। డౌరపీనుంగుతోడజాగారమయ్యె। నాకునీవెంటఁబడిసొత్తు।
జేకొనంగ॥ 32

మ॥ గడువున్‌డాసెను, గౌశికుండిఁకపయిన్‌గాతాళపుంబేరిమిన్।
వడినేతెంచి, పసిండిదండితివె, వేవంబోయురాదూకలో।
తడుపుందాల్ప, యటంచునన్నడిగితాదట్టింప, నేనేమొగం।
బిడుకొంచింకయులేదటంచు, వినితానేమంచునన్గిట్టునో॥ 33

క॥ నేనీవెంబడివెతలకు। లోనైవచ్చినదిగాక, లుగచెడి, నీకై। నేని
పుడుకౌశికునిబి। ట్టానన్‌బడిమ్రగ్గవలసె, నారాతుదకున్॥ 34

క॥ తానముఁదబమున్‌వేలిమి। నూనితి, ఁదొలిచదువులెల్లమఱచితి,
సందెల్। పోనయ్యె, నీదువెనుబడి। కానసీమలనుదిరిగికాఱియ
ఁబడుచున్॥ 35

క॥ విడిముడిఁగూర్పవు, లేదని। నుడువవు, కౌశికుఁడునన్నునొప్పించె
డిసొ। మ్మిడుమని, మీనడుమనునే। నడకొత్తునబడినపోఁకనైతిఁద
లంపన్॥ 36

క॥ అడిగినవిసువకయిదిగో। యొడమెనొసంగుమనటందు వూరకర
యనీ। కడనొకఁగవ్వయునునగ। పడదెమ్మెయిరవడిఁదీర్చపంచె
దొనన్నన్॥ 37

గీ॥ గోరఁబోవుపనికిగొడ్డలిఁగొనుచంద। మల్లనాఁడుతబిసిబల్లిమనకుఁ।
బొల్లొకింతనుడువఁబోఁగల్గుదానికి। నింతసేసికొంటివెఱుకమాలి
38

శా॥ ఐనన్గర్జముమించలేదిపుడు, తేఁడానాఁడెయప్పంతయున్।
నేసీనేయని, యేదిలేదనుము, నీనేరంబులన్సైఁచివి।
న్నాణెంపున్జడదారికౌశికుఁడుగ్రన్నంజీరినీకేల్పడిన్।
రాణింపన్సెలవిచ్చు, నీకతనిమేల్ప్రాపందఁగాఁగల్గెడున్॥ 39

ఉ॥ నావుడుతేఁడువల్కెఁదగునాతొలినాడినమాటదాఁట, నే।
నేవహిన్నైనఁబాటువడియీఁకొనఁగల్గినయప్పుఁదీర్తుఁగా।
కీ, వెఱఁగించుమాడ్కిఁబలుకేఁగుదునే, యదియొక్కపాడియే,।
యోవడుగా, యిఁకన్నెలగనోటిలకిచ్చెదనేఁటతేపటన్॥ 40

క॥ అన,మ్ముంజదారి, తెనిం। గని, నీవెతలరసిమేలుగదురఁగనిట్లం। టి
నిగాక, యేలనాకా। పని, కందకులేనిదురదబచ్చలికేలా॥ 41

క॥ బొంకననిప్రతినదోఁపఁగ। బింకంబులువలికితుదకుబేరజమేమో।
యుంకించిచేయఁదలఁచెద। వింకన్నుడికారముడిగియిమ్మీసొమ్మున్॥
42

తే॥ తడవు వేచితి నిఁక నొక్క యడుగు నేని। గదలనీ నన్ను నా సొత్తు గడ
నపఱచి। యిచ్చినన్నాని, నీతోడఁ జెప్పు టేల.। వచ్చు నేమంచి మా
టలవలన నప్పు॥ 43

చ॥ అనవుడు ఱేఁడు వల్కెఁ, బడఁగా, తొలి నుండియు నన్ను నా వెతల్।
గనియు, నొకింతయున్ మదిఁ దలంచక, నేనిపుడీకి సొత్తుదాఁ।
పన మొనరించుకొన్నటులఁ బల్కెదు. నిన్ను బ్రామియెంచు నేన్।
జని యొడమేన్ గడించితినె, సైఁచుమ యొకించుక యిచ్చిపుచ్చెదన్।.44

గీ॥ అనుఁడు నీ వెంటఁ దిరుగాఁడు నాలుబిడ్డ। లెన్న నీ సొత్తుగారె, సొమ్ముఁ
దలంచి। వారిఁ దెగనమ్మి తేకయుండెరి కేని।కుడువ యిడియుకిఁ జను
దీర్చికొనఁగ రాదె॥ 45

గీ॥ వెన్న నిడికొని నేతికి వెదకినట్లు। విలువఁ దగు నాలుబిడ్డల కలిమి నొద్దఁ
గలిగియును, రోయుచున్ జేత నెలగ లేదఁ।టంచు, నటమటింపఁగని
ట్టులాడెదీవు॥ 46

మ॥ అనినక్షుత్రకుఁ డాడినన్ గలఁగుచున్ హాయంచు వేఁదూలి, యే।
మన లేకొదల వ్రాల్చి, వందురుచుఁ గట్టా యెట్టి మాటన్ వదన్।
వినఁబాలైతినటంచుఁ బేరనరునన్ వెల్వెల్లఁబోఁ, గాంచి చ।
య్యనసేదన్ దగఁ దేర్చి చంద్రమతి నెయ్యంబొప్పఁ దానిట్లనున్॥ 47

గీ॥ నేల నాలుగు చెఱఁగుల నేలిమంతు। గ్రాలఁ గన్నట్టి కట్టుపకాసువీ
వు,। వెండి నెట్టికసిలవు బేలవగుచుఁ ।బనవుచువె, నేఁడు తగు నేఁత
బాసియిటుల॥ 48

క॥ గంటిత్తు సైఁచు నాపైఁ। గంటె నయకువ నినఁ బరువు కాఁడొర్పునె,
తా। నింటరమందక, నెమ్మిలి। కంటన్ నీరిడిన వేఁట కానికిముద్దే॥
49

క॥ నేఁడీతబిసికొమారుఁడు। పోఁడిమిఁ జెప్పిన తెఱంగు పొందగు వెత
ం వా,। ఈఁడా! తనమగనికి దెస। మూఁడినతఱిఁ దోడువడని ముది
తయ దేలా॥ 50

క॥ పోలం జూచినఁ దమివిడి। యాలనకిటనున్ననమ్మి, యప్పఁబసిండిన్।
వాలూరకిడుటతగు, నది। మేలైన తెఱంగుఁ జేయ మేకొనుమను
డున్॥ 51

చ॥ కలికిరొ యేటికిక్లైడఁదగాఁడఁగముల్కలఁబోలు కాఱులన్।
బలికెద, వెందు నేనిఁదనపైదలినమ్ముడుబుచ్చు వెఱ్ఱియున్।
గలఁడె జగంబునన్, దలఁపఁగన్ వినఁగూడనిసుద్దులివ్విఱ।
ట్టాలయఁగ నాడెఁబోవడుగఁడొంటమి, నీకునుబల్కఁజెల్లునే॥ 52

చ॥ అలమట నెన్నియేని వెతలందియుఁదానెపుడాలుబిడ్డలన్।
జెలిమిని బ్రోచుటొప్పునల సేఁతయటుండఁ, బసారుబండమున్।
బలెనను నమ్మిరోఁబడసి పాఱునికిమ్మని పల్కెదేటికీ।
కొలకొడి గట్టఁజేసెద వుకొమ్మరొ నన్నుదలంప కెంతయున్॥ 53

సీ॥ మగఁడంగదను చోఁగినొగిలియున్నఁ బడంతిగా కెవ్వ రాదటఁగాం
చువారు। చెలువుండు దెవుల మైఁజిక్కియున్న నెలంతగా కెవ్వరో
దార్చి కాంచువారు। పెనిమిటి దఱిఁద్రొక్కి పనువుచున్న మడంతి
గా కెవ్వరకఱఁగాంచువారు। తనుఁగొన్నవాఁడింత దాఱియు
న్నఁబొలంతిగా కెవ్వరోపికఁ గాంచువారు। కలిమి లేములఁబా
యంపు బలిమిముదిమిఁ। గలికిగా కెవ్వర్తిలిఁగాంచువారు। మఱి
యుఁబెన్మిటిసామేను తెఱవయనఁగ। నెఱిఁగియును బల్కఁదగవె
నీకిట్లు నేఁడు॥ 54

క॥ కనికరముఁ ద్రోచిపులుఁగులఁ। గనికరమున్ గలఁచి కుత్తుకలఁగోసి

వెసన్। మనుగడబుచ్చెడుబోయయు। వినవొల్లండీకడింది వెడన్న
డులు చెలీ॥ 55

గీ॥ ఆలినమ్మినకటికపేఁడాయటంచు। నెల్లరును వ్రేలఁజూపింపనిందునం
మ। మాఱుపాల్పడిపదవికిఁదొలఁగికలఁగి। బ్రతుకుటదియొక్క
బ్రతుకె చెప్పకుముదని॥ 56

తే॥ గీ॥ అప్పుఁదీర్పమినిక్కంబుదప్పననుచు। మనికితంబంమనాడెం
దమును మఱంత। తలఁకఁజేయకుకడుబెట్టిదములువలికి। మగు
వయనఁజంద్రమతియంతమగనిఁగాంచి॥ 57

తే॥ గీ॥ ఆలిఁబ్రోచుటతగవగునంతకంటె। నాఁడిబొంకమియొక్కఁడు
పాడివినవె। పుడమిచెలియొండుకల్లరిఁబుచ్చియెట్టి। చెనఁటి
నేనియుఁదాసైఁతుననినపలుకు॥ 58

చ॥ సరగుననాలినమ్మినదొసంగదితా నెటులైనఁబ్రాచితం।
బరసితొలంపవచ్చుఁదొలినాఁడుకొలందికిఁదప్పుదోసమే।
సరబడినేనిఁబాపుకొనఁజాలఁడెఱుంగవెనల్వయంతవాఁ।
డిరవిటలేకపెంపెడలఁడేమునుదానొకకల్లపేరిమిన్॥ 59

క॥ దొరువునకుఁగట్టపసనై। మురువునకెలజవ్వనంపుమురిపెముపస
మే। లరువునకునెఱుకపసనుడి। పరువునకున్ నిలువరంబు పస
యెందేనిన్॥ 60

సీ॥ కొమరారునీటిపల్లములునూఱిటికంటెవిరివిఁద్రవ్విన యొక్కవెం
చమేలు। విరివిఁద్రవ్వినవెంచలరయనూఱిటికంటెనడపింపనొక్క
జన్నంబుమేలు। నడపింపఁగలుగుజన్నములునూఱిటికంటె కొల
ముఁబ్రోచెడునొక్కకొడుకుమేలు। మఱియట్టికన్నకొమాళ్ళనూ
ఱ్వురకంటెనిలువరంబగునొక్కపలుకుమేలు॥ సరవిమాఱాలు.

వార్వంపుజన్నములను। నిష్కవంబును ద్రాసుననిలిపితూన్న। బ
రువుచేముల్లుసూపునిబ్బరమువలన। నట్టినిజములంతిగఁ జూడనగునె
మఱియు॥ 61

క॥ మనువెనయించెడితఱిఁ జెలి। పెనిమిటిసొత్తనుచుఁ దెలుపు పెద్దల
పలుకుల్। వినవేయమ్మయిననునీ। పనికిఁ వెలకమ్మఁగంటపాడియ
కాదే॥ 62

మ॥ తనమే నేనిఁదోలంచి పెన్మిటికిఁదద్దఁ గీడుదప్పింపఁగాఁ।
జను లెందుఁ నెఱపాడిపైదలికినెంచంగానఁబంటింపక।
ప్పనుదీర్పఁ వెరవొప్పవిల్వవడనన్పెనిచ్చియమ్మంగవ।
చ్చినసొమ్మిచ్చినవిల్వకుఁ వెరవుము న్జైకూ ఱడిఁ వెండియుఁ॥ 63

తే॥ తానొనర్చినపున్నెంబుదక్క మేను। దొరఁగిననునుంగుఁ జెలులు
బంధుగులుమఱియు। బ్రతికినన్నాళ్ళు తెమ్మనిపడసికుడిచి వెలయు
నీయాలుబిడ్డలు వెంటరారు॥ 64

క॥ వగదెంచి నేఁడు నాపైఁ। దగులంబెడసేసిపాడితగువరసిననుఁ।
దెగుబడినిడుమని కేల్గవ। మొగిడిచితను వేఁడుకొనెడు ముగుదఁ
గనుచుఁ॥ 65

గీ॥ అల్లనాఁడుకటికవైనిచ్చు నేర్చెడి। కారుచిచ్చుఁ జొరఁగగదిమినట్టి।
కోడిమెలానికొక్క కడిఁది చెద్దుంబెయి। త్తలఁపుగొనుట నేఁడుత
లిరుఁబోఁడి॥ 66

క॥ మున్నే బాముల నెవ్వరి। కన్నం బెంచితినొయిప్పుడగడందితినే। ని
న్నమ్మియింకముందే। బన్నమువడియెట్టికొలకుఁ బాలౌదునొకో॥76
సీ॥ కలికిమోర్తుక మేనఁగలపంబులనలందగరిత మోర్తుకచల్వసుర
టిపీవ। పడఁతిమోర్తుకమేనఁదొడవులుగై సేయ వెలఁదిమోర్తుక

తావివిరులుముడువ। నెలఁతయొర్తుకకష్మనెలవత్తులందింపఁగ్రా
గ్గంటియొర్తుబాగాలొసంగ। నువిదయొర్తుమెఱుంగుటుదిరిపా
వలమర్పనండనొకఱితగ్గైదండనీయ। నెన్నికకుమీఱఁజెలులుక
న్పన్నమెలఁగ। నూడిగంబులుసేయఁగ్రొమ్మేడలందుఁ। జలువనెల
జాలనెలవులఁగలిమినొలసి। నట్టినీవొకఱికివరవగుటయొట్లు॥ 68

సీ॥ చొరరానిదట్టంపువిరివికారడవులు బోఁటిరో నాకెలదోఁటలయ్యె।
నెరగలినెనయబిట్టేరియఁగాచిన యెండలింతిరో నాకురేయెండల
య్యెఁ।బఱవుగట్లకడిందిపడుకురాపజ్జలుచెలియరో నాకుఁబూసెజ్జ
లయ్యెఁ। బెల్లగిల్లినవేరువెల్లంకికసుగడ్డలు విదరో నాకుమేలోరెమ
య్యె॥ గరితరో నాకుమెకములుకాఁపులయ్యె। నన్నురో నాకుఁగా
ర్పట్టుమన్నెమయ్యె। నిన్నుఁగవగూడికానలనున్ననాఁడు। అకట
నిన్నెట్లునేఁడుబాయంగనేర్తు॥ 69

చ॥ పరఁగఁబసిండిమేడలబవంతులఁజెంతలరానెలంతలె।
ల్లరుఁదమిఁగొల్వఁగల్మివొదలన్సుకమందిననిన్నుఁగానలన్।
గరువలవెంటఁదెచ్చినదిగాక, తొడింబడఁగారుటగ్గిఁపైఁ।
బరపియుదానితకుఱవకుఁబాల్పడితిన్నినునమ్మఁగాఁదుదిన్॥ 70

క॥ వేడబమనితలఁచకనిను। నేఁడొకనికిఁదొత్తుగాఁగనెనరూడ్చి క
టా। రోడకొఱననమ్మఁగన। న్నాడించిననలువనేమి యనఁదగుఁ
బోలఁతీ॥ 71

క॥ అనిపలుతెఱఁగులవగలన్।బనవుహరిశ్చంద్రుఁగాంచివడుగఁడుమి
గులన్। గనరువడియింకయునుసొ। మ్మొనగూర్చెడువెరవుఁదలఁ
పకుండుటయురవే॥ 72

క॥ ఒఱపొప్పఁగల్లపసిఁడికిఁ।గఱకులు మెండనఁగనీవు కఱటిదనంబుల్।
మఱుఁగిడి నిజమేమఱనని। తఱిఁబుచ్చుచు జాఱుఁజూ చెదవు కద తె
లిసెన్॥ 73

మ॥ ఇఁకనిన్నాఱి చినూట లేటికిటము న్నెయోర్చితిన్ జాలు, నీ।
సకివో నమ్మెదొ లేక నీవె వెలకో జన్ బోదువో, వచ్చి సా।
మ్మొకయింతేనిఁ గొఱంత కాకిడుము నీయోదార్పులన్ బ్రొద్దుపు।
చ్చక ఱేఁడాయని, దట్టిఁ బట్టి దొరబాజా ఱెకల్ నెట్టెన్ వడిన్॥ 74

ఉ॥ నెట్టి, కబాయిఁ బట్టి చెలినిన్ వెలకమ్ముడు వచ్చిరొకల్ముల్।
బెట్టుము పెట్టకున్న వెత పెట్టెదఁ దిట్టెదనంచు గట్టివా।
కట్టిడిఁ బాఱుబొట్టె మదిఁ గాడఁగ నాడి బజీతు సేయ, న।
ప్పట్టున నున్న వారపుడు పాఱికనుం గొనవచ్చి ముందఱన్॥ 75

సీ॥ తలిరుఁ బాయము వానివలఱేని చెలువూని మెలవోని తేజుచేనోల
యువాని। పఱపు పేరెదవాని బంగారుసింగారముం గేరు మేని
సొబు రంగు.వాని। నిడుద చేతులవాని నెలతీరు వెలజీరుపొలుపారు
నెమ్మోముకలిమి వాని। నలువుమీఱినవాని నందంపుఁ జిందంపుఁ
జందంపుఁగుత్తుకఁ జెందు వాని। మొలకమీసంపుఁదళుకుచేఁగులు
కువాని। నీలిరంగులనిడివాలు నెఱులవాని। నేనికగుగాని మెకపు
రాకొనువాని। నరసియెవ్వాఁడొయనిసందియంబువడుచు॥ 76

సీ॥ తలిరువిల్తుఁడొ కాఁడు తలిరువిల్తుండేని వలనొప్పఁ జిలుకరావార్వ
మేది। చలువఱేఁడొ కాఁడు చలువఱేఁడేని మేన్గాఱిలం గనందం
పుఁగందదేది। గట్టుసూడొ కాఁడు గట్టుసూడేనిఁ జేవఱలునూఱం
చులవాలదేది। వెన్నుండొ కాఁడల్ల వెన్నుఁడేనిఁ దలిర్పు చెలువంపు
బలితంపుఁజిందమేది। పచ్చఱెకల పులుఁగుఁ బోఁబుచ్చి మచ్చా।దు

డిచిమగఱాలవాఁడికైదువఁదొలంగి। వలమురిని బాసివచ్చునీనలు
వురందు। నొకఁడుగానుండునీతఁడింకొకఁడుగాఁడు॥ 77

సీ॥ ఈ లేమ యెవతో తొల్సూలవటారంపు మన్నియ ప్రేముడిమఁగువయే
మొ। ఈయింతి యెవతొకో రాయంచ వార్వంపు రవుతురువారం
పురాణియేమొ। ఈబిడ యెవతొకో జాబిల్లిపూదాల్పు చెట్టబట్టినగ
ట్టుపట్టియేమొ। ఈగోల యెవతొకో వేగంటి తెఱగంటిసైదోడు సిరి
దొరసానియేమొ। గాక యీచెల్వ మానిసిగరితలందు। జక్కులం
దును వేలుపుఁజానలందు। ఁబక్కిదొరవంగడంపు రాపడఁతులం
దు। నెందుఁగనుఁగొని యెఱుఁగము మున్ను మనము॥ 78

సీ॥ మోముగాదిది నిండుసోమానితోలిఁ బాముగాముగాననిచందమా
మగాని। కురులుగావివి నీలిసిరులడాల్గల తేఁటిపరులదార్కొనుక
ప్పుటిరులుగాని। కనులుగావివి యెల్లవనులసాకిరి చెమ్మిదొనలవిచ్చి
నతమ్మిననలుగాని। మోవిగాదిది మేలుతావిపట్టగు కావిదీవెఁగాచి
నకెంపుతీవెగాని। మించుమెయిగాదు నిలుచు క్రొమ్మించుగాని।
కొమ్మగాదిది నుడిపైఁడిబొమ్మగాని। యనుచు నవ్వాడవాడల నరిది
వడుచుఁ। జేడెలారసి యచ్చోట రాచిఱుతఁగాంచి॥ 79

గీ॥ పాలబుగ్గలు చేరెలక్రాలుగనులు। మొలకనూఁకటులపరంజితళ్కు
కుటాడలు। సిగ్గెఱుంగనిపిఱుఁదులుఁ జిన్నినగవు। లలరనడచెడుఁ
బడితప్పటడుగులిడుచు॥ 80

తే॥ గీ॥ అనుచదమలోనఁదామువాకొనఁగఁ జేని। వడుగువాడగనిచల్ల
కువచ్చినుంత। దాఁచుకొననేలయెలుఁగెత్తితడయకింకఁ। బ
జలువినని౦తికొనుగోలుపలుకుమనుడు॥ 81

క॥ మనికితపాటందఁగనిఁకఁ। బనిగాదని ఱేఁడులోనఁబరికించితనున్।
గినుఁగొనగుమ్మైయటవ। చ్చినవారింజూచియిటులఁ జెప్పఁదొ
డంగెన్॥ 82

సీ॥ వినరెనా తెఱఁగింత విన్నవించెదమీకుఁగలువలదాయ వంగడపు
వాఁడ। బొందితోమింటిప్రోలందినట్టి త్రిశంకుపుడమివలంలికిఁబు
ట్టినాఁడ। నీరేడుదీవులనేలిన మన్నీఁడనలరహరిశ్చంద్రుఁడనెడు
వాఁడ। కోరగాధియనుంగుఁగొమరునకేల్పడి నెల్లఁదేగంబుగని
చ్చినాఁడ। దనకుమునుజన్నమునకునీకొనినజాడ। నొడమెనిడలే
మి వెఱపు నేఁడెడఁదఁగాఁడ। నప్పుఁదీర్చుటకిటనామననుఁగుఁబ్రో
డ। నోడకమ్ముకు వెట్టుచునున్నవాఁడ॥ 83

చ॥ అనవుడువిన్నవారలవురా! కడునచ్చెరువిట్టివేడబం।
బునమునుజూడమెందనుచు ముక్కునవ్రేలిడిమూఁగినివ్వెఱన్।
గనుఁగొననంతఁబైతరువుకాఁడెడరింపఁగఱేఁడయెల్లరున్।
వినవెలుఁగెత్తిబిగ్గరగవెల్లడిఁజాటుమనందునీఁడునున్॥ 84

సీ॥ తనపెన్మిటియవేలుపనుచునోముపొలంతి మంచిగొనంబులమనువ
లంతి। పాడియాలువులఁదప్పకపెంపుఁగను చామక్రొత్తడియనఁ
గఁబేరొందినలేమ। కలిమిలేములనుబ్బుగలఁకలొందని జోటితన
నుమాటినన్నునైఁచితనియుబోఁటి। బొంకెట్టిదోదానిపొల్పెఱుంగ
నికొమ్మపెద్దలన్నవెఱంగుముద్దుగుమ్మఁ। బఁడతినమ్మైనవిల్తుఁడీపా
ఱులార। పేరుకొనుమేటిరాచవజీరులార। తోరపుంగల్మిచేమీఱు
బేరులార। కఱవువడిఁబాపఁగలపెద్దకాఁపులార॥ 85

గీ॥ గరితతనముగ్రాలఁగార్చిచ్చుఁజల్లార్చి। యసుఱుబొందిఁబొంది
యుండమమ్ము। నాఁడుబ్రోచినట్టినాపాలివేల్పుఁ। బొలఁతినిది
గొవెలకుఁబుత్తుఁగొనుఁడు॥ 86

గీ॥ అనుచుఁగనుఁగవనీరింత దొరఁగమునుకు। చనరిడగ్గుత్తికయుబెలర్ప
నాడుటరసి। జాలివడికొందఱటఁదనచాననమ్ము। వేఁదుఱుఁగలండె
యిదియేటి వెఱ్ఱితనము॥ 87

మ॥ తనకీపైదలియాలటంట, మఱిముద్దానొక్కఁడేవాఁడంట, యీ।
వినెఱాయేల్పడిదారవోసెనఁట, తీవిఁ వేల్మికై యొక్కఁడా।
పనికిఁ సొమ్మిడమాటనిచ్చెనఁట, యప్పైకంబుచే లేమినీ।
ననఁబోఁజికిఁ వెలఁబుచ్చువాఁడఁటకదే! నంజెల్లరే!! వింటిరే!!!॥ 88

గీ॥ కొలఁదిగుర్తెఱింగితలకొనితేగంబు। నిడఁగవలయుఁగాకయెవ్వారే
నిఁ। గన్నవోవునంతకాటుకఁబెట్టుకొం। దు రెతలంపనెంతమడు
కుఁదనము॥ 89

క॥ అనిపలుకఁగొందఱయ్యెడ। వినియానొనచ్చినట్టివిడిముడికకటా। త
నయాలునమ్ము వేఱిడి। మునుగనివినమింక నెట్టిమొఱకులుగలరో 90

ఆ॥ తన్నుఁగట్టుత్రాళ్ళు దాఁదెచ్చికొనుమాడ్కి। నితఁడెతలముగాని
యీపినిత్తు। నంచుఁబలికియతివనమ్మెడి నెవరేమి। చేయఁగలరుతా
నచెడఁగనున్న॥ 91

తే॥ ఎవఁడొనిజమరిమ్మైయొకండెచ్చిమున్ను। పదవిఁగనెనంచునితఁడు
నప్పగిదినడువ। నమ్మెఁగాఁబోలుపులిఁజూచినక్కవాఁత। వెట్టు
కొనెనంటయిట్టిదావినఁగఁబుడమి॥ 92

మ॥ తనకుఁ మాలినదమ్మమెందుఁగలదే, తాఁబెట్టఁగానున్నమ।
న్ననవార్వంబులో, తేరులో, నవరులో, నల్లిండ్లో, యేనుంగులో,।
గొనబౌసొమ్ములో, గాకమన్నెఱికముఁ గోల్పోవఁగానెల్లని।
చ్చి, నెఱాపైదలిమిన్ననమ్మిపసిఁడిఁ జేఁగూర్చుచోపొప్పునే!॥93

మ॥ సరె, యిప్పింగ యిట్టులేకొనియెఁబో, జాణండునన్నింటనే।
ర్పరియాగాధియనుంగుఁబట్టి, యకటాపాటింపకౌగాములన్।
వరకుల్ దార్చిపసిండిదండఁదగునే, వాలాయముల్ బెట్టకీ।
వరిమేమిచ్చినఁగొంచుఁదాఁదనివిఁబోవం జెల్లుఁగా కెప్పుడున్ 94

క॥ ఇచ్చెడివానిం జూచినఁ। జచ్చెడువాఁడేనిఁజేయిజాఁచుననన్ తేఁ।
డిచ్చినఁగొనితనియకమఱి। నచ్చికఁగొనఁజూచుఁదబిసిమైతాన
వురా॥ 95

ఆ॥ గీ॥ అటులవలయునన్నయానాఁటికానాఁటి। కరుగుదెంచిసొమ్ము
దిరియరాదె। బల్మిరపాదుగుఁగోసిపాలుఁబ్రదావెడుమాడిర।
మొదలుముట్టఁగొనఁగ మొగియుటురవె॥ 96

తే॥ గీ॥ ఇంతకునుదొల్లిఁదావట్టిదంతయనుచు। వీడువిడిజోగిముదుకఁ
డైనేఁడుముసలి। ముప్పునఁదొలిసమర్తనామొనసిమరల। ఁగ
ల్మినాడేలఁదలఁచెఁగాగాధిపట్టి॥ 97

క॥ ఈగాధిపట్టిగాదే। తాఁగోరివసిష్ఠుఁడోముతనవెలియావున్। వేఁ
గొనఁగనిపోరాటన్। వీఁగినవాఁడిప్పటికినివిడఁడాచలముల్॥ 98

గీ॥ మున్నునేల్పడిఁజలమూనుకెన్నసాజ। మగుఁగదా, పాఱుతబిసి
తానయ్యెఁబాము। ముదిరిగామైనక్రైవడిమొదటిమూళ్ళ। తనమున
మఱెంతకంతకెచ్చెనుదలంప॥ 99

క॥ అనివారివారికటిఁదోఁ। చినక్రైవడినాడనాడఁజేరంగావ। చ్చిన
మఱికొందఱువాడగని। కనుఁగొనుఁడీపాఱువారికటి తలుపుడ
మిన్॥ 100

ఉ॥ అక్కఱ యయ్యె మొగ్గాఁదిరి యియ్యఁ జడదారికి నంచు నుల్లముల్।
జక్కఁబడంగ వేఁడిన దెజాఁగని రాచఱికంబు నెల్లఁ దా।
మక్కువ దారవోసెఁ గద మన్నియ, యింతకుఁ జోగి వేడ్కఁ బెం।
పెక్కుఁడుఁ గాంచెనే, తనివి యొక్కెడఁ దీఱెడుఁ బోలు వారికిన్ 101

క॥ తనివిన్ గాంచుట యుండఁగఁ। బనివడి జోహారొనర్పఁ బాలుండు
గొహా। రొనరించు నన్ను నాఁడి। పినియుఁ గనఁగఁ గ్గట్టి పితమీక
నులన్॥ 102

చ॥ వడుగఁడు జన్నిగట్టఁ గదు వాపిరి లేమిడిఁ దోఁగినట్లునై।
బడలిక వేసమూని తిరిపంబుఁ గొనంజను దెంచి నేలమూ।
డడుగుల వేఁడి వేఁడి బలి నక్కట క్రిందికడంగఁ ద్రొక్కఁడే,।
తడవిన బాలు టయ్యలకతల్ గలవివ్వహి నెన్నియేనియున్॥ 103

చ॥ కొలఁదిగఁ గశ్యపుం డుమఱికొండలు బెట్టుదలిర్ప గంధ్రగొ।
ద్దలిమ నెదారి చేఁదమకు తావుగఁ బంటవలంతి నెల్లఁదా।
మలవడఁ గాంచి తుట్టతుద కాతని నెంచ ననుండనీకపోఁ।
గలఁచరె, యింక నెంతటికిఁ గారు తలంపఁగ నేల వేలుపుల్॥ 104

ఉ॥ వాసిమనీఁడొకండు మును బత్తియడంకువ లొప్పఁ బూజలెం।
తో సమకూరఁ దెచ్చి తిననోగిరముంచిన రేఁగి జోగిదు।
ర్వాసుఁడొకింత యెంచకె నరన్ గసరెత్తి కవించి తేనిదా।
గాసిలఁ జేయఁడే హితవుగాంతురె పాలులు మేలొనర్చినన్॥105

చ॥ ఎడయక పాడి చొప్పు కరికేర్పడఁ బెక్కులు నీతకంబులన్।
నుడువగలారుగాని మదినూల్కొననవ్వహిఁదారొకప్పుడున్।
నడువరు, మేలుఁగొన్న తొలినంటుఁ దలంపరు, కంటగింపఁ దో।
డ్పడుమరు, చూడఁగుచ్చితులు బాపలు, వారలమాట లేలొకో॥106

చ॥ అనివలుతీరులన్ దెగువనాడికలాడఁగ నేలవేలుపుల్ ।
వినిమనవారి సేఁతలకువీరలపల్కులకున్ సరే, మొదల్ ।
గొనియెఁగదా నెఱిన్ దబిసిగోరినకైవడినంతఁబోకకోం।
జినఁబరువుండు నేయనఁగఁజేరువనందొకపాటుఁడోర్వమిన్॥107

చ॥ తనకలివైతలంపఁగఁబదల్ పచరించెదవిట్టిదేంద్రఁగా।
కనదలవేఁడవారిడుదురా, యితఁడింతకుదీననేకోదల్ ।
గనిమె, నెఱుంగవామనముకాచినచెట్టుకెరాళ్ళదెబ్బలం।
చనినుడువంగ, వింగడములాడకుమన్నమఱొక్కఁడంచులోన్॥
108

చ॥ సరెసరెనేలయెవ్వరిదిసాకతమొప్పఁగఁబాఱులీఁగదా।
దొరతనమందిరీదొరలుదొల్త, నటుండఁగనట్టివారికిన్।
మరలను నేలతేలిడుటమంతగు, నెందునుసొమ్ముసొమ్ములోఁ।
బొరయుటనాయమంచునగుపోఁడిమిఁ బల్కుచునుండనత్తఱిన్॥
109

ఉ॥ కొండఱుసాహసులంచుగుమిగూడికటామనకింతసొమ్ముగ।
లైందనివారనంచుఁబనికిన్ గరువంబునరాణివాసమం।
మందనరారురాచచెలిఁదొత్తుగవిల్వఁగఁబాడియానెయు।
య్యందమయంతవారెమొగియందగుదీనికటంచువెండియున్॥110

క॥ ఏనుంగురొంపిఁజిక్కిన। నేనుంగయవోపుఁగాకయెత్తఁగఁబూ
వున్। దూనిఁగజాలునెమనమా। వానీంద్రులమైనవిలువవలదీవె
లఁదిన్॥ 111

క॥ అనివెనుదీయఁగతేనిం। గనివడుగక్కునువిలువఁగలవారినయం।
బునరాఁబట్టుముబేరం। బొనగూర్పుమటంచుఁగ్రుచ్చుచుండఁగ
నంతన్॥ 112

శా॥ ఆలోఁగౌశికుఁడేగి చాయచొ జనోయ్యంజూచి నాకింకయిా।
మేలుగా జేయుము నేల వేల్పువయి నెమ్మిగా గాశి సామ్మంచన్ బ్రో।
యాలిగా విల్చెడి ప్రొద్దువంగదపుఁ జేఁడౌ నా హరిశ్చంద్రమనికా।
వాలాయించి వినిజంబు పట్టుడిపి నా పంతంబు నెగ్గింపుమా॥ 113

క॥ అదితప్పిన నయ్యేలిక। ముదితగా గౌశిపనుల గొనుము మోమో డక
చె। ప్పెదనొక కొటిమజవకుమ। య్యదిక్రొత్తడి, వేఱుగాఁగ నర
యకుమనుడున్॥ 114

సీ॥ నుమటఁజాతిన మూఁడు పుడియ బొట్టులతోడ-గా జొన్న నలుపు
మైక జకుతోడ। పిసక నైజడగట్టిపిరిగొన్న సిగతోడఁగన్నటుగా జె
డుగుంటకనులతోడ। గుముఱుగొన్నట్టి గడ్డము మీసములతోడ నొచ్చి
ళ్ళు వడు బొకిఱి నోరితోడ। పయి నెమ్మలేర్పడు బడుగు టొలముతో
డగవులబొలెడు తొల్తచెవులతోడ॥ నిడుపు మెడతోడ ముడుకజం
ఘెములతోడ। కుంటికాల్దోయితో వెన్నుగూనుతోడ। నేవఁబుట్టించు
రూపొందియాపిలాతి। కరిగియటఁగాల కౌశికుండన-జెలంగి॥ 115

ఆ॥ కాఁపురంబు సేయఁగానందు గంతకుఁ। దగిన బొంత వొరికేఁడన
కనంగఁ। గలహకంటి నాఁగఁగలికి నోర్తుకఁజెట్టి। వట్టి సతము లేక బ్ర
తుకు గొనుచు॥ 116

సీ॥ సబములమోచి బిచ్చము లెత్తికాని యీవులకొగ్గి సీరు కాసులు గడిం
చి। అళదిబ్రాలిన్ని యాదలమీఁదఁ బడఁజల్లి గొనిగిడుడ్డెం లేనిఁగొ
నఁగగొంజి। ద్రవ్వేళ్ళన్ని బాగోగు నాళ్ళనీకిపియంచు గితయాయు
వారంపుగింజ లెత్తి। కుడవకొకఱికిఁదానిడకకకుఱిజితి మైమిండ
వడ్డిఁ బసిండి నిండఁ జేర్చి। యరసి చావెంమగిలవొత్తా నంముఙంతి।కు

డుపులకు నేగి తేన్పఁగాఁగుడిచియిట్లు। ప్రొద్దుగడపుచు నానాఁటి
ప్రూఁటఁగాశి। వీదిఁజనుచుండియటగుంపు వెలయు టెటిఁగి॥ 117

చ॥ ఎడనెడవావిరిన్ బికిరమెత్తినగింజలమూటలట్టుపైఁ।
దొడిఁబడఁజింపి పేలికలదోవతికొళ్ళ బెనంగమాసిప్రాఁ।
బడునులిజన్నిదంబు లెదఁబాటిలఁగా గొడుగొండుమూఁపుపై।
నిడికొని చేతనూఁతఁగొనియే మొకొగుంపనివచ్చియచ్చటన్॥118

చ॥ తననవబోణివిల్చుఁడనితద్దయునందఱ వేఁడురావలం।
తినిదొవసూడువంగనపుదిట్టఁగనుంగొని నేఁడుచికెట్ఁజే।
కొనఁగదునీఁడటంచునుదిఁగోరికలీరికలెత్తఁజేరడా।
సినముగపుట్టురాయనికిఁ జెచ్చెర నేలిక్రమొకెట్ర్మొకిట్నన్।119

తే॥ గీ॥ ఎవఁడవోనీవునీకొలంబే మొతొలుత। తెలిసికదనిన్నుదీవింపవ
లయుమాకు। నైననినునీ తెఅంగునునరయమదికి। నొండువిత
ముగఁదోఁచుచునున్నదిందు॥ 120

చ॥ కడుగడిపోతుమాడిట్ మెయికండలునిండఁగబల్మికల్మిఁజే।
వడిఁబరువంబునున్ గనినవాఁడవుపాలికిఁగూలి కేగుటో।
మడఁకలమున్నటోపసులమందలఁగాచుటొకట్టెలమ్ముటో।
కడఁగియొనర్పకీ్బదిమిఁగాంచుటకం టెనుజావువోలదే॥ 121

శా॥ ఆలాయిచ్చెలినీకు, గామనుమి, యస్లైనన్ వెలంబుత్తువే।
పోలంజూడఁగఁదెర్వుఁబట్టిచనుపూవుంబోఁడినొకట్ర్తులో।
జాలిన్ బోకడవెట్టిపట్టితొడవుల్ జంకింపఁగాదోచినేఁ।
డాలంచీయెడఁదెచ్చియమ్మెనవు,నాకా నేర్పఁగాఁజెప్పటల్,122

చ॥ తెలియఁగనయ్యోనీవుగడిదేజీనదొంగ వెటింగి రేఁదలా।
రులునినునిప్పుడేకొఱతఁద్రోయుదురచ్చలమ్మూని, కానని।

చ్చెలినెటకేనిఁబోఁబనిదిచెచ్చెరఁబాసిమొఱంగు, కానిచోఁ।
దొలఁచుము వేగ నాకిపుడు తొత్తుగ నేనినుగాచిపుచ్చెదన్॥ 123

మ॥ అనుడున్ ఱేఁడనునవ్వి, యోపుడమివేల్పా! చెప్పెదన్ విశ్వమిత్ర।
చ్చనగాదేనుత్రిశంకుచూలిని, హరిశ్చంద్రుండ, మున్గాధిరా।
యనుఁగున్ బట్టికిజన్నపున్నెలగనీయన్ లేమివాతప్పుగ।
ల్గునకానెంచి వెలందినమ్మెదను గొన్గోలందఁగానీయెడన్॥ 124

శా॥ నీవీపైదలిపిల్లనున్నఁబసిఁడిన్ జేఁజేర్పు, కాదేనినీ।
త్రోవన్ బొమ్ముతొలంగి, రజ్జులిటనాతో నేలప్రేలంగ, ము।
న్నే వేలేఁడులు నేల నేలితిఁగదా యెన్నండుమ్రుచ్చన్నప।
ల్కెన్ వీటన్ విన. నేఁడు నీవలన నేనిన్నాళ్ళకాలించితిన్॥ 125

మ॥ దురమున్ జొచ్చి, నరాజిఁబూనివగఱన్ దోరించి గెల్పొందివా।
విరి నేలన్ వడి నేలు ఱేఁడు, తఱిదప్పన్ బోయొకష్టింత, చె।
చ్చెర నేదోతగుపాడి సేఁతమనఁ దాఁ జేపట్టుఁగాకెందుదోఁ।
గురుకర్జంబునకొగ్గునే, విడువు నీకువ్వాడపుంజెట్టలన్॥ 126

శా॥ ఆఁకొన్నన్ దఱిఁద్రొక్కి చిక్కి వడిపేరాదన్ గరంబున్నన,
త్తాఁకన్ గూలినసింగమామ మెఱయన్ హత్తిన్ వడిన్ మొత్తిచే।
పీకన్ జీలిచి నెత్తిక్రొత్తమెదడే వేమెక్కుఁగాకెందుఁబు।
ల్చేకోనెంచునె, చెల్లమ్రుచ్చిలఁగవజ్జీరుండుదా నేర్చునే॥ 127

శా॥ అంమన్ బాఱుఁడవీవు, పాడి తెఱఁగుల్ హో లెమ్ము వాక్రుచ్చునే।
ర్పుందోరంబుగఁగాంచుప్రోడవుకదా, పోలంగనీవిట్టులా।
డందోసంబనఁగాల కౌశికుఁడు కట్టాయేను దొల్తొల్తనీ।
చందంబింతయెఱుంగకంటిమదినన్ సైరింపుదీవించెదన్॥ 128

మ॥ అకటా యీనాపుత్రి శంకుబొట్టియవె, యయ్యా రేహరిశ్చంద్రమౌ।
ళికవే, నీకెటువంటిపాటొదవె యాలిన్ విల్వకమ్మంగ, నీ।
వెకదా జన్నమొనర్చి పాఱులకుఁ దన్విన్ గోరినట్టీవివీ।
డకె ఋన్నిచ్చిన వాఁడవాహా! నినుజూడన్ జాలి నాకయ్యెడిన్।129

గీ॥ పనిసేయువారలిట నెందఱున్నను। నార్చువారు గాని తీర్చువా
రు। గారు వినఁగ నింత కలఁగకుమందురు। కాని తోడువడఁగఁబూను
వారె॥ 130

పంచపాది॥ శా॥ ఐనన్ నీకు నితంబుఁ జెప్పెదను తోఁడా! యింతపాటం
పునీ। తో నా కౌశికుఁడంపినట్టివడుగున్ దోడ్తో నఁబంగించిము। న్నీనే
పొమ్మంక యేదిపొమ్మనుము, తా నేగున్, నిరాబారియున్। బోసీరాని
టిరామ గాయనుచు నాపోవున్, గటా దీనికీ। చానన్ బోకడ వెట్టె
డెలవినుమీ చందంబు మేల్గాదొకో॥ 131

క॥ కడఁగి తనవారులోఁతుకుఁగాని వారు। కడకుఁదీతురనం దొల్లినుడు
వవినవె। మైననా రేమిచెప్పిరో యేనువింత। వాఁడనయ్యునుదగ
వింతవలుకు వాఁడ॥ 132

గీ॥ పెండ్లి నెనయించుతఱిఁబూవుబోండ్లయెడల। నాలఁబాఱులమను
పునవీలువుసుఱు। లాఱుగనుండిన విడిముడిదఱుఁగుపల్లు। బొంక
దోసంబుగాదంద్రుప్రోడ లెల్ల॥ 133

శా॥ ఈ వాపుట్టిననాఁటఁగో లెకలుముల్ హెచ్చిల్లఁగా నేల్పడిన్।
శీపిన్ గాంచినవాఁడవౌటనిటఁగంటే నీకు నీపట్లమే।
ల్నైవంబెంతయుఁదోఁచదయ్యె సరవిన్, నీవీజగంబందుఁ గ్రాం।
బ్రావున్ జేకొననున్నఁజెప్పెదను లోఁబాటింపుమచ్చొప్పునన్।134

క॥ తెలిసియొ తెలియమినో తొలి। నెలగని రాబారికిత్తు నేననియెల్లఁ
గన్। బలికితి విప్రుడు సరెనా। పలికిన వెరవున సువడుఁగుఁ బంచెదవు
కదా॥ 135

సీ॥ కలవారికడ నమ్మికల నొడంబడికల నక్కఱ కనివడ్డి కప్పులంది। ఎల్లినేఁ
టఁబసిండెఁ జెల్లింతునని పలికి గడుపింత కడపి కన్బడక మొఱఁగి। పె
ఱయూరికేగి దబ్బుఱ పేరుఁగొని తొల్తనప్పిచ్చిన వారలడుగ డా
యు। నెటకేనిఁ గాఁపురం బెత్తియయ్యెడను గొనఁగ వారరుఁ దేరఁ
గినుకఁ బూని। వదరియీరెవ్వరని క్రుచ్చి వామలాడి। క్రంతకీడిచి
తెలిగొన్నఁ గానరవడి। యొకఁడి దటంచుఁ గికురించి యేలినొట్టు।
ఁబెట్టుకొని గంటుముంచఁగాఁ బెనఁగుటొప్పు॥ 136

చ॥ అనవుడు నేవగించుకొని యాఱ చెనంటి తెఱంగు లిందువా।
కొనియెదు నానగండవయి, కొల్పవుసుమ్మ వియింకఁ బైదలిన్।
గొనుతలఁపున్నఁ గైకొనుము కోరిన లిబ్బినొసంగి, కానిచోఁ।
జనుమన తేనినిబ్బరము సారెదలంచుచుఁ బాఱుఁడిట్లనున్॥ 137

చ॥ మనువుకొలంబునన్ దగవు మన్నిఁ జెలంగిన రావలంతివీ।
వనుకొని యయ్యెమిన్నకయయీఱడి బ్రుంగుదు వంచు నీకు వే.
లెనయఁగఁ జెప్పితిన్ దలఁపవీవిఁక నీతలవ్రాలదెట్లొయి।
ట్లొనరెడి నద్దివోఁదుడువనోపుదు రేయెవరేమి చెప్పినన్॥ 138

గీ॥ ఎందు రాచవారలందు నమిను కెంపు। వంగసంబు వారు పాఱువా
ని। పలుకు ప్రాఁతబలుకు బలెఁ గొందురిటనీవె। వండవోనయుంబు
వలుకవినవు॥ 139

గీ॥ ఈవు రాజవొ రౌతవొ యేరికెఱుఁగ। నగును బాఱుండనొట నేజగ
ముహితవు। నరసి పలికితి నాలిఁబోనమ్ముసీకె। జాలిలేదఁటయింక
నాకేలవగపు॥ 140

గీ॥ ఇంతకీవిట్లుననుమాటికెల్లిదముగ। ఁబలుకుటఁదలంపనన్నొకబడు
గుఁబేద। పాఱువానిగఁజూచియిప్పుడఁతిఁగొనఁగ। ఁజాలఁడనికడ
యెంచెదుసరకుగొనక। 141

చ॥ కొలఁదియెఱుంగవోరివిను, గోణముగట్టిననాఁటనుండిపీ।
న్గులవెసమోవితేగములగోఁజిపసిండిగడించివడ్డివ।
ట్రిలఁగనుటంకమొక్కటికిరెండునుమూఁడునునాల్గుఁగట్టిసొ।
త్తెలయఁగఁజేర్చితిన్ మదినినేమనుకొంటివొ నేనలంతినే?॥ 142

మ॥ అనితానప్పుడుమూటదించికొనిచయ్యన్ విప్పియొంచుండితే।
చ్చెనొపాఱుండుపసిండిటంకములరాసిన్ బోసి. కైకోలె, చెం।
దెనె, నీజట్టియటంచుమేకొలిపితేనిన్, గినుజాగేమిఁకన్।
జనుదెమ్మంచుఁగడంగిచంద్రమతిఁగ్రన్నన్ జీరఁగానంతటన్॥ 143

మ॥ తెరలన్ వంతగనుంగవన్ వఱదలేతేరంగ, నజ్జోటిలో।
దురపిల్లన్ జనమూఁడునాలుగడుగుల్ దొట్రిల్లము న్బెట్టిఁజె।
చ్చెరనమ్మాయనికొంగువట్టిపసిగాసిన్ లోహితుండేడ్వ్వం।
దురితేఁడిట్లనెఁగాలకౌశికునకున్ బోలంగడగ్గుత్తికన్॥ 144

గీ॥ ఆవుఁగొనిక్రేపుఁబాపుదురే! వటింప। విలువనున్నవరాలిన్ని వేలొ
సంగు। మిపుడుతనతల్లివెనుబడినేగవేగఁ। బనిచెదనువీనినాముద్దు
టనుఁగుఁబట్టి॥ 145

మ॥ అననాకల్లరినేలజేజెయనునొరావింత! యెందైననొ।
ప్పునెనీవాడుతెఱంగులావుఁగొనఁగ్రేపున్ వెంటఁబుత్తెంపఁగా।
ననువౌచందముఁబాడియున్ గలుగ, నీవానాకడన్ నేఁడుసొ।
త్తునురాఁబట్టుటతల్లిపిల్లలకుఁదోడ్తోజట్టివేర్వ్వౌఱుగన్॥ 146

గీ॥ పలుకకున్న నావు పలుకునకొక జట్టి। యనుచు నింక నేమి యటమటించి। వాదములాడనున్న వాఁడవొ నిలుపు నీ। జాణతనములిందు జరుగవనుడు॥ 147

క॥ బళి! యమ్ముడుతజెనాగా। దిలిపైదలి విలువనీకుఁ దెలిపితిఁ గానీ। మొలకందఁ జేరుకొనియు। వ్వాలలో వాఁడనుచుఁ దొలుత వినిపించితినే?॥ 148

క॥ ఏలా వెడపలుకులుకొనఁ। జాలితి వేసిన్ బసిండి చౌకంబిడునా। చూలినొసంగెద, లేదా। ప్రేలక పొమ్మనుడు, నేల వేలుపుగినుకన్॥ 149

గీ॥ పిలువఁగను దాఁక నీవేమి పలుకనున్నఁ। బలుకఁదగుఁ గాని కైకోలు వడయఁ జేర। మాడియీకోలుఁగొను గోలులైన పిదపఁ। బొసఁగదన నేను బోదు నేనిసువు వదలి॥ 150

ఉ॥ ఇంతకు గాధిపోఅనికి నీకొనఁగల్గిన తొంటిలిబ్బికిన్।
గొంతకొ అంతయయ్యైన నిషూళతనంబున నిట్టులాడెదో।
క్రంతల నెంము నే మొఱఁగి కన్నము వెట్టియొ దారిగొట్టియో।
సంతనఁ దెచ్చియిమ్మిచట సాగవు నీ వెడవాదులెంతయున్॥ 151

క॥ అని కాలకౌశికుండటు। పెనపరిమైకినుకఁ దొనఁక బేరజములు వా। కొనుచు హరిశ్చంద్రునితోఁ। జనుదెంచిన యల్లబమ్మచారిం గనుచున్॥ 152

క॥ ఈ వాగాధికొమారుని। వావాదులఁ దడవుఁ బాడివహి నేర్చితిము। న్నీవైనఁ జెప్పవలదే। మూవా కాటుడుగఁ దగవు మూరామిచటన్॥ 153

గీ॥ నావుడా ముంజిదాలుపా రావలంతి। నరసి యది నీకు నీయకొలైనఁ దోఁచి। నదిరొజింగింతు నీకిందు నాయమనవు। డొడఁబడెదఁ డెల్పుమన వేడ్క నుబ్బివడుగు॥ 154

చ॥ తొలుత వెలందినమ్ముటెఁదోఁపఁగఁబట్టికి వేఱుజట్టియా।
వలెనని తేటతెల్లముగ వాకొనవందునఁజేసితల్లినిన్।
విలిచితనర్చునిప్పుడమి వేల్పునకిచ్చెఱనీయఁబాడియా।
గలిగినచొప్పుఁదెల్పితినిఁకన్ వెనుదీయుట మెప్పుగాదనన్॥ 155

ఉ॥ అప్పుడు కాలకౌశికుఁడహోయనియర్మిలిఁబాఱుపోఁఱనిన్।
మెప్పునఁగౌఁగలించికొని మేనిమురన్ దమిఁదాయఁదీసిమా।
యప్పకనుంగొనన్ జిఱుతవయ్యుఁగొనంబులఁబెద్దవీవటం।
చొప్పిద మొప్పనొండొరులునొద్దికలాడుటవించునయ్యెడన్॥ 156

గీ॥ తగవుఁదీర్చెదననివచ్చితడుపుదారి। యిచ్చకంబులువలెఱఁగానిం
క నేమి। సేయఁదగుఁదొత్తఁదా నేమి సెప్పనదియ। నాయమని
యొప్పిమఱిదానిద్రోయుటురవె॥ 157

గీ॥ ఱోటఁదలఁబెట్టిరోఁకటిపోటునకును। వెఱవఁజెల్లునెతనతల్లి వెంట
వీని। బనుపఁదగవని తెగువనూఁకొనియుఁబనవు। మగనినూరార్చి
మఱిచంద్రమతిదొడంగి॥ 158

క॥ మదినింకమమ్ముమఱవుము। వదపడి వెతలెన్నిపైనఁబడిననిజం
బున్। వదలకుమీపాఱుండొగిఁ। బదరిననొకకొదవగాఁగబట్టకు
మెడఁదన్॥ 159

గీ॥ నవయనక్షత్రకుఁడిన్నివాళ్ళమనల। గదిమిబెట్టిదములువలిఱనది
తలంపఁ। జీరిచెక్కిలినులివెట్టిచిఱుతకెలమిఁ। బాలుద్రాపినచం
దమైమేలొనర్చె॥ 160

చ॥ అనిమొఱఁగించియున్ మగనియండ దొలంగుతలంపునెకొఱనన్।
గనుఁగవనీరువిప్పిలవగన్ ధురటిల్లికరంబువిన్ననన్।

బనవుచుఁ గొంత గ్రుక్కఁ గొని పాసెద నేఁటికి నిన్నటంచుఁ జె
ల్వ్వని కౌఁగిట్రొక్కి యంతనిసువున్ దమిఁ జాఁగిలఁ జేసి వెండియున్
161

చ॥ నెనరునఁ గాంతు వెల్లపుడు నేరములుండిన నైఁతు వెన్నఁడున్
గనలియెఱుంగ వెందు నొడికంబుగ నాలుడి సూటిపాటి మే
కొని మెలఁగంగ నేర్పు దువు కూర్తువు నామదికోర్కెలక్కటా
పనికి కడింది నల్వ మముఁ బాపె నె నీదగు హజ్జదోయికిన్॥ 162

మ॥ అని వాక్రుచ్చుచునున్న చంద్రమతిఁ జయ్యన్ జూచి, యుందేమి మై
దొనరింపన్ దర వాయివే చెదవె, యోహో చాలు నీ బైజలె
ల్లను మున్నే విని కాంచినాఁడ, నిఁక వాలాయించి నెట్టింతు, నో
య్యన నీమూటల నెత్తి మోచి కొనిరమ్మా వేగఁ బ్రొద్దయ్యెడున్॥ 163

గీ॥ కరముఁ గడుపున లేనిది కాఁగలించు। కొనినవచ్చునె బాళిలో నెనసి
నటుల। మగనిఁ గనివలెఁ దిఁక నేలిమాటలుడిగి। కదలుమనియేర్చి
చును గాలకౌశికుండు॥ 164

మ॥ తనపైమూఁపున నొదలన్ వెలయ నెత్తన్ మోయఁగా లేనియ
ప్పెను మూటల్ నెనరూడ్చి చంద్రమతిపై వేఁబెట్టి యాపై వెసన్
దనపావల్ గయిఁ జేర్చి చేతి గొడుగున్ జక్కంపఁగా నిచ్చి క్ర
న్ననఁ దోఁదెమ్మని, లోహితున్ గదిమి విన్నన్ జేయ నయ్యమ్మయున్
165

మ॥ పలుమాఱున్ దనపెన్మిటిన్ గనుచు నాపన్ రానివంతన్ మదిన్
గలఁగన్ గౌనసియాడ మైఁ జెమట దోఁగన్ గన్నవన్ నీరుపి
చ్చిలిచన్నట్లపయిన్ దొరంగ వెతను న్నైక్కిళ్ళు జొత్తిల్లన
జ్జలుదొట్రిల్లఁగఁ గాలకౌశికుని పజ్జన్ గాశిఁ గాసిన్ జనన్॥ 166

క॥ ఎడనెడఁగలపైఁదలుల। పృడఁతిఁగనియబ్బురంబువడుచుఁగటా
యౌ।యొయ్యెడయనిచెలియొకదయి।న్మడఁతుక, తనకెట్టి వెతలఁగుంది
లవలసెన్॥ 167

సీ॥ ఇరుచేరలనుగొల్వఁదరముగాదుకదమ్మకనుఁగొనసీచానకన్నుదో
యి। కొసరినీడలుజూచుకొనఁగఁబోలుఁగదమ్మతలఁపనిమ్మగువచె
క్కిళులచెలువు। ప్రతినకై పిడికిటఁబట్టవచ్చుఁగదమ్మ వెలయసీపైద
లియుఁజతికౌను। అలరింతపోఁకినఁదలఁగికందుఁగదమ్మయొలమినీమి
సుదక్రొందళుకుమేను॥ ఏలనో చెల్ల! యీకొమరాలు మేలు। రా
చజవరాలిపోలికల్ రహినిగనియుఁ। గ్రాలకెంతయునొక పేదరా
లికరణి। నడిగకూదలపైఁగొని వెడలుచునికి॥ 168

ఉ॥ ఇక్కడఁజూడరమ్మచెలువేర్పడఁగ్రాలెడుపాలబుగ్గలున్।
జక్కని కేలుదండలునుజిన్నిచొకాటపుముద్దుమూఁకటుల్।
చక్కని మేనిపొందళుకుఁజాయలును న్నెలిగొప్పకన్నులున్।
స్రుక్కులువాలుబొజ్జయునుజొప్పడవచ్చెడునిక్కొమారునిన్॥ 169

ఉ॥ ఏరొకొ వీరు, వీరియునికేర్పడఁదోఁచదుగా! కదమ్మయే।
పారఁగముందుఁబొమ్మనుచునచ్చెలియూదలమోయలేని పె।
న్భారకముంచి వేగమదిపాటుఁడొకండదె వెంటనంటిపోఁ।
గారుచు, పీనినీదిఱుతఁగాఁటియ వెట్టెడునిందుఁగంటిరే॥ 170

క॥ అనిమేడలనుండికనుం। గొనిచేడెలువలుకుచుండఁగుమిగొనియ
టదా। రినివాడలననబోఁడులు। వినిమోదులకెత్తి నేల వేలుపుఁగ
నుచున్॥ 171

క॥ ఎడపకతిరిసియొయేఁడుడి। కుడుపులనోపోట్టవోసికొనకెందితడి।
వ్వడువునఁగొనెఁదనకున్వర। వుడుగానీ రాచకొమరుఁబూవుం
బోఁణిన్॥ 172

గీ॥ అంచు వేర్వేఱఁ బేరసడించువారు। వ్రేళ్ళు పెళ్ళన నెటికలు విఱుచు
వారు। నగుచునుండఁగ నంతలో నవ్వలంకు। లందుఁ జనుచున్న మొ
ఱకరులరసి డాసి॥ 173

సీ॥ నాఁడు గేస్తుఁడు చాగి నాఁడె మీఁదనకని ముందుఁ జేఁ జాఁచిన మొఱ
కఁడితఁడె। అలనాఁడు మనలఁ బోగిలు బాడి దారపోఁత లకాసులం
దినములు చయితఁడె। సోమాసులటులుండఁడా మొన గాని కైవడిఁ
దేగముఁ గొన్న వాఁడితండె। బంతి విందుల మెక్కఁ బడ మొన్న మ
నలఁ ద్రోపాడి యీవులఁ గన్న యతఁడితండె। దొరికె నేఁడని యొ
కఁడు చేపట్టు నాఁచె। తివిరి జన్నిద మొకఁడు ద్రెంచి వైచెఁ। గెర
లి యొకఁడు మును బోరగిలఁగఁ ద్రోచె। నిటుల నకాఁల కౌశికు
నెడరుగుడుప॥ ·174

చ॥ కనుఁగొని యంతఁ జంద్రమతి గ్రమ్మఱి వారి కెరంగి యర్మిలిన్।
గనుఁగొనుఁడయ్యలార రమణి కాఱియ వెట్టకుఁడంచు నెంతొ వి।
న్ననమది జాలి నెక్కొనఁగ నచ్చిక వేఁడిన వారలమ్మెయిన్।
గనికరమూని పోవిడువఁగా నటనమ్ముది పాఱుఁడావలన్॥ 175

గీ॥ వడుగు లేగుటఁ బొడగని కడఁక లేచి। వలువ సవరించికొని జందెము
లఁ దెమల్చి। కొని పదంపడిఁ జేయూఁతఁ గొనుచుఁ బదరి। చంద్రమతి
ఁ గూర్చి కినిసి హైన రెపి సాళి॥ 176

చ॥ మడుకుఁధనాననన్నిటులఁ దొందరఁ బెట్టిన ముంజి దారులన్।
జెడుగులఁ బట్టి కొట్టుఁడని చీరి తలారులకొప్పగింపకే।
యెడవడి వారిఁ బోఁబనిచి యేమి యెఱుంగని దానిఁ బోలె నా।
కడనయ గారముల్ వలికి కన్నులఁ గప్పెదవే నెఱుంగనే॥ 177

గీ॥ ఇంటఁదినియుంటి వాసంబు లెన్నినటుల। నెలమి నేలెడువారికే మొ
గ్గుదలఁచి। తివిబళ్లా యీవదెట్టిజంతవో తలంపఁ। గదలునీ పెండ్లి
నడకలుగట్టిపెట్టి॥ 178

క॥ అనియీతీరున నఁగినియుచు। గొనుఁగుచునల కాలకౌశికుఁడు సనవెం
టన్। దనపట్టిఁదోడనిడికొని। మనికితమున వెడలి చంద్రమతియట
వీటన్॥ 179

సీ॥ గాలికి నెగరి చిక్కనదప్పు పైకప్పుఁ గుండ నయ్యెయ్యెడ నెండగాయ।
వంగి నేలకుఁ గూలు వాచూరు బరువునకలఁతి గుంజలొకింత నిలువ
కురల। నెఱెయుదంతెలనంటి కఱిపాలు పాదొట్టు ప్రాలిదండెం
బులవహిఁదలిర్ప। ఏనాఁడొ యూడ్చిన బానసంబున నెందు మొల
బంటిపెంటకుప్పలు సెలంగ॥ తొల్లిమొన్నొండొకురిసిన జల్లువాన।
చాఱలవి గోడ పట్టైల చందమెనయఁ। జెలఁగు తనయిల్లు కాలకౌశి
కుఁడుగాంచి। లోనికేఁగుటయును వెంటఁదానుజొచ్చి॥ 180

గీ॥ క్రోఁతిమొగ మొంటెమెడ పుప్పిగొగ్గిపండ్లుఁ। జప్పిముక్కును మిడి
గ్రుడ్లు దొప్పచెవులు। వెడదనడుమును నిడుగూనివీఁపుఁ గలిగి। పరఁ
గు నా కాలకౌశికు పడఁతిగాంచి॥ 181

క॥ ఆపాలుతబెడిదంబగు। రూపునకుఁ బెగ్గలించి రుటమటెన్నైతా।
నేపగిది నేనినయ్యెను। ప్రాపుఁ గన నొదిఁగి మొక్క ప్రక్కను నిలు
వన్॥ 182

గీ॥ ఇంతలోఁ గాలకౌశికునీసడించి। కలఁగియా గేస్తురాలగు కలహకం
టి। యెపుడువోయిన పోక యీవిప్పుడింటి। కరుగుదెంచితిస్సకింత
యళుకులేక॥ 183

క॥ ఔసరె! నాయానతిలే। కీసరినొకమెఱుఁగులాడినింటికిఁగొని॥
రా। మీసరమాయిదిగోనీ।పోసరమడఁగింతుననుచుమాతులుపోడి
చెన్॥ 184

చ॥ పొడిచిపిసాళ్ళియచ్చెలియ, ప్రోవఁగదేయనిచేతులొగ్గి వేఁ।
డెడుతనపెన్మిటిన్ మొనసిడీకొనిపెత్తనమేటికింతయొ।
కఱడనయినన్ బోకాలిమటిగాతికిగింజలుదేక తెత్తెయి।
ప్పడుచునటంచుమీటిసిగపట్లకునెత్తినజంకిపాఱుఁడున్॥ 185

గీ॥ ఈవలావలనొదుఁగుచునింతినీకుఁ। గరముఁజేఁదోడువాదోడువర
వు గాఁగఁ। దెచ్చితి. నిఁకొండుతెఱఁగుగఁదెలిసికొనకు। మన, మ
ఱంతయునలిగియయ్యతివరేఁగి॥ 186

మ॥ బళిరా! కాఁపురమేటఁబుచ్చిబ్రతుకున్ బాటింపకివ్వాడిఱరె।
చ్చెలనొకొఱర్తుకనాకుబానిసిపనిన్ జేయంగఁదెమ్మంచు నేఁ।
గలలోనైననుశ్రీకుఁదెల్పితినె, రొకఱంబెంతపోకార్చితో,।
వలదంచెంతగఁజెప్పినన్ విడువవీవయ్యంపుఁజెద్దంబులన్ 187

మ॥ అనితాఁబెన్మిటిమూతులంబొడిచియారాయెంత హెచ్చిల్లితే।
దనుకొందించెద, నీమొగంబునను మొద్దుల్ వెట్ట, మాటాడకిం।
కనటంచాఱడివుచ్చిపైఁజఱవఁబోఁగా, ఁగాంచివల్దంచుఁజ।
య్యనవప్పాఱుతనాఁచిచంద్రమతియమ్మాయానెయికఱ్జముల్॥
188

క॥ అగడిదిపదుగురువిన్నన్।నగుదురుకడుఱవ్వపాలునలుగురిలోనన్।
దగదిద్దిసిగ్గుచేటులు। మొగపొనరించెదనుమగని మోదకుతల్లీ।189

క॥ పనీకుఁజెప్పఁగలిగిన। దానవెమాబోంట్లకెల్లతగవెఱిఁగింపం। గా
నేర్చుప్రోడ వెంతయు। జాణవునీకెఱుఁగరానిచందముగలదే190

చ॥ పెనిమిటినివ్వహిన్ గినిసి పేర్మిఁదొలంగఁగఁదూలనాడి వా।
దునకుఁగడంగి పైఁజనుటముండఱికంబడిగాము చేడెసున్।
జెనకియొకప్డుతాఁదగవుసేడ్పుడఁదప్పినఁదిద్దుకొంచునో।
య్యనఁదగుమాడ్కిఁబాడిదెలియన్నుడువందగునెందునింతికిన్॥ 191

గీ॥ మగనికెదురెత్తిమాఱాడఁదగునటమ్మ। వెలఁదికనయమ్ముఁదనపా
లి వేల్పటంచు। ఁదలఁపువా సేఁతలనుగూర్మి వెలయఁగొలిచి। ప
రఁగుటదియిందునందునఁబదవితనకు॥ 192

సీ॥ కొలసంద్రమును దాఁటఁగెలనఁజిక్కినకలంబతివకుఁ బెనిమిటియం
దుఁగూర్మి। కోరికలీడేర్చుకొను వేల్పు వెలిగిడ్డియతివకుఁ బెనిమిటి
యందుఁగూర్మి। మూదలగనుదోఁచుముంగిటి పెనులిబ్బియతివకుఁ
బెనిమిటియందుఁగూర్మి। పొలుపారుతమిబత్తిబత్తిముత్తులప్రోవ
యతివకుఁబెనిమిటియందుఁగూర్మి। అనయమ్మూర్తిలిఁబెనిమిటియం
దుఁగూర్మి। గలిగిన్దైవాఱుపున్నెంపుగరితకింక। నేలనోములుపా
సంబులేలజన్నె। లేలబతములుఁగ్రుంకుడులేలతల్లి॥ 193

క॥ అనితానీలువుతెఱఁగుల। వినిచినరాకాసివోలెవేఁడిమిచూడ్కిన్।
గనికలహాకంటమిగులన్। బనుకుచునోచివ్వలాడిపాడిఁదెలిపెదే॥ 194

చ॥ ఎవతవెనోరుమూసికొనకీవొకక్రొత్తడివోలెనిల్చి, నన్।
దెవడినయంబుచొప్పెఱుఁగదెల్పెదు, నన్నరయంగనీకునున్।
జవకఁగఁదోఁచెనే, పొలువజాణెత, కూయకుమింకఁజీపురన్।
జవిరెదనోసియంతరువుచందమెఱుంగకమాటలాడుదే॥ 195

చ॥ తగవునుదీర్పుమంచునినుఁదద్దయునిందెవరేని వేఁడిరే।
తెగుబడిసొత్తువోసినినుదెచ్చినదిందునకాపిసాళి? యీ।

తగులమటుంచి గోటుడిగి దండుగుఁ దిండి మెసంగ కింకవా|
సిగ మెయివంచి యింటఁబని సేయుము పెత్తనమేల నీకిటన్॥ 196

శా॥ ఈ వా నన్ను నెఱుంగ వెంతయు, మగం డేఁ బొంది నాకిర్యోడన్|
జేవిప్పుల్ పొనరించుటారసితివో సీ, మ్రోలమా ఱొడ్డినా|
కీవీటన్ మగనాండ్రు మందు రెకడున్ హేరాములన్ దొరకే|
వేవన్ బూతములైన బిట్టభుకు నా పేర్వెన్నని వేమిఁకన్॥ 197

చ॥ అనుడు కరంబుఁ జంద్రమతి యళ్కుచు నియ్యమకింక నేవితం|
బున మగనాలి పాడి తెఱవుల్ వినఁ దెల్పఁగ నౌనటంచుఁ దాఁ|
బనుల నొనర్చి యీఁగ కిలిపామునకున్ బలిపుట్టనీ నియ|
ప్పనుఁగుఁ దనంపు బాపనితఁ బేరిమిఁ గొల్చుచు బీతి నిచ్చలున్॥ 198

సీ॥ తెల్లవాఱక లేచి యిల్లు వాకిలి యూడ్చి ప్రాఁచిపనుల్ దీర్చి బావికేగి|
గ్రుంకి వల్వలు గుంజుకొని నీరుగొని తెచ్చి యాలుడి వండి యయ్యాలు
మగల| కిడి యోగిరం బింత బుడతకుఁ గుడిపింప మిగిలిన సరె లేక మె
లఁగి నిట్రఁ| దలియ యాకులు గుట్టి పొలము పట్లను రోసి పరఁటలు గొని
రేయి పొరటమగుడ॥ వండి వడ్డించి యాపాలు వారు గూరుచ|
వొందుదనుకను వారి కొల్వునను మెలఁగి| వచ్చి దనపట్టి నిదురవో
ఁబుచ్చి యంత| నేమి కనుమూయునో కొంత యొడము తాను 199

క॥ వెతగుడిచి చంద్రమతి యి|వ్వితమున బానిస మొనర్చి వెగచుటయున్
బా| ఱుతకలహాకంటి గొదవలు| వెతకుచు సిలుగులకు ఱింత వేఁపు
చు నెంతేన్॥ 200

క॥ కొట్టినఁ దిట్టినఁ బడియటఁ| గట్టిఁడి కట్టడుల మెలఁగి కాఱియువడు
చున్ గుట్టు మెయి నొదిఁగియుండిరి| పట్టియుఁ దానున్ గడంగి పదప
డి తేఁడున్॥ 201

గీ॥ చంద్రమతిలోహితాస్యులజట్టిపసిఁడి। నోరసిల్లకవడుగునకొప్ప
గించి। యరిగెదవె నేఁడుజడదారియప్పుదీఱె। ననుడుతహతహప
డిఘేనినరసినవ్వి॥ 202

మ॥ బళిరా! నీవిపుడిడ్డపైకమది నేపారంగనీవెంటఁగొం।
దలమందన్బడివచ్చినందునకు నాతంబయ్యోఁగాదెని నే।
సిలుగుల్ దూఁకొనివత్తు నే, రవడి నా చేఁజేర్పు, నేవచ్చియేఁ।
డులుఁబూండ్లాయెనటన్న నవ్వడుగు వెడ్డన్గూర్చి ఱేఁడంతటన్॥ 203

మ॥ మును నా వెంబడినిన్నుఁబంచు నెడ నా మోనంపువిన్నాణిగ్ర।
క్కున నప్పెల్లయుఁదీర్చిపుచ్చుమని నాకున్ జెప్పె, నీబత్తెమి।
మ్మని చెప్పండు, నయంబువోవిడిచియేలా మాటికిమ్మాడిక్కుజు।
స్టైనయన్దార్చెదునన్నుమిన్నకయ నాకిమ్మంచుఁగ్రైజీతమున్॥ 240

గీ॥ ఐననెందుబత్తెమడుగుటగలమ, రూ। కలను రెండొమూఁడొకలిగి
నటుల। నిచ్చుటయునుగలమ, పెచ్చుగనిటువేల। కొలఁదిపైకమి
డుటగలదె? యనుడు॥ 205

శా॥ ఈవున్గన్గొనుచుండగాధికొమరుండెంతేఁదమిన్నాఁడునన్।
రావోయీయనిచీరియేకతమునన్రాఁదీసినిన్జూపిసా।
త్రీవజ్జీరుఁడొసంగుఁదేఁజనుము, నీకీతండెనా నాఁటికిన్।
ద్రోవన్జీతమునిచ్చుఁదాననఁడె వాదుల్ వూనియిట్లాడెదో॥206

శా॥ నేనీవెంబడివచ్చి వేత్మితగవున్నేజేయుక్రొన్నీతమున్।
నాణెంపున్మడుఁగుల్ నెఱా చదువులున్నా నేర్చుతొల్విద్దెలున్।
మోనంపున్సమకోలుసందెలుఁదబంబుల్ నేలపాలయ్యె, నే।
మీ, నీకైనిటులెల్లవీడుకొని నేనే తేరనీబంటనే?॥ 207

శా॥ ఎండల్ వానలు నాకనాడివగుడైయే పాటినీ వెన్బడిన్।
గొండల్ గోనలు మెట్టి, వంకలును వాఁగుల్ దాఁటి, పేరాఁకటన్।
దిండింగానకయెన్నిపాట్లోవడియే తేరంగ, నీ నేఁడుడ।
బ్బుండక్రించుకొనంబురే! తుదకు బెల్పుచ్చంగనిట్లాడుదే॥ 208

ఉ॥ ఈవిటులింతలోమఱచితే, మది నేఁటికినీకుఁదోఁచు? నే।
నావగపార్చిలోమఱచినన్ మఱపొందమడెందమయ్యో! యా।
దేవరగుళ్ళఁగొట్టములఁదిన్నెలఁదీవులనిండ్లపంచలన్।
వావిరినొండిలిన్ దవిలివచ్చినదంతయునీమ వెన్బడిన్॥ 209

క॥ నీతోడఁగూడియివ్వగ। జీతమునాతంబు లేక సేకులఁబడినా। నీత
ములువదిలిక్రుమ్మర। నాతలవ్రాలాంబలారె? నాయంబిదియే?॥ 210

శా॥ పనిన్నాళ్ళుసయించియయ్యో!యనినీ హేరాములన్ జూచియాఁ॥
గానీ, నేఁటికొతేపాయిచ్చెదవురోకరించుంచునిన్నాలిచేఁ।
బోనీయంగదయిట్లువలిరతివి, బోమున్ దార్చిజకిరిఁపన్॥
న్నానోఁడేయిటఁబెట్టిపొమ్మనిన మేలైయుండియుండుంగదా॥ 211

గీ॥ ఇకరటులప్రుకిరపస్తులఁజికిరత్రోవఁ। రూలినీకు నేఁజేసిన మేలు
తుదకు। వేమునకుఁబోయుపాలయ్యోఁగా! మతేమి। సెప్పుదునట
న్నతేఁడునచ్చెరువువడుచు॥ 212

గీ॥ నీవునీమొజ్జలగుగాధినిసువునాన। నప్పుగండఁగనా వెంటనరుగు
డెంచి। తివి, కతంబేమినీకుబత్తెంబొసంగ। నిచ్చవొడమిననిత్తుఁ
గాకేలబోము॥ 213

మ॥ సరవిన్ నీవెను వెంటవచ్చి, మెసవన్ జానొప్పమేల్వంటకం।
బరుడై యుండుటటుండఁబండుకొనఁబాడౌగుళ్ళఁజావళ్ళునా।
కిరవయ్యెన్ గదయంచునన్న నెదవోయీ, యప్వెగాకబ్బునే।
పరువొప్పన్ డెరువర్గకోవరులుఁబూఁబాన్పుల్ తివాసీలునున్॥ 214

గీ॥ అనవుడబ్బినసిగముఱియబ్బకున్నఁ। గాళ్ళనఁగసన్నునిన్నాళ్ళుఁగ
రముఁజేరిమ। గడలుకొనఁదెచ్చియీనాఁడుగడచినట్లు। పలికెద
వునీవదెంతటిములుచవనుచు॥ 215

గీ॥ మీఱివడుగఁడువలుకబాజాఁలుపీది। నరుగువారందఱిదియేమియా
గడంపు। వైనమరయుఁడు “తూలికివచ్చిపాలి। కడుగుటిది” గద
యనుచుండనోడయడపుడు॥ 216

మ॥ నను నేలాపరుసంబులాడెదవు, క్రన్నన్ నన్నుమన్నింపు, చే।
సినతప్పుల్ గలవెన్నియేనినిటనీచే నేఁడు నేనొప్పగిం।
చినసొమ్మాజడదారియప్పునకువాసిన్ గొమ్ము, నీసంబళం।
బును నెందేనిగడించియిచ్చిమఱితేపోమాపొనిన్బంచెదన్॥ 217

మ॥ అనుడున్ బాలుఁడునవ్వి వెంగలి నె, యొయ్యందొల్తనా చేతఁజి।
కిరనరొకిరంబిటనీదునకిర అను నెగ్గింపంగమున్నిచ్చినే।
వెనుకన్ దేవురిలంగఁ, గావలసినన్ వేంద్రంపునీకత్తిఁజ।
య్యనన్ద్రెంచిపసిండిఁగైకొనుముసొత్తందాఁక నేనీననన్॥ 218

గీ॥ “హరిహరీ” యెట్టిబెట్టిదమాబెడంద। నుడువువినఁగల్గె నాకునివ్వ
డువువలన। ననుచుఁగటకటఁబడియనరందియేమి। సేయునదిలేక
యాఁబిడిఁజికిరయపుడు॥ 219

క॥ ఓవడుగయేటికివ్వహి। దావంతంబొదవనీఅతాఁలువలుకన్। నీ
విపుడుకోరినట్టులె। యీవిడిముడిఁగొనుమిఁకేమియేనొనరింతున్
220

గీ॥ అనవుడుప్పొంగితేఁడనాయమునకిపుడు। వచ్చితివిగాధిపట్టిసొమ్మి
చ్చిపనుపు। తడవొనర్చినఁదానేమిదొడరియనునొ। యాతఁడం
దునసాజంపుటలుకతవిసి॥ 221

క॥ ఎనుబోతుపైనజడిగొ। ట్టినవగనేమనకయటమటించితివిన్నా। ళ్ళు
ను, మదకిచ్చితిబత్తెం। బొనకూర్చుటలెన్నినాళ్ళకోయిఁకనప్పున్
222

చ॥ అనవుడుఱేఁడుపల్కెనిపుడప్పునకైననబోణినమ్మవ।
చ్చినపయికంబుబత్తెమనిచేకొనితింకగడించికాదెయీ।
కొనినపసిండినీవలయు, గోఁజుచుసారెకువాలయించితే।
మ్మననెటనుండితెత్తుఁ, దడవాఁగుమొసంగెదనన్నఁబాఱఁడున్॥
223

గీ॥ లగ్గుబళ్ళియినుముఁగూఱిచి। యగ్గికిఁబెట్లనెడిమాడ్కిననయమునీకై।
వెగ్గలపుఁదబిసితిట్టుల। బ్రమ్మగన్దఱియవ్యొనింకమన్నియనాకున్।
224

గీ॥ ఇట్టినెపములుగలవెన్నియేనిబలుకఁ। జెప్పకవినాకువినివినిచెవులు
తూంట్లు।వడియెఁ, దొలినుండినిన్నునేనడిగియడిగి। నోరుగాయ
గాచెనుదలయేరువట్టె॥ 225

క॥ మొగమోడఱేఁడనీపేఁ।దగుసొమ్మిటఁబెట్టితొలఁగుతడయక, నీకేఁ।
బగవాఁడనైనఁగాని। మ్మిఁగనీసాకులనొకింతయేవిననుడున్॥226

ఉ॥ ఆఁచకనాఁడెరాచఱికమంతయొసంగితి, నాలుబిడ్డలన్।
దాఁచకనేఁడునమ్మినదినారినిబోసితి, జాలియేరికేన్।
దోఁచఁగఁగట్టుఁబుట్టములతోనిటనిల్చితి, నింకనేటికి।
క్లేఁచెదు,నన్నునమ్ముకొనుమీ,నుడిపెండ్లారయప్పుదీఱఁగన్॥ 227

గీ॥ అనవుడదిగదానాకునునవువెరవు। నురవనితలంచిఱేనికేలూడి
సిరమ్ము। విలిచెదనటంచువాడవాడలనుద్రిప్పి। వీటనెల్లరువిననిట్లు
చాటఁదొడఁగె॥ 228

సీ॥ ఈరేడుదీవులనెల్లఁగట్టడిఁబాడిపోఁడిమి నేలినఱేఁడితండు। పుడ
మినంతయుగాధిబోదకుఁదేగంపు వాసిగనిచ్చినవాఁడితండు। ఎ
క్కటీఁడ్రైపాఱురక్కసినడుకానవడి ప్రకటించినవాఁడితండు।
ఎట్టియిక్కట్టులనేనినొక్కింతయు వాతప్పఁబోరయనివాఁడితం
డు॥ పుడమివేలుపులార పేరొడయలార। కలిమిబేహారులార యో
కాఁపులార। బానసీనిగనమ్మెదవీని నేఁడు। వలసినఁగొనుండు నేఁ
గోరువిలువయొసఁగి॥ 229

క॥ అనివాఁప్రుచ్చుడుఁగడువెరఁ। గునన్నెల్లరదేమటంచుగుమిగొనికను
చున్। మనమెచ్చటయీఱేనిన్। గొనుటెచ్చటయనుచునటమసు
డఁగావడుగున్॥ 230

గీ॥ ఱేనిఁగనియేలనినుగొనఁబూనరెవరు। నీడ, నేతెంచుమిఁకమాల
వాడనేని। విలువచిక్కననేరికేఁదోలఁతునిన్ను। ననుచుఁజనుడువి
శ్వామిత్రుడంతమున్నె॥ 231

చ॥ తనమతబంపుబల్మిఁమరితంబుగనయ్యెడఁగాటినొండువి।
న్ననువునఁగల్గఁజేసియటనమ్మికమ్మైఁదనట్టుదీగుపన్।
బనుపరినుంపమిత్తిఁదలఁపన్ వెసవచ్చియతండుబత్తిమై౹
బనివినమ్రొక్కిమ్రోలనిలువంబడనజ్జడదారియిట్లనున్॥ 232

క॥ నీవునుమునువినియుంచువు। కావాయలవేల్పుఱేనికట్టైమటను
నేఁ। జేవమెయిహరిశ్చంద్రుని। చేవాతప్పెండువోరయఁజేసెద
ననుటల్॥ 233

ఉ॥ దానికిఁగాబవంతములఁదార్చితి, నేల్బడికల్మిఁబాపితిన్,।
గానలకీడ్చితిన్ వెతలఁగందనలంచితి, నప్పుమోపితిన్।
బూనిపడంతికిన్ దనకుఁబొందెడసేసితి వెండిమియేటన్।
దావొకయింతయేఁబలికితప్పఁడదేమిబతంబొపంతమో॥ 234

గీ॥ అలవసిష్ఠునిపద్దెఁగలిపి పేరు। వడసెదనటంచుఁదలఁచిన, వడ్డి
యాస। మొదలుచెఱచెనన్నట్లునా మొదటిపలుకు। ప్రతినకే చేటు
నేఁడుపాల్పడఁగనయ్యె॥ 235

ఉ॥ నన్నుగుఱించినీవిపుడునానుడిఁజేకొనియీవిలాతినా।
పన్నినకాటిగాఁపవయిపంతముమైనలతేనిపిల్చియె।
న్నెన్నియొబన్నముల్ గుడిపియేఁచినఁగానినిజంబుబింకముల్॥
సన్నగిలందు వాఁడనహసాదనివిచ్చుమొగంబునన్ వడిన్॥ 236

గీ॥ వాలకంబుననాకాశివల్లకాటి। పారుపత్తెంబుగొనివీరబాహుఁడ
నఁగఁ। బేరువడిహరిశ్చంద్రువజీరురాక। వార్చుచుజముండుతేని
పోవడి నెఱింగి॥ 237

సీ॥ కండెనకొకవింతకఱివన్నెఁదేఁగల్లు మొగమునజేగుఱుబొట్లునుని
చి। తలకుఁజుట్టినపచ్చిపొలవల్చిఱుపేలికలతోడఁ గుఱువెంట్రు
కలనుజెక్కి। వాఱంటఁగాఁగొంగవాలిడిపెనఁచిననడికాసెచుం
గులునిడుపువిడిచి। మదురువానఁగఁగాఱుమైచాఱలనునీఁగమూఁ
గఁజాలనిపాఁతమొలబిగించి। కోరమీసలనులివెట్టికొనుచుఁబోల
సుఁ। గల్లులొట్టియుఁగైకొనిప్రల్లదములఁ। కేక్తివెడపాటఁబాడు
చునెమరుఁదన్నుఁ। గానకెంతయుమత్తునఁగదలియపుడు॥ 238

గీ॥ పాడిపోఁడిమిదప్పనివాఁడితఁడు। పరికడనేనిలెంకనైచేరితగిన।
పనియొనర్పఁగనైదాఁచుకోనఁడితండు। వీనిఁగొనరయ్యనమ్మెద
వెలకటంచు॥ 239

క॥ మొలదట్టిఁబట్టిమెఱకరి। చలమరిమైరమ్మటంచు జడ్డిగమునముం।
గలకీడ్వనించుకేమాదిఁ। గలఁగకయేలెంచుతేనిగని తానువెసన్॥
240

గీ॥ ధర్ముఁడే నేఁడు నాచేతఁ దగులువడియె। గాధికొమరుని పద్దు నెగ్గంగఁ
జేయ। ననువుపడెనంచుఁ జింతలనవలికివలి। కడుగుద్రొక్కుచుని
క్కుచువడుగునరసి॥ 241

క॥ పడిగాపైనాయింటన్। బడియుండఁగ వీనిపిలిచి పడసెద వెలయే।
ర్పడఁదెలుపు బేరములతో। నెడసేయకుమనిన వడుగఁడిట్లనె వే
డ్కన్॥ 242

క॥ ఏనుంగుమీఁదనిలఁబడి। మానిసిరవమిటుపొడవుమట్టుపసిండిన్।
జేనొసఁగి వీనిఁ గైకొను। మేనిచ్చెదనననద్దియెంతనినగుచున్ 243

శా॥ ఆలున్ బిడ్డలు లేరు, వీనికొకయూరా! కానమూరూరుఁదా।
నోలిన్ బ్రిమ్మరువాఁడు, నొంటరియు నాకోసందియంబయ్యె,ముం।
దేలిన్ నాళ్ళైకకొన్ని పుచ్చితుఁదఁదా నేరేయినన్నాఱు నో।
యేలాగీతని నమ్మి విల్వఁదగుఁ, బోనీ, వీనికీవీయెడన్॥ 244

క॥ ఫూఁటవడ నేరి నేసి। వీటన్ జూపింపు నమ్మి విలిచెదననరా। పోటరిఁ
గనివడుగఁడునీ। వేటికి నమ్మంగఁ బలుక విదితగవగునే॥ 245

గీ॥ రాకరాకవచ్చినదిబేరంబు నేఁడు। తొలఁగఁద్రోయక వెరవగుపలు
కులాడి। వడినొడంబడుమీమాల వానికనిన। గరమునవ్వుచు నగ్గాడ
గరినిజూచి॥ 246

ఉ॥ ఏను ద్రిశంకుపట్టి వినుమీ విగగాధియనుంగుఁ జాలికిన్।
నానెఱి నేలనిచ్చితొలి నచ్చిన జన్నపుటప్పుఁదీర్పఁగాఁ।
జానఁగొమారు నమ్మియది సాలమి నమ్ముడువోదు నింతకున్।
నేనెవ్వరైన నేమిమదినింపునఁగొల్చెద నేలువారినిన్॥ 247

గీ॥ తండ్రియొఱకువ,ననుగన్నతల్లినికర్ర। మాలుతాలిమి, కొడుకుపేరడ
ఁగువయును,। పాడిసైదోడు,దిటవెపెందోడుగాఁగఁ। బరఁగు నేనిం
క నెట్టులొంటరిని? యనుడు॥ 248

క॥ ఎంగఱిఁగనుఁగొననీవటెఁ। బొందుగనీతంబులాడిపొరఁజూపితు
దన్। సంమగనిజాఱిచనుపని। పందలవందలకొలందిఁబలుమటుఁ
బుడమిన్॥ 249

చ॥ అదియునుగాకనీయునికివారయ, ఁగోమలికంబుడంబుచేఁ।
బొమపునుగాంచియుంటఁదెలుపున్, మఱినాకడఁజేరిరోయకం।
గడలకునోర్చియేపగిదిఁగర్జములన్ మెయివంచిచేయనో।
పుమవిట, లావణంబునకుమున్నెయెఱింగినమంచిదవ్వలన్॥ 250

గీ॥ పనికిపోమరిపోతవైపరఁగ, నీవు। సలితమునసాకుమరలునేపిలువ
రోయి। యింతగాదంతగాదిప్పుడిచ్చుటరయఁ। బసిఁడిఁజదలంటఁ
బోయఁగావలదెయనుడు॥ 251

ఉ॥ ఈఁడనునవ్వుచున్, ననుగుఱించినిజంబుగనమ్ము, పానలున్।
లోడిగనాడు, నీముదలలోఁగకచెప్పినకర్జమేదియేన్।
బాడినెఱింగిపోఁడిమినొనర్చెద, మాటలవాఁడఁగాను,న।
న్జాడుమునీవమెచ్చెదవుచొప్పడనాపనిపేర్మికింతకున్॥ 252

చ॥ మఱచిననానతిన్, జనికిబ్రమాలిన, ఁజెట్టిదమంచుఁజకర్ఱటిన్।
వెఱచిన, ఁగర్జమున్ సలుపవీడిన, నోడినెపంబులాడినన్,।
బఱచినఁ, బందవైసురిగిపాసిన, నీబెడిదంపుఁగ్రైదువన్।
గఱకఱనాతలన్ దఱిగికట్టడనీకడకాళ్ళఁబెట్టుదున్॥ 253

గీ॥ అనవుడమ్మాలయంతలోనటమటించి। యేడదెచ్చెనొజాతెలఁబైఁ
డిఁబోసి। వడుగునకునిచ్చి ఈనిఁ। దాఁబడసెనప్పు। డరుదుపడిచూడ
మింటిత్రోవరులుఁగరము॥ 254

క॥ వడుగంతటవొడయనిగని। కడువడినీతలఁపువెలయఁగలిమిన్ బలి
మిన్। బడసెదవీవనిదీవన। లిడిగాధికొమారుఁడున్నయెడకున్
జనియెన్॥ 255

క॥ అనిమాఱ్ఱం డేయుండుచ. కఱ్ఱసిమాటలవిన్న మానికపుసునుసు
నికిఁ। వినివిననవ్వలికతయుఁ। శిక్షింపుమటంచుఁదన్ను వేవేఁ
డుబయుఁ॥ 256

శా॥ మట్టుఁమీఱి జగంబునిండ రముల న్సృష్టించి విన్నాణిరా।
దిట్టల్ వట్టిన వేల్మిపట్లఁ జెఱపఁ ద్రొక్కొట్టి దిట్టల్ గడుఁ।
బుట్టఁ జెట్టలు వొట్టమిట్టు తొలి వేల్పుం జట్టగిట్టింపఁగా।
పట్టంబైకను పట్టుపట్టియముఁ జేతఁ దాల్చు పెన్వేలుపా॥ 257

క॥ నెలదాల్చిసైలకోరి। పొలుపారుబిటారి వేసపుఁదు నెదారీ। కలిమి
మిటారివటారీ। బలువిషపుఁదారి వేడబంపుఁగిలారీ॥ 258

తరళ॥ తలఁకుఁక్రీడికి బాసనైయరదంబుఁదోలిన నేర్పరీ।
మొలకలెత్తెడి వేడబంబుల ముజ్జగంబులకూర్పరీ।
సొలయకొజ్జల కాన్క కాతని చూలిముంచిన పోటరీ।
మొలమికల్మిసతంబు బత్తులకిచ్చు వేలుపు మేటరీ॥ 259

గద్య॥ ఇది శ్రీనీలకంఠేశ్వరాభిధ పరమేశ్వరవరప్రసాదసంభూతసక
లకలాకుశలకులాల కులపారావారకళానిధిమండల మండ
నాయమానోర్వీమండలాఖండసత్కీర్తివిభవ మండితగుండ
య శ్రేష్ఠినామార్యకులసంజాత శ్రీమద్వైష్ణవసిద్ధాంతోద్ధార
కాద్దంకితిరుమలతాతాచార్యవర్యశిష్యప్రశిష్యవట్టివేళ్ళగోత్రో
ద్భవ అయ్యనకోటతిరుమల శ్రేష్ఠితనూభవ ఆంగ్లేయభైషజ్య
కర్మచాతురీధౌరేయ సరసకవితానికాయ విద్వజ్జనవిధేయ
పార్థసారధి శ్రేష్ఠినామధేయ ప్రణీతంబైన శుద్ధాంధ్ర నిర్వచ
నకావ్యంబును సత్యవిజయనామాంకితంబునునగు హరిశ్చం
ద్రోపాఖ్యానంబునందు చతుర్థాశ్వాసము.

శ్రీ

—* పంచమాశ్వాసము. *—

క॥ సిరి వెలఁది వలఁతి యొంమన్। నెరసిన వేల్పనుచుఁ దండ్రి నేరమిఁ దర
పన్। బొరి నుడువు పోఁకుఁ బో ఱనిఁ। గరిగాఁగం బమునఁ బుట్టి కాచి
న జెట్టీ॥ 1

క॥ పిను వాఁకయ లలరవళికిఁ। బిను పడు క్రొన్నెలుఁగు నుడుల పన్నిక వె
లయన్। విని చెవ్మృకంఠుని కోడుకి। య్యనువున నా గొంతి చూలిక
వ్వలికతయున్॥ 2

గీ॥ అటుల మోసంపుటా సాదియవ్వ జీగు। విలిచి, కొనుమని తన చేతి పా
లసుఁబులుసు। మదురువు పనంటి గదురింత గవు రనొసఁగి। వెంటఁ
దెమ్మన తేఁడు వెన్నంటెఁ గంటె॥ 3

క॥ ఎగ్గని తలఁపఁడు మదిలో। నెగ్గంత యునందఁ దేవఁ జెందఁ డొకింతే
సిగ్గొందఁడు బాపురే! తన। యగ్గలపున్ నిజము ప్రతినయడి యెట్టి
దొకో॥ 4

మ॥ సిరి మున్గోల్పడె, నాలనంబుఁ దోలఁ చెన్, సీమాటినిన్ పిల్చి చె।
చ్చెరఁ బట్టెన్ వెనుబుచ్చె, గట్టువడి గాసిన్ గాశి నేఁడొకర్గా।
బరికెన్ దానును మేను నమ్ముకొని యేవంబైన కర్జంబులన్।
దిరుగన్ మేకొనెఁ గాని యూఁకొనఁ డొకింతేఁ బొల్లు నేజాడలన్।5

క॥ వెడలి హరిశ్చంద్రుం డటు। గొడగరి ముదలన్ మెలంగి క్రోలఁ గఁదా
నే। కడఁ బెట్టు మన్నఁ గల్లా। కడ నిడి యెత్తుకొను చవలఁ గడు వడిఁ జ
నుచున్॥ 6

సీ॥ పచ్చినెత్తురువాఱు పసరంపునంజుడులాఱఁగెట్టిన జంపువాఱు
ద్రావాళ్ళు। ఇడియించి గసికలకీడ్చి చాఁగఁగ నేల నెండింపఁబఱచిన
యెద్దుతోళ్ళు। ఎఱచియొల్చినబోరయెమ్ములుఁ బుఱ్ఱియ లేదింపఁమ
ఱఁగిన గేదెకాళ్ళు। గోఱజంబెడసిపోఁగుగనిడ్డగుండె కండెనకాయ
దొమ్మలు నెనడువాళ్ళు। ముడుసు లెడనెడఁగలమలకడపుదడపుఁ। దో
లుమురియలకొండొంటి తోడఁబోరు। మొఱసడంబులుఁగఱుసుట్ల
కొఱగుగ్రద్ద। బోరువలఱంతుగలుగు గొడారిపెండ॥ 7

గీ॥ పిఱుతివియకద్దికడుపులోఁ బ్రేవులెల్ల। వాతికే తేరఁ జేయువివ్వాచ్చ
మయ్యు। నైఁచియమ్మురిత్రోవగోసంగినంటి। కొంకకటవానియి
ల్లొచ్చికొలువుగుడిరి॥ 8

చ॥ తెగుబడికీరు వెత్తుకొని త్రిప్పుటా, చచ్చినయూరియెడ్లనా।
దిగలనుగూడి మోసికొని తెచ్చుటా, వీటనుగస్తుపోవుటో,।
నగరున వెట్టిసేయుటలొ, నమ్మినబంటయివీరబాహురేఁ।
బగలనకోలగించి నెఱపఁదగుకర్జము లెల్లఁ జేయుచున్॥ 9

ఉ॥ వెండియునొండు రేయిముఱి వేసటదోఁపఁబరుండితన్నునా।
లండొగిఁగాళ్ళుబట్టుమన, లంపటవోవఁగనజ్జలొత్తుచున్।
దొండొరుగాకయుంటఁగని తోరమునక్కజమొందికూరిక్కన।
ట్లుండిమనీనిదీమసపుటునిక్కఁదలంపుననిల్పి బాపురే॥ 10

ఉ॥ పస్తులఁజిక్కఁడేకఱటిపొట్లకుఁజొన్పినఁజొచ్చుఁగాని తాఁ।
గస్తివడండులొచ్చనఁడుకాదనిరోయఁడువిన్నఁబోఁడుపై।
బిస్తిదలంపఁడాదవిడిప్రేలఁడుతూలఁడునాఁడునాఁటికిన్।
సిస్తునెలంగినాపనుపుఁజెట్టలబెట్టిమఁడవ్యోనెంతయున్॥ 11

గీ॥ తమకపడి గాధికొమరుండు తాను జెడ్డ। కోఁతివనమెల్లఁ జెఱిచెనాఁ
గొదరి తాను। జెడునదియుఁ గాక నన్నును జెఱుపఁ దలఁచి। పంచెఁ
గాకున్న వీనినోడించు టెట్లు॥ 12

ఉ॥ ఏటికిఁ దాననుందలఁచె, నెట్లొ తలంచెను బోతొలంగకే।
నేటికి వచ్చితిన్, మొదల నేర్పడ వచ్చితిఁ బోక డంగి తా।
నేటికిఁ బంచె, నిట్టిపని కెంచక పంచెను బోయెఱుంగకే।
నేటికి రానొడంబడితి, నెవ్వహి నాతని పద్దు దీర్చుటల్॥ 13

ఉ॥ మంచిది గాధిపట్టినుడి మానక వీనిని గాటనుండఁ బం।
పించెద, లేనిబీతి గుడిపించెద, గాములతోడు పాటు జెం।
దించెద, రేఁబగళ్ళు నరునించెద, నొంచెదఁ, జేతనైనదాఁ।
కెంచెద వంచనల్, పిదపనింతకు నోర్చిన నేమి సేయుదున్॥ 14

క॥ అనితలఁచి యపుడె తామే। లూఁగి నినటులన్ను సలిలేచి కూర్చొని
మ్రోలన్। దనకాళ్ళొత్తెడు తేసిన్। గనుఁగొని యిట్లానతిచ్చగా
రముదోఁపన్॥ 15

మ॥ మదిని న్మెచ్చితి నమ్మితిన్ గరము, నామాటొప్పని వీటికా।
టినరిన్ గాపయి వీరదాసుఁడన వట్రిల్లంగఁ బేరంది, బె।
ట్టిద మొప్పన్ మును గాటిసుంకమును బాటిన్ దండి, పీనుంగుకై।
పోదఁ బేర్పన్ నెలవిమ్ము, పొమ్ము, నిలువచ్చోఁ గొమ్ము నా చేగుదెన్॥
16

క॥ అనితన చేగుదె నొసఁగినఁ। బనివినియానడికి రే యిఁబ్రాఁబడుది
ట్టం। బునఁ గదిలియూరివలకడ। గనువచ్చితుపాసి వెఱఁగు గదురఁ
గ నెమటన్॥ 17

సీ॥ కటికచీఁకటికితోడ్తాఁ గమిక్కుటముగాఁ గ్రమ్మఁ గ్రొంబొగరాజి
కనలుసొదలు। సొదలఁ గాలికరంబుసుడిగొనినరముల బిగినీర్గిలేచె
డిపీనుఁగులును। పీనుంగలను గాఱి పెలుచఁ జుయ్యనమంటలను బొ
ట్లుగాఁబడు నెనడుజిడ్డు। నెనడుజిడ్డఱచి మెకిఱనపోతరంబున నఱ
చెడికొఁ అవిదయ్యములతఱుచు। తఱుచు బొఱియలఁదోఁడెడు వఱపు
పిండు। తింద్రసుంద్రలుగొలుపుకోటంద్రదండు। గండుసోఁకుపిసా
సులు మెండు నెండు! వఱలఁ జూడఁకి వెఱగొల్పు వల్లకాడు॥ 18

గీ॥ తలఁక కటఁ జొచ్చి, కడునిట్టతాటిపగిది। నుండునొకసోఁకుఁ దడవి
యొవండ వీవు। తలఁప నాచేతఁ బడిన వేతాళుఁ బోలు। పోఁడిమియుఁ
బోలికలుఁ గన్న వాఁడవనుడు॥ 19

మ॥ అనరుల్లంబునఁ గాఁడఁ గన్గొనుచు నయ్యాత్తొ ల్తనీ చేతఁ జ।
చ్చిన వేతాళునితమ్ముఁడఁ వెడఁగునై చేతాఁకునఁ గొంత నే।
నును నీతోనని నీఁగిపాఱికడకింకఁ సోఁకు పెన్మాఁకునఁ।
ధణిన్మై నిల్చితి నయ్యన్వయించు వేతాళుండు నా పేరునఁ॥ 20

మ॥ అనుడుఁ జంకకురోరి యియ్యెడకు నేఱైనింకఁ బీనుంగుఁ దె।
చ్చిన మోమోడక కాటిసుంకమును జేసే వారి చేదండి వె।
న్పఱనిటఁ గాల్ప నొప్పఁడ్పనో నెలవొసంగఁ వీరబాహుండున।
న్పనిచెఁ జూచితె మచ్చమీగుడియు, చేవఁ దాల్ప నాకిచ్చెఁదాఁ।
21

ఉ॥ కావున నీవునుఁ గడమగాములు నెల్లరు నేఁటినుండి నే।
నేవహిఁ నానవెట్టుమనొ యేమఱకట్లు మెలంగి కర్జముల్।
వావిరిఁ జేయుటొప్పు, నిఁక వాయపుఁ బోకలు సాగి రావు ముం।
దేవలనొప్పఁ జెప్పితిసుమీ, పఱిమార్చెదఁ బ్రాలుమాలినఁ॥ 22

క॥ నావుడు "బుద్ధి" యెఱింగితి। దేవరయానతి మెలంగి త్రిమ్మరిపను
లన్। గావింతు మున్ను మీచే। హావడిఁబడి తప్పి మంటి ననినుడువుట
యున్॥ 23

మ॥ సరె నాకియ్యెడఁ గాచి యుండుటకు నోజన్ మీఱనీవిప్పుడీ।
దరినెత్తౌ తమగంబు వేగనొకటిన్ దాపించుమన్నన్ వెసన్।
బరువౌ బండలు వాఁడు దెచ్చియిడియప్పై మన్నుఁ జౌకంబుగా।
పిరివిన్ బోసి మెదించి మంచియను గావింపంగ తాఁడవ్వలన్॥ 24

ఉ॥ దానిపయిన్ మెలంగినలుతట్లుగనుంగొను చెవ్వ రెప్పుడేన్।
బీనుఁగుఁ దెచ్చి రేనిఁగని పేరెమునన్ జనికాటిసుంకమున్।
బోనియకందియవ్వెనుకఁ బూడుపొ కాలుపొ చేయనిచ్చుచా।
పాణసి తాఁనిఁదాఁ గొలిచి పాయక కాటిని నిల్చియెంతయున్॥ 25

గీ॥ తలఁక కొడలెల్లఁ గన్నులు గలిగి కూఁకు। టుడిగి తెఱగంటికలిమిఁ
దానుండెఁదనకుఁ। గలుగనుండెడు తెఱగంటిగద్దెపదవి। చిన్నెలవి
మున్నె కనుబడకున్నె, తాఁడ॥ 26

గీ॥ అప్పుడటఁ జంద్రమతి దానుహంసనారి। పేరఁ బరఁగుచుఁ జిన్నికొ
మారుతోడఁ। గాలకౌశికువిరిబోఁడి కలహకంటి। తమకిమ్మై పెట్టు
కట్టుదిట్టముల మెలఁగి॥ 27

సీ॥ కాలఁ జూపించిన కర్జంబులను జేతఁ జేయుచు వనటమైఁ జిక్కి పొక్కి
తనకూర్మి పెనిమిటియునికిఁ దాఁ దెలియమిఁ గంటికిఁ బుట్టెఁడుగాఁ
గనేడ్చి। యొడకింత యోరెంబు వడయమిఁ గొడుకుఁ దానాఁకటికం
గదనడలిబడలి। మురిపెంబు మెయిఁ బెంచి ముద్దాడవలసిన తనపట్టి
వెతఁ గూర్చి తలఁగికలఁగి॥ యొట్టకేలకుఁ దనప్రాఁత యిట్టిదనుచు।

నెంచిమఱితన్నుఁదానూఱడించుకొనుచు। నొక్కనాఁడొకయేఁ
డుగానొక్కయేఁడు। గడపుటయుఁగాంచియటఁగాలకౌశికుండు॥
28

మ॥ ఒకనాఁడాపయిలోహితున్ గదిసిరానోజన్ దగన్ బిల్చియం।
జికదోఁపన్ జిఱుబుగ్గలన్ నులిమిగాసిల్లంగనున్నాఁకటిన్।
నికటంబొప్పఁగఁబట్టియీడ్చియవురానీయీడువారందఱో।
కొక్కచెయ్దంబొనరింపఁగామెసవినీవోయింటఁగూర్చుండుటల్
29

మ॥ తెకతేరన్ దినియున్నినాళ్ళిటులఁబ్రోదిన్ గాంతువట్లొప్పదీ।
విఁకపైవస్తులతోడనెల్లపుడుదోయిన్ గట్టివేఁబోకఁద।
ప్పకయెందేఁజనిపుల్లలాకులనుదబ్బల్ వేళ్ళికస్టైల్ తొలం।
గకతెమ్మంచునదల్పవాఁడవుడుపీఁకన్ జెందివాపోవుచున్॥ 30

చ॥ చనియపుడింటఁబ్రాఁచిపనిఁజక్కటిదీర్చెడుతల్లినింగనుం।
గొనితనుఁగాలకౌశికుఁడుగొట్టినవైనమదెల్లదెల్పినన్।
బనవికరంబుసారెదనపైఁటచెఱంగునఁబట్టికన్నుదో।
యునిదడియొత్తియొత్తుకొనియొత్తెడునంగదనంగలార్చుచున్॥ 31

చ॥ నిను, బసిపాప, లేనిసువు, నేరిమిఁదేఱనిచిన్నపోఱనిన్,।
గనుఁగొనికాలకౌశికుఁడు గట్టడిఁబెట్టికడిందిచెయ్దుఁబో।
మ్మనఁదననోరెటాడె, నకటానినునేనిముసంబునేనియు।
న్గనుఁగొనకున్ననోర్వ, నిఁకఁగానకునిన్నెటుఁబుత్తునన్నరో॥ 32

మ॥ చికటారిన్ గయిసేసిమేననగలున్ జిన్నారిఁగైకొల్పి, కొం।
కకతేజీపయినుంచిలెంకలిరువంకల్ గొల్వమన్నీంద్రురా.
నికఁదాఁగానసివాఱువోవుపదవిన్ నేటించిరాకల్మిమీ।
ఱుకొనన్ గాంచిననీవునేఁటికొకపాఱున్ గొల్వఁబాల్పైతివే॥ 33

గీ॥ అనయమున్మ్రిలిఁగలుములనలరుపదవి। నోలయుగరితనుఁబుట్టకయొరు
లపెట్టు। పోఁతలమలోఁగుపోరచిపుట్టువంది। పోఁడిమినడంగు నా
కేలపుట్టితయ్య॥ 34

చ॥ అని వెత వేఁడి వెచ్చి మదినాఁగక యుబ్బుచునంతకంతకున్।
బనుపడువంత గ్రుక్కఁ గొనిపట్టిరొ యింతకుఁబాలు నానతిన్।
బనివినకుండ గాదతనిపన్పినరించుటపాడి, తండ్రి, యం।
చనువుగబుజ్జగించితనయుంగ్రన్ఁజేర్చికొమారుబాళిమై। 35

ఉ॥ కాలియపింఛునుండియునుగండుఁబులుంగులదండునుండితో।
ల్వేలుపుదాడినుండియుడవిన్ గలదండిమెకాలనుండియుం।
డాలరిమూఁకనుండిచెడుగందసియట్టులనెల్లవేల్పులన్।
దాఁటిపేఁడిపట్టిచెయిఁదాయెతఁగూయిగఁగట్టియాదటన్॥ 36

ఉ॥ తోరముజాలువాఱఁగనుదోయిఁదొరంగెడిన్ఁటిబొట్లుఁదా।
సారెచెఱంగునన్ మడిచిచక్కఁటిముద్దిడిమోముమోమునన్।
జేరిచియన్నగోసరఁజెట్లుఁగొలంకులుఁగట్లుఁబుట్టలున్।
సాఁగువలున్ దలంచియొటజంకెదవోపవెలంబునాయనా॥ 37

క॥ అనిఘటియుఁగొమరునడవికి। ననుపఁగమదిరాకచేతులాడక తం
డ్రీ। యనిపులపొంచుచుఁగానను। జనుతడుపుందార్ల వెంటజతప
ఱచితమిన్॥ 38

గీ॥ అన్నలాగవీనినని పెదమీ వెంటఁ। దోడుకొనుచు నేగితోడితెండు।
మున్ను నెన్నఁడడవితెన్నెఱింగినవాఁడు। గాఁడు నేఁడు గ్రొత్తక
రము మెదుక॥ 39

క॥ అనిపనిచి, తరలుకొమరుని। వెనుజను, ఁదనినిలచు, నదిగొవెడలె
దునని ము। న్గనుఁగొను, మరలును, మఱిమఱి। వెనుదిరిగికనున్, గ
రంబువెనుగొను, మగుడున్॥ 40

గీ॥ మగిడికనుచూపుదనుకకొమారుఁగాంచుఁ। గాంచియంతంతపోడ
మసకలనుజూచుఁ। జూచికంటికిదవ్వైన సుంత వేచు। వేచి సైఁచ
నితమి వేఁడి వేఁగు నేగు॥ 41

గీ॥ ఇటులనాహంసనారి తానింటికరిగి। పనులొనర్చుచునపుడప్పుతన
కుఁదోఁచు। చెడుగుఁజిన్నెలఁగనియేమిచెడ్డపోసఁగ। నున్నదోయం
చుఁబొగలుచునుండెనపుడు॥ 42

క॥ పనిగొనికనుకనియునుమదిఁ। గనరనరును బెనఁగొనంగఁగౌశికుఁ
డాలో। ననెవినుకలికంటివలం। తినిదత్తుకుఁబిలువనంపితీవసమె
నయన్॥ 43

క॥ మునుపావేలుపుదొరకొ। ల్వునను హరిశ్చంద్రు బొంకుఁ బొరయిం
పవసి। ష్ఠునితోడఁ బ్రతినచేకొని। పోనరిచితిన్ వెతలు వాఁడు బొం
కండెందున్॥ 44

ఉ॥ ఆఁచితిరాసిరుల్, మఱియునాఱడిఁబెట్టఁగనైనవారిఁబ్రే।
రేచితినాలుఁదానెడయరేచితి, ఱోఁచితి, లొచ్చుఁజెయ్యులన్।
వేఁచితి, నేఁచితిన్, దడవు వేచితి, (జూచితి, నుల్లమూఁచితిన్।
గ్రాఁచితి, మాయురే! తనదుకట్టడిమొట్టిదొ, బొంకఁ డేమిటన్॥45

చ॥ పలికినలాగొనర్పమిని బైసుకదప్పు టెగాక మొనపున్।
వలఁతులునల్వురందుఁదలవంపులునున్ నగుబాటుచేటునున్।
గలుగును, నన్నుఁగావలసి కాఁదగుఁజెట్టలనాకుబాసటై।
నిలబడి నేఁడు నా ప్రతిన నెక్కొనఁ జేయఁగ నీకుఁ బోలదే॥ 46

క॥ నీవాకొండల నేనినె। జావేంద్రపు విసము సెగల అంపిల్లెడు పే। రా
వడికో ఱలఁగ్రాఁచం। గావలఁతివి. పెఱల దెంత కలఁచఁగ నీకున్॥
47

క॥ పనివినెద వేనిఁజెప్పెద। వినుము, హరిశ్చంద్రు వెలఁది వెతనిపుడిష్వీ।
టనుగాలకౌశికునియిం। టనువర వైకలహాకంటితవతవకిరవై॥ 48

గీ॥ ఊడిగంబులొనర్చుచునుండియింటి। పుడమి వేల్పానతీ వేళ్ళిపుడక
పోఁపు। పానికతుంగలఁదెమ్మనితనకొమారు। జన్నిగట్టులజతఁబం
చియున్నదిపుడు॥ 49

చ॥ కనుకయి దేవమెడంబుసుమి, గ్రక్కునసీవిపు డేరికీయెడన్।
గనుపడ కేగికానసొకకట్టనొపుట్టనొడాఁగిలోహితా।
స్యుని గెడపంగమాకొనుము, చొప్పటిద్యైవిని వానితంత్రివి।
న్ననబిగువీఁగి తానుబ్రతినన్ విడిపట్టుఁడొలంగుఁదక్షుకా॥ 50

మ॥ అనినన్ దక్షకుఁడంతవల్లెయనియొయ్యన్ బాసితామున్నగో।
వణపున్ దాల్పులువొవు తెన్నెఱఁగియవ్వే పేగియందొక్కెడన్।
బొనుఁగున్ గండువమ్రొత్తిఁగాంచియటవైపున్ జూచియాచెట్టుక్రి।
దనుబుట్టన్ గనిలోహితున్ గఱచుచేఁతన్ నిల్చెనప్పట్టునన్॥ 51

శా॥ ఆలో వెల్వడి పాఱుబొట్టియలతోడై లోహితాస్యుండునై।
దూలన్, హజ్జలుగంద, మేనఁజెమటల్ దోతేరఁగా, ఁగూకటుల్।
వ్రేలన్, మాటికినూరుపుల్ నెగయ, డప్పిన్ డస్సి, యోలంబులన్।
సోలింతల్ వడనిల్చుచున్ బడలికన్ జూఁకించుచీతీరునన్॥ 52

సీ॥ పుంతలగనిమలఁబొలములఁబడి పిల్లకాలువలను మెట్టచేలుదాఁటి।
వడదేఱనటదుగ్గిగుడినొండుఁగనియందుఁదడవాఁగిచనికాలిదారిఁ
జీలి। ఒలుకులకొకయింతవలకడ తెరువందిపొలిమేరగడచి దాపా
లముఁదటిసి। గుబురులొపొదలనుగుట్టలుజలజలనులివాడనొడెడు
నూటసెలలు॥ నేలకందెడుకొమ్మలగ్రాలుచెట్లు। పానికతుంగలు

ఱెల్లును బోదపట్లు। నరవలును బుట్టలోలముల్ గరువుగట్లు। నాకు
లలములుఁ గలుగు చిట్టడవిఁ జొచ్చి॥ 53

చ॥ వడుగులదేమొ కౌశికుని వాలక మోమటి వేల్పు సేఁతయో।
నిడుపని యేఁడు తక్షకుఁడు నిల్చిన చోటిక యేగి మ్రొక్కిరిన్।
బోడగ నియంమ నాకులను బుల్లలుఁ గోయుద మంచు నయ్యెడన్।
విడిసిరి, లోహితాస్యుఁడును వెన్బడి త్రోవ యలంత స్రూలుచున్ 54

గీ॥ అచటఁ గెలఁకునఁ గొలఁకునొండరసి డాసి। దగసనఁ గనీరొకించుక
త్రావి మగిడి। మ్రొక్కి మొదలునఁ దల మోఁపి మఱి వినిమర। వోవుట
యు లేపి వడుగులు వోదు మనిన॥ 55

చ॥ పోనికను ప్రేమ్లికిట్టియలుఁ బుల్లలు వారలు సేకరించిప।
మ్మి వదది మూచి తాఁబడయుమిన్ దని నాకుల మ్రొక్కి కొమ్మలన్।
గనుఁగొని నికిఁ యంసకొనఁగా నటఁ దక్షకుఁ డుండు పుట్టపైఁ।
దనకుడి కాలు నూఁదకయి దండనొకించుక యెత్తైన త్తటిన్॥ 56

శా॥ పుట్టన్ వేచిన తక్షకుండపుడు నిప్పుల్ గ్రక్కు బల్రేవ్వండపున్।
నిట్టూర్పుల్ నిగుడన్ పరీనఁబడగన్ నిత్రించి త్రెకొట్టుచున్।
గట్టు న్ బుసకొట్టి క్రొవ్విసపు నాలుకల్ దేర్చి త్రేఁగోఅలన్।
మట్టున్ బెట్టఁగ లోహితున్ గఱచె, నమ్మాయంచు నప్పాపఁడున్॥
57

గీ॥ కాటువడిసోలె మ్రొక్కియుఁగా లెఁగాని। త్రాఁచు పనివినివచ్చి యా
రా చపట్టి। మన్నిగొనఁజాలదయ్యెమున్ దన్నునటకుఁ। బనుచు నె
డఁదల్లి యెట్టిదీవనలని డెనొ॥ 58

క॥ వెఱచఱచి యపుడు మొఱకరు। ఉఱుతన్ బెను విల్వ లోహితాస్యు
నిఁ బిలుచన్। గఱచుట యున్నుస్థైయ। స్మఱి పొడవడఁగుటయుఁ
గాంచి మరలెడుపూనిన్॥ 59

మ॥ అలరాపట్టిఁగలంచియచ్చెరువుగాదా! త్రాఁచుకాటందియున్।
బొలివోక్కల్లవిసంబుఁదిన్న నెలదాల్పున్ బోలియొక్కంతతా।
సొలసెన్ గానినృపేమిగాఁడరయుఁడీసొంపిల్లమై కెంపుఁజా।
యలువోవజ్జలుగాజువాఱవు మొగంబావాడదొక్కంతయున్। 60

ఉ॥ ఆయతపాటుఁజేసినృదినాఁగనిజాలిఁగొనూరుపీనిము।
న్నాయమహాంసనారియిటకన్నుచు నేమనికాఁపుగొల్పనీ।
తాయతరెట్టఁగట్టినదొతప్పక తాఁకినత్రాఁచుకాటుఁదా।
వాయమువుచ్చితొంటిచెలువంబునఁగ్రాలెడుఁబీనిఁగంటిరే॥ 61

గీ॥ ఇప్పుడొల్లనోయెంఁదెప్పరిల్లనొకింత। తడవువట్టుపీనితల్లి కెఱుఁగ।
పఱపురవుమనకుమఱినాలసింపఁగ। నడనుగాఁగటంచుమదిఁద
లంచి॥ 62

క॥ కడువడినిండ్లకుమగుడుచుఁ। దొడిఁబడముఱపెడలనొకటఁదొలిను
డులుగవు। ల్చైడలఁగమిడియలఁబలుకుచు। నెడనెడలోహితుని
చందమెన్నుచుఁద్రోవన్॥ 63

సీ॥ ఇంతసేపటికిలోహితుఁడుదాఁగళదేరు, గళదేరిమనలకైకాంచె
నేమొ। కాంచితానొంటరిగానున్నకతమునఁగళవళపడివెఱఁగం
దనేమొ। వెఱఁగందియింటికిమఱలుచో నెఱుఁగమిదడబడితాఁదా
రితప్పెనేమొ। తప్పివేటాండ్రుక్రంతనుజేలి మఱపునకట్టంపుట
డవిఁదాఁదరిసెనేమొ॥ యింతకాపామువిసమెక్కఁగంతుకొనె
నొ।యేమొకో, వానిమనవెంటనెడపకనిచి। తోడితెండనెనయ్యు
మ్మతోడనిప్పు। డేమనుచుఁజెప్పఁగఁగనునంచు నేగవేగ॥ 64

చ॥ వడుగలుపీటికిన్మఱలివచ్చిరె, క్రుంకెడుఁబ్రొద్దు, దూడలున్।
దొడుకులువచ్చె,రాఁడిఁకేను,మాపిలిస్రుక్కెనొ,త్రోవఁజిక్కెనో।

కొడుకనిమాటికిఁ దెలిపికొంతపడఁ దలసాలనంది, లో।
నడఁగనితాల్మిఁజంద్రమతియప్పుడుకన్గొనుచుండియంతలో॥ 65

సీ॥ మసకమైకనదప్పుపొసఁగ నేర్పడరానిపాడవుల వడుగులపాడ
పుఁదలఁచుఁదలఁచికన్నాపు మేరలగొంతవోడకట్టు మెణకర్లఁగని
వత్తురనుచు నెంచు। నెంచియంతంతకు నే తెంచువారలఁ బసఁగఁ
గన్గొనితనపట్టికరయు। అరసిడగ్గఱుమూఁకఁబొరిఁగొమారుఁడు లే
మి వెనుజికెరనోయంచు వెతఁగలంగుఁ। గలఁగిడాసినవడుగులఁ
గాంచితండ్రు। లారలోహితుఁడేఁడనియడుగవడుగు। లదవదలు
వోవుచునుగుండెలవియవాని। యునికిఁదెలుఁగును జెప్పనయ్యో
యటంచు॥ 66

గీ॥ వెలుఁగుఁబాటున మొనటికినఱుకఁబడిన। యరఁటివహినిట్టనిలువు
నకొరగి నేల। సోలివ్రాలివితాకందిసుంతదెలసి। హా కొమారాయ
టంచుఁ బేరాదఁబనవి॥ 67

క॥ నేలందడవుచుఁ ద్రొఁకుచు। వాలుంగనుదోయిసీరువఱదగొనఁ
లో। జాలిమునుంగుచుఁబోలుచు। హా లెమునవరందిలోహితా
స్యాయనుచుఁ॥ 68

క॥ పడిచేడ్పడిబడిఁగళవళ। పడిచిత్తరుబొమ్మవగిదిఁబడినుడిసేతల్।
విడికొంతవడికిఁదేర్కొని। కొడుకాకొడుకాయటంచుఁగుందుచు
దనలోఁ॥ 69

చ॥ పెనిమిటిఁబాసియున్న వెత పెంపునఁగ్రాఁగియునీకతంబునఁ।
దనివగపార్చియుంటి, దరిదాపికనెవ్వరునాకు, నెవ్వగఁ।
మనుగడఁబుత్తు, నేకరణిమానుమనివ్వగ, దండ్రి, నిన్నునా।
తనకలిపుర్వుముట్టునెడఁదద్దఱిమెంతతలంకితో మదిఁ॥ 70

క॥ అనిపలువగలన్ వగలన్। బనవెడియాహంసనారిఁబదరికరంబున్
గనలిపరుసంపుఁజూటులఁ। గనుఁగొనియక్కటలహాకంతిగసగు
చుఁబలికెన్॥ 71

శా॥ నాకానేర్పదపీవగల్ తవళికానా! పట్టిమున్నేడకో।
పోకన్ దారిచినీవునన్ సురుఁగుచొప్పన్ వేచిప్రెబ్బొత్తి, న।
య్యోకుజ్జంబొడపుద్వ్యముట్టైననినన్నూటింపఁగానేడ్చుచున్।
బోకిళ్ళన్ బడునీతెఱంగెఱుఁగుమన్ బో, యోసితొత్తాయిఁకన్ 72

మ॥ పనిపాటెయ్యదిఁజేయకిప్పగిదిఁగువ్వాడంబునన్ దేఱెనిం।
డినయింటన్ మునిమాపునన్ జెడుగువాటిల్లంగవాపోయినన్।
మనుకొందించెదనోరుమూసికొనియెంమన్ బోకనీచెయ్దికిన్।
జనునా నాకడసాగిరావివి, గరాసా, హంసనారీయనన్॥ 73

చ॥ అనయముఁబొక్కి, కన్నకడుపాటఁగొమారుపయిన్ దలంపులోఁ
బనుపడియంతకంతకునవారిగవంతనెలర్ప, ఁబాఱుతన్।
గనుఁగొనియాపెకాళ్ళపయిఁగ్రాఁచువెతన్ బడియాదటన్ ననున్
గొనకొనికాచినాయడిగికోలునొసంగవెతల్లిమ్రొక్కెదన్॥ 74

చ॥ అడవినిబాముకాటువడియక్కటమ్రాలియనుంగుఁబట్టిపెం।
పెడలెడు,ఁదల్లి,యేడవిసమెక్కనొ,యొక్కకమున్నెయీడకున్।
దడయకవానిఁదేఁబనిచిదక్కగుమందులు మన్పఁబోసినా।
యెడరెడరింపఁగాఁగొమరునిచ్చినపున్నెముఁగట్టుకొమ్మనన్॥ 75

మ॥ మునునాపెన్మిటివేఁదుత్రైగడనసొమ్మున్ బెట్టిజట్టిన్ నినున్।
గొనితెచ్చెన్ మఱిదానివడ్డికిఁకఁగాన్పున్ మన్పఁగావెజ్జురాఁ।
బనువన్ జేసిపసిండివెచ్చమునకున్ బ్రాల్మాలకీనేఁడుమం।
దొనరింపన్ దగు! బాగు!! చెప్పితివినాకోయెమ్మెలాఁడీ, బళా!!!76

చ॥ వడుగులఁగూడి వేళ్లినెఱపన్ గొనఁదెమ్మనిపంప. వారివెం
న్బడిఁబడిరాకబల్మిడిసిపాటునఁబ్రమ్ముచునుండఁబట్టక!
ప్పాడవడునీకొమారుఁడటఁబుట్టలగుట్టలఁ జెట్టుఁజేమలన్।
బడుకులనెక్కునేటికటఁబ్రాఁకెడుపుర్వులఁజిక్కు నేటికిన్॥ 77

గీ॥ అడవిఁబుట్టలఁగోమలనడరుపాప। గమికిమునుమున్నెవాకట్టుఁగ
ట్టమైతి। మదిగదామే మొనర్చినయట్టితప్పు। తప్పులోఁగొనిమ
న్నింపుతల్లిమమ్ము॥ 78

క॥ అనియుల్లసములనుల్లముఁ।బని కెడుములుకులనుబోలుపలుకులుగడు
రం। జెనకియును నెట్టకేలకుఁ। కనికరమెదఁగొంతదొనుకఁగాని
టువలికెన్॥ 79

చ॥ బ్రతుకనిబిడ్డబారెఁడిఁకఁబల్మరువానిగుఱించియేలకో।
వెతపడెదిట్లుమందొసఁగువెజ్జిటలేఁడుకొమారుఁజూడఁగా।
మతకరియానయున్ననొరిమన్ బను లెల్లనొనర్చియేమిటన్।
గొతుకులువెట్టకీవెడలిగొబ్బునఁబ్రేపునరమ్ముపొమ్మనన్॥ 80

గీ॥ సంజవడదివ్వెలుంచిపసాపడంగఁ। బ్రొద్దునకువండివారిచిబోన
ముంచి। మంచములఁబ్రాల్చియయ్యాలుమగలునిదుర। వోవుదనుక
నువరవుడములమెలంగి॥ 81

చ॥ వనటఁగలంగిచంద్రమతివైళమపట్టినిఁగాంచుపూసిఁదా।
రొక్కనినకడిందిచీఁకటినిగొంకకయున్నిసినొంటిఁబెన్నిటన్।
దనమదినిల్పియత్తలఁపెత్రాణయుఁదోడునుగాఁగలోఁగఁగ్రాఁ।
గినవెతముంజిదారులెఱిఁగించిన దారినిబట్టియేగుచున్॥ 82

గీ॥ సైఁపరానివంతఁజఱియలఁబట్టీయ। టంచుఁబిలుచునిలుచునసరుఁ
బెనుచు। గవులఁదవులుమాఱురవలినున్నాఁడని। వించుఁగాంచు
ఁబలవటించునెంచు॥ 83

సీ॥ గుట్టల గాలించుఁ బుట్టల నాలించుఁ బట్టీయటంచు లోఁ బలవరించు।
పుంతలఁ బొడగాంచుఁ బ్రంతలకడఁ బొంచు బిడ్డా యటంచు రాఁ
బిలువ నెంచు। నీమలఁ బరికించు నేమల దరిసించుఁ గన్నతండ్రీ యం
చుఁ గలవరించు। గరువులఁ బఱతెంచు దొరువుల కరుదెంచు హాకొ
మా రాయంచు నాలపించుఁ। దఱిసికనుఁ గొన్నచోట్లకుఁ దరలి మ
రలు। నెమకు నెందును గానక నెగులఁ బొగలుఁ। గొడుక యెందేగితే
యని గుందుఁ గందు। నేమి సేయుదునని నేల కెఱఁగి యొఱలు॥ 84

క॥ అలుఁగుల వెలుగులఁ గలుఁగులఁ। బలుఁగుల నెలుఁగులను జిలువప
లుగుల రోయుఁ జా। గొలఁకులఁ గెలఁకుల నొలుకుల। కలఁకుల వలఁకు
లను డాయుఁ గానక యెందుఁ జా॥ 85

సీ॥ కరలార నీటిజక్కరలార మీరైనఁ జూపరే నా ముద్దుపాపనిందు। దరు
లార చెంచు చొదరులార మీరైన నరయరే నను గన్నయనుఁగు నిం
దు। మఱులార రేయిద్రిమ్మరులార మీరైనఁ గానరే నా మేలికందనిం
దు।గడులార మెకపుసంగడులార మీరైనఁ గంటిరే నా కూర్మి కాన్పు
నిందు॥ కొమ్మలార నిరాబారి కొమ్మలార। మావులార నెఱా గాడ్పు
మావులార। దారులార జగాజడ దారులార। పడనున్నాఁడొ యె
ఱిఁగింపరే కొమారు॥ 86

సీ॥ పొదలలో నిసుమంత మెదలిన నాయనా యని డాసి నెమకి లేఁడను
చు మరలు। సెలల నునులివాఁడు జలజల నాలించి తండ్రీ యటంచుఁ దా
ఁ దడవి తరలు। చలుల మువ్వలు వెట్టుగుఱకలఁ బాటించి యన్నా య
టంచుఁ దాన రసి యొఱలు। కెలన మ్రాఁకుల గూండ్లఁ బులుఁగుల రొద
విని యయ్యా యటంచుఁ దాన డగి తెరలు॥ నంతకంతకుఁ బట్టి పైనల
ముమరులు। హెచ్చఁ బడి సొమ్మసిలుఁ దేఱు నిచ్చ నెరియు। నుదిలగొను.

వేఁదుఱైచూచునొల్లఁబోవు। ఱిచ్చవడు లేచునిలబడు వెచ్చనూ
ర్పుఁ। బొగులుహాలోహి తాయనిపొక్కి పొరలు॥ 87

సీ॥ కటికలైమీరు నాకన్నతండ్రినడంచివిపిందొనర్చితిరే మొవినుచ రేల।
కట్టిఁడులైమీరు పట్టినాపట్టిని డిదినారొయదినాకుఁదెలుప రేల। నె
నరుఁబోకార్చియాఁకొ నిమీరునాకూననుబిమి మెకిఱితిరే మొను
డువ రేల। కరకరినైమీరుగని నాకొమారుని పొరిదిద్రిమింగితిరే మొ
చూప రేల॥ కడిఁడిపసిడిండులార సింగంబులార। మెగపురాగొం
గలార యొాదుగ మొగంబు। పులుఁగుగములార మీరు నాసిలుగుదొ
లఁగఁ।జూపరే నేఁడునాముద్దుఁబూపనిందు॥ 88

క॥ అనితా మెగములగములన్। గనుమలఁగనుములను, మలలగనులన్
దొనలన్। గనుఁగొను నెందున్ గానక। మునుకొను పేరెడరుఁగడ
లిమునుఁగున్ మునుకున్॥ 89

క॥ మఱియున్ బైకొను నెగులున్। వఱదన్ బడి తెరలఁ దేలివనటుఁదు
డిగ। బ్రెటుఁగక తొరఁగుచునపుడపు। డెఱుకువమఱకువలఁగలఁగి
యిట్లనివనరున్॥ 90

ఉ॥ కానఁగదయ్య నిన్నిపుడు, కట్టిఁడిరాలిదిగాక తల్లియా।
నా! నను నీకడిందియెడకంచిన దెంత తెగించెనింక నే।
దీని మొగంబుఁ జూడ వెనుదీయక తారొక్కనుదోసమంచు, నీ।
లోనఁ దలంచియీరములలోయలలోఁగికురింపడాఁగితో॥ 91

ఉ॥ లేక, జగంబులన్ సవతులేనిజగాసిరిఁగన్నరాచక।
న్యాకుననుంగుఁబట్టినయి, నాడిక లేలెదు వాఁడనయ్యె, నే।
నీకడనొక్కపాటునికినీకొని లేఁకగనైతినంచునో,।
రాక మొఱంగితింతకనరాయనరానునుగన్నయన్నరో॥ 92

శా॥ అన్నా పున్నమచందమామ నగు నీయందంపు నెమ్మోము నా।
కన్నుల్ చల్లనడంగ నెంతొ మెలమిన్ గ్రాలంగ నుంగొంచుఁ బై।
బన్నంబుల్ మది నేర్చ నెన్నివడినన్ బాటింప నేనక్కటా।
కున్నా నన్నిటు బాసిపోయెద వె నాకున్ బ్రాపుఁ బ్రోపేరిఁకన్॥93

ఉ॥ లాయ, నుసింగితింతకనలాయను, నింకను దోఁపరాదె బే।
లాయను లేకడించు నరులాయను గన్నడ సేయఁగం ద్రిమే।
లాయను నేపరింపనగులాయను నింతటి మొల్లఁబోక లే।
లాయను రాచబొట్టియ నెలాయను బాయఁగఁగోరెఁ లాయనున్ 94

మ॥ అనుచున్ గ్రంతలవంతలన్ సెలలలోయల్ గాంచితా నెందునున్
దనకందన్ బొడగానమిన్ నిగుడు వంతన్ దోఁగి ముద్రోయుచున్।
జను చేదో యొక యీ రెలుంగు విని యాచాయన్ గనుంగొంచుఁ బె।
ల్చన బూతంబులు నక్కలున్ గొజలు వోజల్ చూచు చందొక్కెడన్ 95

మ॥ కనుమన్ గుట్టకొకింత దాపాలము ప్రక్కన్ వాఁకఁ దాగ్గాణఁగ।
గ్గొని మున్వృద్ధులు దెల్పినట్టియలపుల్గుల్ చూచి కన్గంటనం।
డను జెట్టొక్కటి గాలిబూదియయియుంటన్ డాసి యాచెంతనా।
య్యనఁ బుట్టన్ గని యాదఁ దెర్లు వెత మైహా లోహితా యంచుఁ దాన్॥ 96

చ॥ అడఁగిన మట్టిబూదిపయి నజ్జలు మోవఁదలాఁపి పుట్టగా।
నడర నొకింత లొమ్ముపయి నట్టొక మోరకు వ్రేల నేలఁ జే।
పడియర మోడ్పుకన్గవ నెపంబునఁ గూరికి నవానికైవడిన్।
బడిన కొమారుఁ గాంచి పడెఁ బట్టుఁ దొలంగిన బొమ్మచాడ్పునన్॥97

క॥ పడి మైమఱచి యొకించుక। వడికిన్ దెలివొంది చెచ్చవడి కొమరుని

పైఁ బడి మోము మోముఁ జేరిచి। తడవుచు నెద మోమ కొనుచుఁ
దల్లడపడుచున్॥ 98

చ॥ జడిగొని కంటినీరు రలి జాలొఱన నేడ్చుచు వ్రాలి కేల్దవన్
గెడయొనగూర్చి గ్రుచ్చి యొడికిం దనకందను జేర్చి మేనవు।
న్దడుచుచు నంతకంత వెతదూకొన సొమ్మ మునింగిపోలెన।
య్యెడరునఁ గన్నతల్లి కడు పెవ్వహి నోరిచియుండునకటా॥ 99

క॥ తని తెలిసి మెలుఁగు రాల్పడ। మునకుచుఁ బుడుకుచును గాళ్ళు మొగ
మున్ జేతుల్ ।గని వెచ్చ లేమికయ్యో। యని పొగులుచుఁ దండ్రియా
సలడఁగించితివే॥ 100

క॥ అనిమటి మెయిను సురులుగల। వనిముకుఁ జెరములను గేలునను వ్రుగ
నిడికి। న్గొని వేచియేటికీవల। వనియాసలు, చనిన వాగు వత్తు రెమ
ఱలన్॥ 101

గీ॥ అనికొమారునిపై వ్రాలి యాదమ్రాలి। సెరగుసుడిగొనఁ బరికించి
సేకరించి। యడఁచినను మాటికుప్పొంగి యెడఁద గ్రుంగి। పేర్చియే
ర్చెడువనట మైబిడ్డఁగూర్చి॥ 102

ఉ॥ నాయనుఁగా, తొలంగఁదగు నాయను, నన్నిటుడించి యేగనా।
నాయనువంత సైఁచఁగల నాయను, నకట ప్రాపిఁ కేదియ।
న్నాయను, వేల్పుఁదోడుపడెనాయను, నొంటరినైతి నయ్యొకు।
న్నాయను నింక నేమనుదు నాయనుఁబైఁబడి నాయ నాయనున్ 103

॥క వడువుల వెనుబడి వేలిమి। పుడకల నెపమునను వచ్చి పొను పడియడ
విన్। బడికడను నెట్టి వెత పొల్పడతివి రా! తండ్రి! చిలువ పొలైయొం
టిన్॥ 104

క॥ పదినెలలు మోసి నినుఁ గ। న్నదినిడుపని పాలుసేయనా! ఘదకక్ష
బా। యాడవద నేకొ అనోములు। మొదలన్ నోచితినొ యవ్వి మూఁ
డకయున్నే॥ 105

ఉ॥ హాయనుజూడవేమి బరువాయను బల్కవదేల కూర్మి ప్రో।
వాయను మోనమూనమురు వాయను నన్నలరింపకున్నఁ బ్రా।
వాయను నాయలంతవిన వాయను నర్మిలి ముద్దొసంగలే।
వాయను గానసీమ నిర వాయను నా వెతఁదీర్పవాయనున్॥ 106

గీ॥ అన్న నిన్నుఁ గన్నదదియొక్కటియ గాని। పెంచి గారవించి పెరిమ
ఁజేసి। గోముసోముఁ గాంచనోవనైతిని నాఁడె। గొంజనైన వెల
యుఁ గొంత మేలు॥ 107

సీ॥ పుట్టినప్పుడు నిన్నుఁ బొడగాంచి నిడుమన్ని వెలయుమవనిరి జోస్యు
లుకొమార! పొత్తులనుండ నీపాలు పెంచి పేరుపెంపులఁ గంమవనిరి
పెద్దలుఁ కొమార। మువ్వంటులటు పోక మున్నె నిన్నని కొలంబెలరిం
తువనిరి పాటులుకొమార। దోఁగాడునాఁడె నీతులకింపుఁ జెలు
వెంచిగఱువయాదనిరి యందఱుఁగొమార॥ అక్కటా వారిపలు
కలనైనఁ గొంత। పెనుపుఁ గనవైతి మనవైతి నదనైతి। నింక నే
మందునిఁక ముందు నెటులమందు। నన్ను నీవంత నెట్లోర్తుఁ గన్నతం
డ్రి॥ 108

క॥ హా! నెలకెల్లతేనిగ। నేనిను గాంతునని యుంటినిట్లాయెఁగటా।
తానొకటి వలఁపదైవము। దానొక్కటి సేయుననుట దలకొనెని
జమై॥ 109

క॥ పట్టీపట్టము లేలన్। బుట్టియు నీవిట్టులడవిఁ బుట్టలఁ బడుకున్। గుట్ట
లఁబడనీను మటన్। గట్టిఁడియలనలువ యెట్లుగాఁ వ్రాసెనయో 110

మ॥ నెలఱాబంతిబవంతి మేలుమగఱానిద్దంపుఁగీల్బొంగుటు।
య్యెలఁ గ్రాల్గంటులుజోలఁబాడఁగడుహాయిన్ గూరుకు నీవెట్లుమ।
వ్వాలుగోఁ డ్రింపవఱ్ఱులార్వ వెఱపున్ బోకార్చియీ కాఱుకో।
నలఁ దెన్నుంటివ దెట్టులోర్వనోడలన్నానీకు నేఁడీయెడన్॥ 111

ఉ॥ వానియదల్పులన్ బరువు వాఱుచువచ్చి చెఱంగుఁబట్టియ।
మ్మానను గాలకౌశికుఁడు హావడిఁ గాఱియఁ బెట్టి వేసవన్।
గానకు నేగి వేల్మికగుక శ్రైలఁ దెమ్మ నెనంటివయ్య నా।
తోనిపు డేల చెప్పవది తూలితొడీలితొ బ్రామాలిదోరితో॥ 112

సీ॥ పలుగుఱాలెక్కమంపిలనుండియీవింపఁబలుగుఱాలెక్కమంపి
లితె నేఁడు। మను తేంద్రదొరలమన్ననలందఁగలనీవుచును తేంద్ర
దొరలమన్ననలుగంటె। వాలమ్ములొద్దఁ జేపడఁ బ్రోపుగనునీవు వా
లమ్ములొద్దఁ జేపడెనె నేఁడు। మరమునజముదాఁడిఁబొరయంగఁజె
నుపొందిమరమునజముదాడిఁబొరసితిపుడు॥ వాఁగునడపులఁ బెం
పునుబడయఁగల్గి। వాఁగునడపులఁబెంపునుబడసితెపుడు। కడిఁదిరా
కన్నితుడకు నెక్కరణీనైనఁ। దనరెనని నేఁడు తనివొందిచనితె
తండ్రి॥ 113

సీ॥ నాయనాయన్ననన్డాయంగఁబరువెత్తి యొలమిముద్దిచ్చువారెవ్వ
రింక। ఎటకేగితన్నఁగౌఁగిటకాగి యాడఁబోయితినంచుఁ దెలుపు
వారెవ్వరింక। గిలగించిపఱచి చెక్కిళ్ళగుంటలు దేరనవ్వినవ్వించు
వారెవ్వరింక। చుంచుమువ్వమనన్న జుణిఁగిదవ్వుల కేగియొలరార
బలుకువా రెవ్వరింక॥ ముదుకొనర్పకుమనవినఁ దొక్కుఁ పలుక। తె
లయసాగయింపఁ జేయువారెవ్వరింక। గురువువాఱుచునావంత
కొంతయింక। నెలమినను బలక్కరించువారెవ్వరింక॥ 114

మ॥ అనితాఁబల్కుచునుండియింకనుసురేలా, బొందిపొందూడ్చదే।
యనువంచూనియటంతలోఁదలఁచిమున్నమ్మంగనన్ గొన్నబాఁ।
పనిజూటాడినదాననౌచుఁగొలకున్ బాలౌచుఁగానంచునెం।
చినెజీన్ బట్టికిముందొనర్పఁగలయాసేఁతల్ కరంబెన్నుచున్॥ 115

చ॥ కనలుచుఁబేర్చియక్కలహకంఠి, కొమారునిచొప్పెఱింగిప్రే
పునఁదనురమ్మటంచిలకుఁబుచ్చెను, దామసమయ్యె, నింతలో।
మనిఁగినవీనికింకఁదగుమంబరపున్ బనులెల్లఁదీర్చివేఁ।
జనఁదగునంచు లేచి వెతస్సైఁపమిఁజేడ్పడి వ్రాలినేలపై॥ 116

గీ॥ పలవరించుచునొక్కింతయలవరించు।కొనినదిటమునఁబూనిమూఁ
పునఁగొమారుఁ। బెట్టుకొనిలేచియటఁగూఁతపట్టునేలఁ। గనలుసొ
దలుంటఁజూచియక్కడికినపుడు॥ 117

సీ॥ ఉరకహరిశ్చంద్రువరఁకులనలయించిచెందఁగాఁగ్రమ్మకౌశికునిస
డిఘు। చెలిచంద్రమతిచెంచుచెట్టలఁగనివేల్పుముగుదలువడుజాలి
ముమ్మరంబొ। చెనసిలోహితునిమాకొనినతక్షకునింకఁజలపెట్టఁ
దవులుదోసంబుపెంపొ। వితహరిశంద్రునివెతనొంపఁదొడఁగెనయి
లమిత్రిమఱకువకలిమినింపొ। నాఁగఁజీఁకటినిండనానడికిరేయి। న
డలుదడబడనిట్టూర్పుగడలుకొనఁగ। వెతగరంచఁగఁగనుదోయివెల్లి
గొనఁగ। దడవలనుదారిఁనడవుచుఁదరలిముంచు॥ 118

ఉ॥ త్రోపడిగాములొండొరులెదుర్కొనిఫీన్నులఁదిన్నమత్తులై।
నేపుననార్చుజాపులవినెల్లెడఱంతిలఁబొంతబొత్తిలన్।
గోపునదోఁడునక్కగుమికూఁతలుగ్రందిలఁబుత్తెలెందుఁదెం।
దేపలుగాఁజెలంగవెఱదీకొనుకాటినిడాసిగాసియై॥ 119

గీ॥ ఆఁపుగొనురెండుచేతులమూఁపునుండి। డించియకుఁగనఁ జేర్చితం

డ్రీయటంచు। మునుకుచు ననుంగు మోమున మోముఁ దార్చి। యా
లపించుచుఁ బట్టి మేనలముకొనుచు॥ 120

సీ॥ అపరంజితూఁగుటుయ్యాలలోఁ బవళింతగన్న మేనాయిది యన్న
తొల్లి। కప్పుజాల హొంబరంగుఁ గనఁ బ్రోదిఁ బెంచిన కూఁకటులా
యివికూర్చి దిఋత। కడియంబులొలయనఁ గౌఁగలించి మొగంబుని
విరిన చేతులాయివి కొమార। మరియు నందెలు గ్రాలఁ బరువువాఱె
నచిట్టియడుగులాయివి నామననుఁగుఁబట్టి। మేలిమిబవంతినగరుల
జోలవాడి। యేమదాముల పెనుపున కెడసినేఁడు। చెన్నువిడి కాటి
పాదబ్రుంగనున్న నిన్నుఁ। గాంచియెట్లోర్తు రాననుఁగన్నతండ్రి॥
121

గీ॥ అని కొమారుని నేలపైనునిచి పనవి। కెలని యొలుకులఁగడకొ అవుల
నుదెచ్చి। చేర్చికుఋప్రోగుగాఁ బేర్చిచిఋతనుంచి। దిచ్చుడఁగఁ జేతు
లాడక సేగిఁదోఁగి॥ 122

క॥ పట్టినాకేటికినిటు। పుట్టితివొక పేదయింటఁ బుట్టిననీవె। పృట్టునవై
నఁ పిరిఁజే। పట్టిసుగంబాదవబ్రతికిప్రబలింతువుగా॥ 123

గీ॥ కాలకౌశికుఁడేమనికసరినిన్నుఁ। గాటికనిచెనొయమ్మాటదాఁటకీ
